అన్ని చర్మ వ్యాధులకు అమృతాంజన్ వాడండి! తామరమందునే

ఆంధ్రపత్రిక

అమృతాంజనము
అన్ని చర్మవ్యాధులకు
60 సంవత్సరములుగా పేరొందినది!

THE ANDHRA PATRIKA- MADRAS. సంపుటం 43. సంచిక 65 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO మంగళవారం 5-6-1956 Reg. No. M. 1118- 6 పేజీలు 1 అణా

ఒక్క మార్కు పచ్చిన విద్యార్థినికూడ పైకి పంపించారు!

అల్ప సంఖ్యాకులకు రక్షణ ఇవ్వడం ప్రజాస్వామ్య ధర్మం

కాంగ్రెసు తీర్మానాన్ని ప్రచారం చేయాలని శ్రీ ధేబర్ వినతి

సిద్ధార్థనగరం, జూన్ 3: అఖిలభారత కాంగ్రెసు సంఘ సమావేశం నేటితో ముగిసింది. అధ్యక్షుడు శ్రీ ధేబర్ తమ అంత్యోపన్యాసంలో బొంబాయి సమావేశం ఇచ్చిన ద్వితీయ పంచవర్ష ప్రణాళిక సందేశాన్ని దేశం అంతటా ప్రచారం చేయవలసిందని సభ్యులను కోరారు. అట్లాగే దౌర్జన్యాన్ని నిరసిస్తూ, భాషా అల్పసంఖ్యాకులకు రక్షణలు కల్పిస్తూ చేసిన తీర్మానాలసారాన్నిగూడా ప్రచారంచేయ వలసిందిగా కోరారు.

భాషా అల్పసంఖ్యాకుల రక్షణల తీర్మానాన్ని శ్రీ జగ్జీవన్‌రాం ప్రతిపాదించారు పూర్వంకంటేగూడా కాంగ్రెసు ఈవిషయమై ఆలోచిస్తూనే ఉన్నదని, ఫజలాలీసంఘం నివేదికతో ఇది మళ్లీ పైకివచ్చిందని శ్రీ జగ్జీవన్‌రాం అన్నారు.

"ఫజలాలీసంఘం తన నివేదికలో భాషా అల్పసంఖ్యాకుల విషయమై కొన్ని సిఫార్సులు చేశారు వాటన్నింటిని కాంగ్రెసుఆమోదిస్తున్నది ప్రభుత్వంగూడా ఆ సిఫార్సులను అమలు జరుపుతామని హామీ ఇస్తున్నది ఈహక్కులు లభిస్తున్నాయిగదా అని అల్పసంఖ్యాకులు జేశాన్ని, దేశ ఐక్యతాన్ని, క్షేమాన్ని విస్మరించి వ్యవహరించకూడదు. ఈ హక్కులు లభించాయని ఏకాకులలాగా బ్రతకడానికి యత్నించకూడదు. దురభిమానాలను పెంచుకోకూడదు. ఇతరులు అందరిలోను కలిసి పనిచెయ్యాలి" అని విజ్ఞప్తి చేశారు.

శ్రీ పణంపల్లి గోవిందమీనన్ తీర్మానాన్ని బలపరిచారు. శ్రీ అల్లురాయశాస్త్రి, శ్రీ టి. తెంగల్వరాయన్‌లు సమర్థించారు శ్రీ కె. కె. ఛటర్జీ దీనికి ఒక సవరణ తెచ్చారు గాని, అధ్యక్షుడు దాన్ని తోసిపేశారు. శ్రీ ఛటర్జీ తన సవరణతో పరిహారాల పద్ధతిని గూడా ప్రవేశపెట్టాలని కోరారు కాంగ్రెసు అధ్యక్షుడు అది చేరే విషయం కాబట్టి, దాన్ని ఇందులో ప్రస్తావించడం తగదన్నారు.

అనంతరం అధ్యక్షుడు సభను ముగిస్తూ ప్రసంగం చేశారు. ఇందులో ఆయన రెండో ప్రణాళికను కాల్కా మొదలయినచోట్ల జౌర్జన్యాలను ఇంకా ఇతర విషయాలను ప్రస్తావించారు. కాంగ్రెసు సభ్యులు అధికారికంగా గాని, అనధికారికంగా గాని కలుసుకుని త్వరలోనే ప్రణాళిక అమలు సమస్యలను చర్చించవలసి వుంటుందని అన్నారు. భాషా అల్పసంఖ్యాకుల తీర్మానం మన వారిగతికి, సహనభావానికి చిహ్నం అన్నారు. అధిక సంఖ్యాకులు అల్పసంఖ్యాకులను సరిగ్గా చూడకపోతే, ఆ అధికసంఖ్యా పరే కాక, దేశంగూడా దెబ్బతిని పోతుంది అని హెచ్చరించారు.

ఇప్పుడు ఎన్నో విధానాలు ప్రయోగంలో ఉన్నాయి. అవి ఈ పరీక్షకు నిలవాలి అందులో ప్రజాస్వామ్యం గూడా వుంది. దీనికోసం మనం అరవై ఏళ్ళు పోరాటం సాగించాము. ప్రజాస్వామ్యంలేకపోతే దేశానికి నిల్వదు. ఆ ప్రజాస్వామ్యాన్ని దేశం అలవరచుకోవాలి. దేశంలో ప్రతివానికి అర్థం తెలియడంలేదనటి పరిపాటి అయిపోయింది. కొల్కా సంఘటన అటువంటిదే. సమ్మెలు చేసుకోవచ్చు. కాని కొల్కా న్యాయవాదులు ఆవార్తల్ని మించిపోయింది. మించిపోయి బ్రహ్మ - వాంగిల్ ప్రాజెక్టు పనులకు అవరోధంగా తయారైంది. అంటే భారతదేశం అభివృద్ధికి అవరోధంగా తయారయిపోయింది. దేశం అమితంగా నష్టపడడానికి కారణం అయిపోయింది" అన్నారు.

సాయంత్రం 5.45 నిమిషాలకు సమావేశం ముగిసింది. జనగణమన గానంచేశారు.

ఢిల్లీలో కాంగ్రెసు సంఘం భవన నిర్మాణం కోసం పెద్ద మొత్తాన్ని విరాళంగా ఇస్తానని శ్రీ ఎస్. కె. పాటిల్ కాంగ్రెసు అధ్యక్షునికి హామీ ఇచ్చారు.

ఈనాటి సమావేశాన్ని నాగపూర్లో జరిపించాలని ముఖ్య ప్రదేశ్ వారు, పశ్చిమ బెంగాలులో జరిపించాలని పశ్చిమ బెంగాలు వారు కోరారు కార్యవర్గం యీ విషయమై తన నిర్ణయం చేస్తుంది.

నవప్రపంచ నిర్మాణం

విచక్షణ ముఖ్యం అని బుల్మన్‌భావం

లండన్, జూన్ 4. "ప్రపంచంలో రోజురోజూ విచిత్ర పరిణామాలు సంభవిస్తున్నాయి. ఒక నూతన జ్యోతి స్వరూపం ఆవిర్భావం కానున్నది. బూజుపట్టిన పురాణభావాలు విచ్ఛిన్నం అవుతున్నాయి ప్రజాస్వామ్యం భవిష్యత్తు అస్పష్టంగా తయారైంది కత్తులూ, కశారులూ తిరిగి తిరగ యుద్ధాలు శాంతి భద్రతలను పరిరక్షించే రోజులు పోయాయి. కొత్త రాజ్యాల ప్రాదుర్భావంవల్ల కూటాలూ ఒప్పందాలకు విలువలేకుండా పోయింది. వివిధ దేశాల భవిష్యత్తు ఆయా రాజ్యాల విచక్షణా జ్ఞానంమీద ఆధారపడిఉన్నది" అని నైతిక పునరుద్ధరణ సమితివాయకుడు డాక్టర్ ఫ్రాంక్ బుక్‌మన్ తమ 78 వ జన్మదినోత్సవ సందర్భంలో ఒక సందేశం యిచ్చారు

డాక్టర్ బుక్‌మన్ గత నాలుగు వారాలుగా ఆసియా దేశాల్లో పర్యటించి, ఆయా దేశ ప్రముఖుల మన్ననలను పొందారు.

మూడవ పారంపరకూ ఉచిత విద్య

సమస్యల పరిశీలనకు సమావేశం

కర్నూలు, జూన్ 4: మూడవ పారంపరకూ అందరికీ ఉచితంగా విద్య బోధించే పద్ధతిని ప్రవేశపెట్టినతరువాత స్థానిక సంస్థలు, ఇతర పాఠశాలల పాలకవర్గాలకు ఏవిధంగా పరిహారం ఇవ్వాలనే విషయం చర్చించేందుకు విద్యాశాఖ డైరెక్టరు, ఆర్థిక, స్థానిక పరిపాలనాశాఖల కార్యదర్శుల సమావేశాన్ని ఈ నెల 8 వ తేదీన ముఖ్యమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి ఏర్పాటుచేస్తున్నారు.

నెల్లూరుజిల్లాలోని ఎయిడెడ్ పాఠశాలలను ప్రభుత్వం తన నిర్వహణలోకి తీసుకున్నందువల్ల వచ్చే సమస్యలను కూడా సమావేశంలో పరిశీలిస్తారు.

ఎయిడెడ్ పాఠశాలలను తమ నిర్వహణలోకి తీసుకున్నందువల్ల ప్రభుత్వానికి ఖర్చు ఎక్కువ కాకుండా చూడవలసిఉంటుందని, ఈవిధంగా ఎయిడెడ్ పాఠశాలల యాజమాన్యాన్ని తీసుకోడానికి చట్టరీత్యా ఆమోదమేమైనా అవసరమా అనే సమస్యను కూడా ఆలోచించాలనీ ముఖ్యమంత్రి చెప్పారు.

పాఠశాలల యాజమాన్యాన్ని ప్రభుత్వానికి ఇచ్చివేయడానికి ఉపాధ్యాయమే సేజర్లు సుముఖంగాఉన్న సందర్భాలలో చిక్కేమీ ఉండదు ఎయిడెడ్ పాఠశాలల నిర్వహణను తీసుకునే అధికారం తమకు ఇచ్చే చట్టమేమీ లేకుండా పాఠశాలలను ఇచ్చివెయ్యమని బలవంతంచేసే వీలు లేదని ముఖ్యమంత్రి సూచించారు: "శాసన సభి వచ్చే సమావేశంలో మాత్రమే ఇందుకు అవసరమైన శాసనాన్ని చేసే అవకాశం ఉన్నది జూలై ప్రాంతంలో శాసనాన్ని చెయ్యాలి."

"ప్రభుత్వం ఎంత పరిహారం ఇచ్చినా సరే తమ ఆధీనంలోని పాఠశాలలను, పాఠశాలల భవనాలను ప్రభుత్వానికి ఇస్తామని చాలామంది ఉపాధ్యాయమే సేజర్లు ప్రభుత్వానికి వ్రాసి ఇచ్చారు."

"మూడవపారం, వరకూ అందరికీ ఉచిత విద్యాబోధన సౌకర్యం తప్పకుండా కలిగిస్తాం. పురపాలక సంఘాలు పనులుచేసే "టోలు గేటు" పన్నును రద్దుచేసి వినోద ప్రదర్శనల పన్నులో ప్రభుత్వవాటాను నూటికి రు 10 నుంచి రు 20 కు పెంచాం. ఈ రెండు ఏర్పాట్లవల్ల సుమారు రు 11 లక్షల ఆదాయం రావచ్చు. పరిహారంగా ప్రభుత్వం ఇంతకంటే చాలా ఎక్కువ మొత్తం చెల్లించవలసిరావచ్చు. ప్రభుత్వానికి విపరీతమైన ఖర్చు తగలకుండా సమంగా పరిహారం ఇవ్వవలసి ఉంటుంది.

సైప్రెస్ గవర్నరు లండన్‌కు రాక

లండన్, జూన్ 3: సైప్రెస్ గవర్నర్ సర్. జాన్‌హార్డింగ్, ప్రధాని ఈడెన్‌తోనూ, మరి కొందరు మంత్రులతోను మాట్లాడటానికి రాత్రి విమానంలో లండన్ వెళ్లారు.

ఆయన దిగిన విమానాశ్రయం, వచ్చినకాలం రహస్య విషయాలుగా దాచి ఉంచారు.

ఆయన యేవో ముఖ్య విషయాలను చర్చించేందుకే వచ్చారని అనుకుంటున్నారు.

వచ్చే ఏటినుంచీ అలా జరగదని ముఖ్యమంత్రి శ్రీ గోపాలరెడ్డి హెచ్చరిక

హిందీ పరిస్థితి: ఇతర పాఠ్యాంశాలలో కూడా కనీస మార్కుల పరిమితిని పెంచే సంకల్పం

'ఆంధ్ర పత్రిక' ప్రతినిధి

కర్నూలు, జూన్ 4: "కొన్ని పాఠ్యాంశాలలో ఒకే ఒక మార్కు వచ్చిన విద్యార్థులనుకూడా పై తరగతిలోకి కొందరు ప్రధానోపాధ్యాయులు ఉత్తీర్ణులను చేసిన సందర్భాలు ప్రభుత్వ దృష్టికి వచ్చినవి. ఇకముందు అటువంటివి జరగకుండా కట్టుదిట్టాలు చేస్తున్నాం. చిన్న తరగతినుంచి పైతరగతికి విద్యార్థులను పంపించేప్పుడు ప్రతి పాఠ్యాంశంలోనూ విధిగా కనీసం ఇన్ని మార్కులు రావాలని నిర్ణయించమని ప్రధానోపాధ్యాయులను కోరాము." అని ముఖ్యమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి నేడు చెప్పారు.

విద్యాపాటవాన్ని పెంపొందించేందుకు చేస్తున్న ఏర్పాట్లను వివరించుతూ స్కూల్‌ఫైనల్ మార్కుల సర్దుబాటు సంఘాలను తొలగించి భాషలలో ఇప్పటికంటే విద్యార్థులు ఎక్కువ మార్కులు తెచ్చుకోవలసినంత స్థితికి వచ్చే యేర్పాట్లు క్రమంగా చేస్తామనికూడా ముఖ్యమంత్రి వివరించారు.

"పైతరగతులలోకి కృతార్థులను చేయవలసిన విద్యార్థులకు హిందీలో నూటికి కనీసం 15 మార్కులయినా విధిగారావాలనే నిబంధనను వచ్చేసంవత్సరంనుంచి పకడలించేది లేదని," ముఖ్యమంత్రి చెప్పారు.

మొట్టమొదటిసారిగా యీ సంవత్సరం కింది తరగతుల విద్యార్థులకు హిందీలో వచ్చిన మార్కులనుకూడా ప్రధానోపాధ్యాయులు పరిగణనలోకి తీసుకున్నారు. పై తరగతులలోకి ఉత్తీర్ణులుగా నిర్ణయించే విద్యార్థులు హిందీలో నూటికి కనీసం 15 మార్కులయినా రావాలన్న నిబంధనను అమలు జరపమని ప్రధానోపాధ్యాయులను విద్యాశాఖ డైరెక్టరు కోరారు.

ఈ నిబంధన చాలా ఇబ్బందిపెట్టిందని చాలామంది తల్లిదండ్రులు ఆందోళనచేయగా యీ సంవత్సరానికి మాత్రమే విద్యాశాఖ డైరెక్టరు కొంచెం సడలించారు. విధిగా నేర్చుకోవలసిన పాఠ్యాంశాలలో హిందీని కూడా చేర్చారు. కనుక అందులోవచ్చిన మార్కులనుకూడా పరిగణనలోకి తీసుకోడం అవసరం.

అయితే మెలి మెలిగా ఈ పద్ధతిని అమలులోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి వివరించారు

బ్రిటన్‌కు మార్షల్ హెచ్చరిక

వివేకం ఉంటే వదిలిపోండి

సింగపూర్, జూన్ 4: సింగపూర్‌లో పరిస్థితులు చెడిపోక పూర్వమే బ్రిటిషు ప్రభుత్వం ఏదో ఒక ప్రయోజనకర మార్గానికి దిగాలని ముఖ్యమంత్రి శ్రీ డేవిడ్ మార్షల్ ఒక హెచ్చరిక చేశారు.

ఈ సందర్భంలో ఆయన తాను రేపు బుధవారంనాడు రాజీనామా చెయ్యబోతున్నానని, మరో మూడు నెలల్లో బ్రిటిషు ప్రభుత్వం, దానికి వివేకం ఏమన్నా వుంటే, సింగపూర్ భవిష్యత్తునుగూర్చి సమాలోచనలను తిరిగి ప్రారంభించాలని చెప్పారు. యీక తాను బ్రిటిషు వలస కార్యాలయం పరతులకు ఒప్పుకొని లండన్‌కు పోమని గూడా చెప్పారు.

కర్నూలు వైద్య కళాశాల భవనాల సమస్య

ఈ నెల 7 న సమావేశం

కర్నూలు, జూన్ 4 ముఖ్యమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి 7 వ తేదీ ఇక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో కర్నూలు వైద్యకళాశాల భవనాల సమస్యను పరిశీలిస్తారు. ఉపముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ కళా వెంకటరావు, వైద్యశాఖ డైరెక్టరు, కర్నూలు వైద్యకళాశాల ప్రత్యేక కార్యదర్శి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పబ్లిక్ వర్క్సు, రవాణా, స్థానికపరిపాలన, ఆర్థికశాఖల కార్యదర్శులు సమావేశంలో పాల్గొంటారు

ఏయే భవనాలలో కర్నూలు వైద్యకళాశాలను ఏర్పాటు చేయవలసినదీ అప్పుడు నిర్ణయిస్తారు. "ఆంధ్ర ప్రదేశ్" ఏర్పడి రాజధాని హైదరాబాదుకు మారిన తరువాత ఆ భవనాలలోకి వైద్యకళాశాలను మార్చుతారు. ఈయేడు యీ కళాశాలలో విద్యాభ్యాసానికిచేరే విద్యార్థులు గుంటూరు కళాశాలలో చదువు చెప్పుకుంటారు.

ఈ విషయమై కర్నూలు వైద్యకళాశాల ప్రత్యేకోద్యోగి డాక్టర్ పి. వెంకటరామయ్య ఇదివరకే ప్రభుత్వానికొక వివేదిక పంపించారు.

ప్రభుత్వ ప్రధాన కార్యాలయాలు కర్నూలు నుంచి తరలివస్తే చాలా భవనాలు ఖాళీ అవుతాయి. వైద్యకళాశాలకు ప్రధాన ఇంజనీరు కార్యాలయం ఉంటున్న భవనం భాగుంటుందని అనుకుంటున్నారు.

కాంగ్రెస్, అవామీలీగ్‌లఒప్పందం

ముఖ్యమంత్రి మాటలు యథార్థం కాదని శ్రీ సురావర్దీ ప్రకటన

ఢాకా, జూన్ 2 అల్పసంఖ్యాకవర్గాలన్నిటికీ, సాధారణ కిటాయించే పదవులకై, ఎన్నికలలో కలసి పనిచేయడానికై ఇక్కడి భారత డిప్యూటీ హైకమిషనర్ బసలో అవామీలీగు, కాంగ్రెసు ఒప్పందం పరుర్పుకున్నట్టు తూర్పు బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ సర్కార్ చెప్పిన మాటలు సచ్చి అబద్ధాలని పాక్ జాతీయ శాసనసభి ప్రతిపక్ష నాయకుడు శ్రీ సురవర్దీ ఇవాళ విలేఖరుల గోష్ఠిలో ప్రకటించారు.

"మేము అసలు భారత డిప్యూటీ హైకమిషనర్ బసకు వెళ్ళనేలేదు." అని శ్రీ సురవర్దీ చెప్పారు. "పోతే తాము ఇక్కడి అల్పసంఖ్యాక వర్గనాయకులతో జరిపిన చర్చలకు భారత డిప్యూటీ హైకమిషనర్ ఎన్నడూ హాజరుకాలేదు అనికూడా ఆయన చెప్పారు.

ప్రభుత్వం హస్తవాసి

"ఈ విషయాలతో భారత హైకమిషనుకు ఏప్రమేయమూ లేదు. ఇక్కడి కాంగ్రెసు నాయకులంతా సమర్థులు. వారికి ఎవరి సలహాలూ అక్కరలేదు. ప్రచార భేరులు మోగాగా, ప్రభుత్వ వర్గాల మనవాళ్ళు ఉన్నట్టు కనబడుతుంది. వాళ్ళే మెలమెల్లగా దీన్ని పాడిస్తున్నారు. ఇంతకీ, అయితే గియితే, ఈరకం ఒప్పందం అధికారంలో ఉన్న పక్షం చేసుకుంటే తప్పులేదు కాబోలు. వాళ్ళవల్ల వంచించబడ్డ హిందువులు, ఇప్పుడు ప్రతిపక్షాన్ని పురస్కరిస్తే అక్కడితో, ఇది దేశహిత కరమైతే మైన పని అయిపోతే కాబోలు. అదంతా భారతదేశం ప్రభావంవల్ల జరిగిందనే అంటారు. పాకిస్తాన్ స్వతంత్రక ప్రయత్నం అనిపిస్తుపెడతారు".... ఈరకంబు కొయింపులకి, హద్దూపద్దూ ఉండాలి" అని సురవర్దీ విమర్శించారు.

రాష్ట్ర శాసనసభి ప్రతిపక్ష నాయకుడు శ్రీ రమాజూనీ ఖాన్ కూడా మాట్లాడుతూ, ముఖ్యమంత్రి కరాచీ నుండి చేసిన ప్రకటన అభాండం వంటిదని, పైగా, అందులో భారతప్రతినిధి ప్రస్తావించడం అంతర్జాతీయ మర్యాదలకు విరుద్ధమనీ విమర్శించారు.

వినోబాజీ ఉపవాస విరమణ

జూన్ 7 నుంచీ పాదయాత్ర

కాంచీపురం, జూన్ 4: ఆచార్య భావే చిత్తశుద్ధికోసం చేస్తున్న 3 రోజుల ఉపవాసం నేటి ఉదయం 8-20 కి సమాప్తమయింది. తేనె కలిపిన కొబ్బరి నీళ్ళు త్రాగారు.

వినోబాజీ జూన్ 7 నుంచి తమిళనాడులో పాదయాత్ర సాగిస్తారు.

డా॥ సుశీలా నయ్యార్, డాక్టర్ పి. యస్. శ్రీనివాసన్ ఆచార్యజీని పరీక్షించి వారు చాలా ఆరోగ్యంగా ఉన్నారని చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ అకౌంటెంట్ జనరల్ కార్యాలయ సిబ్బంది

గృహవసతి కల్పించాలని హైదరాబాదుకు ఆదేశం

కర్నూలు, జూన్ 4: ప్రస్తుతం మద్రాసులో ఉంటున్న ఆంధ్ర ప్రభుత్వ అకౌంటెంట్ జనరల్ కార్యాలయం సిబ్బందికి అవసరమైన నివాసగృహాలు నిర్మించేందుకు తగిన స్థలం కేటాయించమని హైదరాబాదు ప్రభుత్వాన్ని భారత ప్రభుత్వ ఆడిటర్ జనరల్ కోరారు. ముఖ్యమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి నేడు ఈ సంగతి చెప్పారు.

ముఖ్య మంత్రి ఇంకా ఇట్లాఅన్నారు: "ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ కార్యాలయాలకు, ఉద్యోగుల నివాస గృహాలను నిర్మించేపథకాల విషయమై తుది నిర్ణయాలు చేసేందుకు ఈనెల 14, 15 తేదీలలో హైదరాబాదుకు రమ్మనమని నన్నూ, యితర మంత్రులను, అధికారులనూ ముఖ్య మంత్రి(డా॥ రామకృష్ణరావు ఆహ్వానించారు."

"హైదరాబాదులో ప్రభుత్వ కార్యాలయాలకు ప్రస్తుతం తగినంత వసతి లేదన్న సంగతి అందరికీ తెలిసిందే. 'ఆంధ్ర ప్రదేశ్' ఏర్పడడానికితగినంత ముందుగానే కార్యాలయాల భవనాల విషయమై ఏదో ఒకటి చెయ్యాలి."

"ఉద్యోగుల నివాస గృహాల సంగతి కూడా పరిశీలనలో ఉన్నది ముఖ్యంగా చిన్న ఉద్యోగుల నివాస గృహాల సంగతి ఆలోచించాలి. లేకపోతే వారు చాలా ఇబ్బంది పడ్తారు. ఇంతకుముందు ఉద్యోగులకు నివాస గృహాలను చూపించవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి ఉండేదికాదు. ఆ సంగతి చూడమని రాష్ట్ర ప్రభుత్వాలను ఇటీవల కోరుతున్నారు. ముఖ్యంగా పెద్ద పెద్ద కార్యాలయాలను ఒకచోటనుంచి మరొకచోటికి మార్చినప్పుడు నివాస గృహాలు చూపించమని ఉద్యోగులు అడుగుతున్నారు".

"తమకుకూడా నివాస గృహాలను చూపించమని ఆంధ్ర అకౌంటెంట్ జనరల్ కార్యాలయోద్యోగుల సంఘ కార్యవర్గ సభ్యులు మే 20 న మద్రాసులోని ఆ కార్యాలయానికి నేను వెళ్ళినప్పుడుకోరారు. ఆంధ్ర అకౌంటెంట్ జనరల్ కార్యాలయంలో సుమారు800 మంది ఉద్యోగులున్నారు. మరి అంత పెద్ద కార్యాలయాన్ని హైదరాబాదుకు తరలించితే వారందరికీ నివాస గృహాలను చూపించవలసిన బాధ్యత ప్రభుత్వానిదే కదా. అందుకని భారీ ఎత్తున ఇండ్లు కట్టించాలి."

భవన నిర్మాణ కార్యక్రమంపై మంత్రులు, అధికారులతో మాట్లాడడానికి సిద్ధపడి వెళ్ళడానికి వీలుగా ఇప్పటి కర్తవ్యాన్ని తోటి మంత్రులతో చర్చిస్తానని ముఖ్యమంత్రి సూచించారు.

హైదరాబాదు ప్రభుత్వంతో సమాలోచనలు జరిపేందుకు తానూ, ఉపముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఓ. పుల్లారెడ్డి, ఆర్థికశాఖ కార్యదర్శి శ్రీ వి. కె. రావు, భవనాలశాఖ ప్రధాన ఇంజనీర్ శ్రీ సి. శేషావతారం ఈనెల 14 వ తేదీకి హైదరాబాదు వెళ్లామని కూడా ముఖ్యమంత్రి అన్నారు.

బొంబాయిలో అల్లరి మూకలపై కాల్పులు

ఒకని మృతి: 'మహారాష్ట్ర' పేరిట విధ్వంసక చర్యలు

బొంబాయి, జూన్ 3: నగర మధ్యభాగంలో అల్లరి మూకలపై పోలీసులు నేటి సాయంకాలం జరిపిన కాల్పుల వల్ల ఒక వ్యక్తి మరణించాడు. ముగ్గురు గాయపడ్డారు. ఈ ప్రదేశం చౌపాతి మైదానానికి దగ్గరగాఉంది. ఈ మైదానంలో ఈ రోజు సాయంకాలం బొంబాయి నగరాన్ని కేంద్రపాలిత ప్రాంతంగా ఉంచడానికి అంగీకరించవలసిందని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ విజ్ఞప్తి చేశారు. ఈ సభకు లక్షా ఏభై వేలకుపైగా ప్రజలు వచ్చారు.

బొంబాయి నగరాన్ని మహారాష్ట్రలో చేర్చాలని నినాదాలు చేస్తూ చౌపాతి మైదానం చుట్టూ ఉన్న పోలీసులపై మూకలు రాళ్లు రువ్వాయి. వీరు చేసిన అల్లర్ల మూలంగా ట్రాములను, బస్సులను రద్దుచేశారు. వివిధప్రదేశాలలోనూ మొత్తం ఇరవైఒక్కసార్లు పోలీసులు కాల్పులు జరిపారు.

చౌపాతి మైదానానికి వెళ్ళే త్రోవలో యీ అల్లరి మూకను చెదరగొట్టడానికి బాష్పవాయువును ఉపయోగించారు. కాని ప్రదర్శకుల అల్లరి మరీ విపరీతమైపోయినందువల్ల కాల్పులు జరిపారు.నగరమధ్యంలో కాంగ్రెసు వారధికంగా ఉండే శాకూర్ ద్వార్ ప్రాంతంలో ప్రదర్శకులు ఒక ప్రయాణీకుల బస్సును ధ్వంసంచేశారు. రస్తాపై తీవ్రమైన ఆటంకాలు కల్పించారు. ఇక్కడ పోలీసులు తొమ్మిది సార్లు కాల్పులు జరిపారు. లాఠీలవల్ల దెబ్బతిన్న 25 మందిని ఆసుపత్రిలో చేర్చారు.

బొంబాయి నగరాన్ని కేంద్రప్రాంతంగా ఉంచాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని పునరుద్ఘాటిస్తూ కాంగ్రెసు సమావేశంలో శ్రీ నెహ్రూ ఉపన్యసించిన ఒక్కగంటలో నగరంలోని మహారాష్ట్రులు తీవ్రమైన అసంతృప్తిని వెల్లడించారు.

సంయుక్త మహారాష్ట్ర నినాదాలతో లామింగ్టన్ ప్రాంతంలో పోలీసుల సెదురొక్కన మూకపై కాల్పులు జరిపారు.

మధ్యభారత్ ఆర్థిక మంత్రి శ్రీ మిశ్రీలాల్ గంగవాల్ కారుపై కూడ రాళ్లు రువ్వారు. కాని కారులో ఉన్న ఆర్థిక మంత్రి, మధ్యభారత్ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సీతారాంజైన్, కన్వర్యాలాల్ ఖాదీవాలాలకు దెబ్బలు తగలలేదు. కారు అద్దాలు ఈరాళ్లకు చితికిపోవడం వల్ల డ్రైవరుకు మాత్రం గాయాలు తగిలాయి.

కాంగ్రెసు ప్రాంగణం నుంచి బహిరంగ సమావేశంలో పాల్గొనడానికి శ్రీ నెహ్రూ బయలుదేరే సరికి బొంబాయి విషయమై శ్రీ నెహ్రూ చేసిన ప్రకటన నగరంలో అంతటా వ్యాపిం

5 వ పేజీ 3 వ కాలం చూడుడు

ఓవర్సీర్స్ కోర్సు

ఎస్. ఎస్ ఎల్. సి. విద్యార్థులు (పరీక్షఅయినా కొద్దిమార్కుల తేడాతో తప్పిపోయినా) యీ కోర్సును స్వయంగా లేక పోస్టుద్వారా చదివి మదరాసు, ఆంధ్ర ప్రభుత్వములు జరుపు సివిల్ ఇంజనీరింగు టెక్నికల్ పరీక్షలకు హాజరుచును పోస్టుద్వారా చదివే వారికిన్నీ ప్రాక్టికల్ క్లాసెయినింగు గలదు. హాస్టలున్నవి ప్రాస్పెక్టసు, దరఖాస్తు ఫారానికి ఒక రూపాయి ప్రిన్సిపాల్, మద్రాసు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగు, 97, స్వామినాయకన్ సివిధి, చింతాద్రిపేట మద్రాసు-2 వారికి ఎం ఓ ద్వారా పంపాలి మీ పేరు, అడ్రస్సు మం ఓ కూపనుమీద విడి అక్షరాలతో స్పష్టంగా వ్రాయాలి.
పి. జి. బింగు మూర్తిరావులు. ఎస్ సి. ఎ. ఇ ఏ ఎం ఐ ఇ (ఇండియా ప్రిన్సిపాలు)
కాలేజి 25-6-56 న ప్రారంభమగును.

ప్రకటన

పశ్చిమ గోదావరి జిల్లాబోర్డు సెకండరీ స్కూళ్లలో పనిచేయుచుండు తగిన అర్హతులగల అభ్యర్థులను ఇండి దరఖాస్తులు కోరబడుచున్నవి

బి ఇడి అసిస్టెంట్సు (మేథమేటిక్స్ & సైన్సు) బి ఎస్ సి పరీక్షలు అయినవారికంటే బి. ఎ. పరీక్షలు అయినవారు అయినచో మంచిది.

డ్రాయింగు టీచర్లు హైయ్యర్ గ్రేడ్ - టి టి. సి. వుండవలెను

తెలుగు పండితులు - గ్రేడ్ II.

హైయ్యర్ గ్రేడ్ ఫిజికల్ ట్రేయినింగు ఇన్స్ట్రక్టర్లు - గ్రేడ్ - I.

ఇతర సంస్థలలో ఉద్యోగము చేయుచున్నవారు తమ మేనేజ్‌మెంటువారి ద్వారా దరఖాస్తులు పంపుకొనవలెను దరఖాస్తులు స్పెషల్ ఆఫీసరు, పశ్చిమ గోదావరి జిల్లాబోర్డు, ఏలూరు, వారికి 7-6-56 తేదీనగాని లేక అంతకు గాని చేరునట్లు పంపవలెను.

జీతం స్కేలు స్థానిక నిబంధనలకు కలించు స్కేలు ప్రకారం యివ్వబడును. దరఖాస్తులు కాపీలు డిస్ట్రిక్టు ఎడ్యుకేషనల్ ఆఫీసరు, పశ్చిమ గోదావరి, ఏలూరు వారికికూడా పంపవలెను. అధ్యర్థులు తమ వయస్సు, కులము, యోగ్యతలు తమ దరఖాస్తులో స్పష్టంగా తెలుపుకొనవలెను. ఉద్యోగములు యిచ్చునప్పుడు వెనుకబడిన తరగతులు మరియు షెడ్యూలు కులములవారికి ప్రత్యేక చూపబడును.

కె సుబ్బరాజు,
For స్పెషల్ ఆఫీసరు.
జిల్లాబోర్డు ఆఫీసు, పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు. 23-5-56

కావలెను

మెకానికల్ డ్రాఫ్ట్స్‌మన్ కావలెను. తగిన యోగ్యతలు, కనీసం మెకానికల్ డ్రాఫ్ట్స్‌మన్‌గా అయిదు సంవత్సరాల అనుభవంగలవారుగా వున్న మంచిది. మరియు సుగర్ ఫ్యాక్టరీ డ్రాఫ్ట్స్‌మన్ పనిలో అనుభవముగల వారికి ప్రత్యేకత చూపబడును ఈ ఉద్యోగం శాశ్వతమైనది - కానీ భాయం చేయబడవచ్చును. జీతము రు 124-6-160 గ్రేడ్‌లో వుండగలదు ప్రత్యేకార్హతలుగల వారి ప్రారంభపు జీతం హెచ్చుగా నుండును. దరఖాస్తులు క్రింది సంతకముదారుకు 20-6-56 లేదీలోగా చేరట్లు పంపాలి

మేనేజింగ ఏజెంటు,
హైదామ్ సుగర్ ఫ్యాక్టరీ, లిమిటెడ్
పోస్టుబాక్సు నెం. 109
అబిడ్ రోడ్, హైదరాబాదు (దక్కన్)

సర్. సి. రామలింగారెడ్డి కాలేజీ,
ఏలూరు

ప్రారంభము: 18-6-1956

దిగువ కోర్సులలో విద్య బోధింపబడును.

1. బి. ఎ. ఎస్ సి.

పార్టు ii : తెలుగు, సంస్కృతము, హిందీ, ఉర్దూ.

పార్టు iii : లెక్కలు, ఫిజిక్సు, కెమిస్ట్రీ; ఫిజిక్సు, కెమిస్ట్రీ, జైయాలజీ; అకౌంటెన్సీ, బ్యాంకింగు,కమర్షియల్ జాగ్రఫీ; ఇండియన్ హిస్టరీ, బ్రిటిషు హిస్టరీ, ఎకనమిక్సు, అండ్ బ్యాంకింగ్

ఇండియన్ హిస్టరీ, సివిక్స్ అండ్ ఇండియన్ కాన్స్టిట్యూషన్, అండ్ అడ్వాన్సుడ్ తెలుగు

2. డిగ్రీ కోర్సులు :

I బి. యస్. సి

(1) ఫిజిక్సు(మెయిన్)లెక్కలు, కెమిస్ట్రీ సబ్ సిడియరీలుగా
(2) కెమిస్ట్రీ(మెయిన్)లెక్కలు, ఫిజిక్సు సబ్ సిడియరీలుగా
(3) కెమిస్ట్రీ (మెయిన్)బాటనీ, జూఆలజీ సబ్ సిడియరీలుగా
(4) బాటనీ (మెయిన్)జూఆలజీ, కెమిస్ట్రీ సబ్ సిడియరీలుగా

II బి. కామ్. స్పెషల్ సబ్జక్టు
(1) అడ్వాన్సుడ్ అకౌంటింగ్ అండ్ ఆడిటింగ్.

III బి. ఎ.

పార్టు ii : తెలుగు, సంస్కృతము, ఉర్దూ, హిందీ.

పార్టు iii : గ్రూప్ (1) లెక్కలు. గ్రూప్ (4) హిస్టరీ, ఎకనమిక్సు (హిస్టరీ మెయిన్‌తో)
గ్రూప్ (5) హిస్టరీ, ఎకనమిక్సు (ఎకనమిక్సు మెయిన్‌తో)

రెండవభాషాస్థానములు పంపిన ప్రాస్పెక్టస్, దరఖాస్తు ఫారాలు పంపబడును.

జూనియర్ కాలేజులకు ప్రవేశములు 18-6-56 సోమవారము నుండి ప్రారంభమగును.

డి. ఎస్. సుబ్రహ్మణ్యం, ప్రిన్సిపాల్.
ఏలూరు, 2-6-56.

HINDU COLLEGE,
GUNTUR
Re-opening date :
20th June 1956.
COURSES OF STUDY.

Intermediate
Part II Sanskrit, Hindi or Telugu
Part III M. P C, B P C, Biol.P.C., Ag.P C, Ag B C, M A B, A B E., 2 H B, 2 H T, I. C T, I.C.T.

B A (Pass) Course.
Part II Sanskrit, Hindi or Telugu
Part III Grp I Mathematics with Statistics or Astronomy
" IV History
" V Economics
" VI-a Telugu with Sanskrit or S I H.
" VI-b English

B. Com (Pass) Course.
Part III 1. Commercial Practice and Correspondence.
2 Commercial Geography
3 Book-Keeping
4 Mercantile Law
5 General Economics
6 Theory and Practice of Banking.
7 Business Organization

Optional Subjects —Advanced Accounting and Auditing Ok Currency and Exchange.

B Sc (Pass) Course
Part II 1 Mathematics (Main) with Satistics or Astronomy. Physics and Chemistry (Subsidiary)
2. Physics (Main) Mathematics and Chemistry (Subsidiary)

Admission Forms of application can be Secured by payment of Re 1 per form. Prospectus will be sent on application with one anna stamp.

Admissions to Junior B A, B. Com, and B Sc classes will commence form 11th June Admissions to Junior Intermediate will Start soon after the receipt of the S S. L. C. Registers.

Hostel.- The Hostel rules and forms of admission May be obtained from the Warden.

The postoned class examinations in Junior B. Com Part III and Junior B A. Mathematics (Main) and Junior B. Sc, Mathematics (Main) and Chemistry (Sub) will be conducted from 20th to 22nd June.

Students of Junior Intermediate whohave been already notified about re examinations are to be present for them on 14tn and 15th June

(V. Subbarao)
Principal.
Hindu College, Guntur.
D/2-6-56

కావలెను

శ్రీ యాదవకమిటి మిడిల్ స్కూలు, పాతగుంటూరు, గుంటూరు.

1. ఒక డ్రాయింగు (హయ్యరు టి. టి. సి.) అర్హతగల క్రాఫ్టుఇన్‌స్ట్రక్టర్.
2 పూర్తి అర్హతగల ఒక తెలుగు పండితుడు.
3 ఒక బి. ఎ., బి. ఇడి కావలెను

గుంటూరు వాస్తవ్య డి. యి. శ్రీ గారికి కాపీని పంపుమా, దరఖాస్తులు శ్రేక్రటరీ గారికి 15-6-56 తేదీలోగా చేరవలెను.

పారిశ్రామిక, వాణిజ్య శాఖ
ఆంధ్ర రాష్ట్రం

గవర్నమెంటు సిరమిక్ ఇన్‌స్టిట్యూట్, గూడూరు, నెల్లూరు జిల్లాయందు 1956 జూలై మొదటి వారం నుండి ప్రారంభమగు (1) పాటరీస్ అండ్ రిఫ్రాక్టరీస్ మరియు (11) గ్లాస్ అండ్ ఎనామల్ డిప్లొమా కోర్సులలో ప్రవేశము పొందగోరు వారినుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. కోర్సు యొక్క కాలపరిమితి 3 సం॥ లు.

ప్రవేశమునకు కనీస విద్యా యోగ్యతలు : ఎస్. ఎస్. ఎల్. సి.. కాలేజి కోర్సు చదువుటకు అర్హత.

వయస్సు : 15 సం॥ ల పైన 21 సం॥ ల లోపుగా.

పై ఒక్కొక్క కోర్సుకు 15 మంది విద్యార్థులు ఎన్నుకొనబడెదరు. ఒక్కొక్క కోర్సులోనుండి పది (10) మంది విద్యార్థులకు నెలకు రు 25/- వంతున ఉపకార వేతనము యిచ్చెదరు. సిరమిక్ ఫ్యాక్టరీలనుండి శిక్షణలు పొందినవారికి ప్రత్యేకత చూపబడును.

ప్రవేశపు దరఖాస్తు ఫారాలు, ప్రాస్పెక్టస్, సిరమిక్ ఎక్స్‌పర్టు, గవర్నమెంటు సిరమిక్ ఇన్‌స్టిట్యూట్, గూడూరు, వారినుండి తగిన పోస్టు బిళ్లలు అంటించి, స్వంత అడ్రసుగల కవరునుపంపి పొందవచ్చును. ప్రవేశపు దరఖాస్తులు 20-6-56 లేదిన లేక అంతకు ముందుగానాని, సిరమిక్ ఎక్స్‌పర్టు, గూడూరు వారికి చేరేట్లు పంపవలెను.

డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ & కామర్సు, ఆంధ్ర.

తెలుగు రచయితలు చాదస్తం వదలాలి

నారాయణాచార్యులుగారి హితవు

ప్రొద్దుటూరు, జూన్ 2 శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులు "భారతదేశ చరిత్రలో ఆంధ్రుల పాత్ర" అనే విషయాన్ని గూర్చి నిన్న సాయంకాలం శ్రీ అగస్త్యేశ్వరవిద్యాపీఠవాలయంలో ప్రసంగించారు శ్రీ ఎ. కె. ముని సభకు అధ్యక్షతవహించారు.

శ్రోతలకు కె సుబ్బయ్య, వి సుబ్బారెడ్డి, ఉపన్యాసాలతో సభ ప్రారంభమయింది. శ్రీ నారాయణాచార్యులు మాట్లాడుతూ భారతచరిత్రలో ఆంధ్రులు నిర్వహించిన వుజ్వల పాత్రను సమీక్షించారు ఆంధ్రకవులలో మధ్యకాలీన వాతావరణ ప్రభావం ఎక్కువగా వున్నదనీ, యితర భాషా కవులు ముందుకు వెళ్లిపోతున్నారని, మన రచయితలు చాదస్తాన్ని వదలిపెట్టాలని కొక్కి చెప్పారు ఈవాడు అన్ని ప్రాంతాలలోనూ భాషా దురభిమానం ఎక్కువైనదనీ, యిది పోవాలనీ, ఆంధ్రులు తమ జాతిని మాత్రమే దృష్టియందుంచుకుని రచనలు రచించకుండా, ప్రపంచభావ సందోహానికి కూడా తమ భాగమైన జ్ఞానదానాన్ని చేయాలని వివరించారు

ఏలూరులో అగ్ని బాధితులకు సహాయం

ఏలూరు, జూన్ 1 : 20 వ వార్డులో యిటీవల సంభవించిన అగ్ని ప్రమాదంలో నష్టపడిన సుమారు 60 కుటుంబాల వారికి తిమశీల్దారు శ్రీ గోపాలం కుటుంబానికి రు 30 చొప్పున రు 2000 పైగా పంచిపెట్టారు

అదే ప్రదేశంలో పిబ్రవరి నెలలో సంభవించిన అగ్ని ప్రమాదంలో చనిపోయిన ఒక స్త్రీకగల యిద్దరు మైనర్ పిలలకు చెరి రు 50 చొప్పున పంద రూపాయిలు కూడా నేడు యిచ్చివేశారు.

బర్మా ప్రధాని పదవీ విరమణ చేస్తారా!

రంగూన్, జూన్ 3: బర్మా ప్రధాని శ్రీ నూ పదవీ విరమణ చేస్తారని పత్రికలు ప్రకటించాయి.

ప్రస్తుత రక్షణ శాఖా మంత్రి శ్రీ చాపీ ప్రధానమంత్రిగా నియమితులౌతారు.

తమ ఫాసిస్టు వ్యతిరేక ప్రజా స్వాతంత్ర్య సమితి పునర్నిర్మాణానికి శ్రీ నూ కృషిసాగిస్తారని యీ పత్రికా ప్రకటనలో ఉన్నది.

శ్రీ నూ యీ పార్టీలోని అవినీతిని, తదితర అవాంఛనీయ శక్తులను ఏరివేసి సంక్షేమ రాజ్య ప్రణాళికను అమలు జరుపటానికి వీలుగా పార్టీని సంఘటిత పరుస్తారని తెలుస్తున్నది.

దక్షిణ రైల్వే

పెండరు నోటీసు

ఆహారోత్పత్తి ఫలహార శాలలలో పరిశుభ్రపరచు కంట్రాక్టు -

దిగువ ఆహారోత్పత్తి ఫలహారశాలలలో పరిశుభ్రపరిచేపనికి సీలుచేసిన టెండర్లు 21-6-56 బాయంకాలం 3 గంటల వరకు మదరాసు 3 దక్షిణరైల్వే చీఫ్ కమర్షియల్ మేనేజరింటెండెంటు గారిచే కోరబడుతున్నవి.

(ఏ) రేణిగుంట, గుంతకల్లు, అర్సోణం, కాట్పాడి, మిరాజ్,
16-7-56 నుంచి ఒక సంవత్సరము.

(బి) బళ్లారి - 1-8-56 నుంచి సం॥ రం.

ఒక్కొక్క స్టేషనుకు విడివిడిగా నిర్దిష్ట ఫారములో టెండర్లు పంపవలెను. సదరు ఫారములు దిగువ సంతికందారు నుండి పొందవచ్చును. ఒక్కొక్క టెండరు ఫారం ఖరీదు 5/- (అయిదు రూపాయలు మాత్రం) చీఫ్ కాషియర్, దక్షిణరైల్వే, పార్కుటౌన్, మద్రాసు-3 కు స్వయంగానాని మణి ఆర్డరు ద్వారాగాని, పలాని పని నిమిత్తమని తెలియపరచుచూ చెల్లించవలెను టెండరు ఫారములు ఒకరికి మరియొకరికి మార్చుకో కూడదు వాటి ఖరీదు వాపసు చేయబడదు. టెండర్లు సీల్డు కవర్లలో పంపవలెను. కవరుపై "టెండర్ (స్టేషన్ పేరు) స్టేషనులో ఆహారోత్పత్తి ఫలహారశాలవద్ద పరిశుభ్రపరిచే కంట్రాక్టుకు టెండర్లు" అని సూపర్‌స్క్రిప్టు చేసి 21-6-56 నాడు 3 గం. లోగా దిగువ సంతికందారునకు చేరునట్లుగా పంపవలెను. ఒక్కొక్క సెలకు రేట్లు ఎంతో తెలుపవలెను. టెండరు ఫారములు 13-6-56 పా. 3 గం.లు తరువాత జారీచేయబడవు. టెండర్లు 22-6-56 పా. 3 30 గం. కు తెరువబడును. ధరావతు సొమ్ము రు. 100/- (నూరు రూపాయలు మాత్రం) ఒక్కొక్క టెండరుకు 15-6-56 పా. 3 గంటలలోగా చీఫ్ క్యాషియర్, దక్షిణ రైల్వే, పార్కుటౌన్, మదరాసు-3 కు చెల్లించి సదరు రశీదు టెండరుతో జతపరచి పంపవలెను. ధరావతు సొమ్ము ఇంకే విధంగా చెల్లించినను అంగీకరింపబడదు.

తక్కువ టెండరును అంగీకరింపవలసిన బాధ్యత రైల్వేవారికి లేదు. ఎటి కారణములు తెలుపకుండానే ఏ టెండరైనను నిరాకరింపబడవచ్చును. మిగిలిన వివరములు దిగువ సంతికందారునుండి పొందవచ్చును.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్
మద్రాసు-3, 2-6-56

తూర్పు బెంగాల్ శాసనసభ

మరాడుమహాసాలలోగా సమావేశంకావచ్చు

ఢాకా, జూన్ 2 వచ్చే మూడు మాసాలలోగా, రాష్ట్ర శాసనసభను సమావేశపరచడం జరుగవచ్చునని తూర్పు బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ అబూహుసేన్ సర్కార్ ఇవాళ కరాచీ నుండి ఢాకాకు వచ్చి విలేకరులతో చెప్పారు రాష్ట్ర ఆయవ్యయ అంచనాలను పాకిస్థాన్ అధ్యక్షుడు ఆమోదించినది అంతేనంటే

గత శనివారంనాడు శాసనసభలో చేసిన వాగ్దానాన్ని తిల్పివ్యవసాయంగా, అధ్యక్షుని పరిపాలన అమలులోకి రాగానే, ముఖ్యమంత్రి శ్రీ సర్కార్, ముగ్గురు మంత్రులూ కలసి కేంద్రంతో సంప్రతింపులకై కరాచీవెళ్ళారు.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ సురవరి కూడా ఇవాళే కరాచీనుండి తిరిగి వచ్చారు.

మంత్రివర్గంలో ఉన్నవారిని తొలగించకుండా, వారి వారి శాఖలను చేతులు మార్చడం జరుగవచ్చునని ముఖ్యమంత్రి విలేకరుల ప్రశ్నలకు జవాబిస్తూ, తెలియచేశారు.

పిడుపర్తి చినకృష్ణమూర్తి గారికి సన్మానం

రాజమండ్రి, జూన్ 1 : పుష్కర కాలం, వర్షాల వివరాలు ముందుగా రచించిన శ్రీ పిడపర్తి చినకృష్ణమూర్తికి నిన్న సన్మానం జరిగింది శ్రీ తోట కనకరాజు అధ్యక్షతన విశదించారు

శాస్త్రిగారికి సంగీతమందలి తిరుపతి శ్రీ అవధానుల కొనురాజు పండితశిఖామణులు, బాపూజీ సేవాసమితి తిరుపతి శ్రీ మొక్కపాటి రామకృష్ణమూర్తి, పండితశిఖామణులు యిచ్చి సత్కరించారు శ్రీయుతులు శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి, భీమడిపాటి కామేశ్వరరావు, వాజపేయుల సుబ్రహ్మణ్యశాస్త్రి, అమ్మల విశ్వనాథం భాగవతార్ ప్రసంగించారు.

శ్రీ కృష్ణమూర్తిని సంచాలక సంఘ సభ్యునిగా నియమించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు. శ్రీ బుగ్గా పాపయ్యశాస్త్రి వందనమర్పించారు.

తూ. గో. జిల్లా గ్రామోద్యోగులకు సూచన

భీమవరపుపేట, జూన్ 1. రాష్ట్రసంఘ ఆదేశాలు వచ్చేవరకు పరీక్షార్థి లెఖ్ఖలు వ్రాయ నవసరం లేదని జిల్లాలోని గ్రామోద్యోగులకు శ్రీ జేకేరాజు వరసింహమూర్తి తెలియజేస్తున్నారు. ఏవయినా చిక్కులు వస్తే జిల్లా సంఘానికిగాని రాష్ట్ర సంఘానికిగాని తెలియపరచవచ్చునని ప్రకటిస్తున్నారు.

దేవులపల్లిలో పశుచికిత్సా కేంద్రం

విజయవరం, జూన్ 1: తాలూకా కాంగ్రెసు కార్యవరం శ్రీ తిమిరి వెంకటాచార్యులు అధ్యక్షతన సమావేశమై దేవులపల్లిలో ఒక పశుచికిత్సా కేంద్రం నెలకొల్పాలని ప్రభుత్వాన్ని కోరిస్తూ తీర్మానించింది. ఈ కేంద్రం ద్వారా 50 గ్రామాలకు ప్రయోజనం కలుగగలదని పేర్కొన్నారు.

నల్లగొండలో నాగార్జున కళాశాల

నల్లగొండ, జూన్ 2 . ఇక్కడ నాగార్జున కళాశాలను జూలై నుంచీ ప్రారంభిస్తున్నారు శ్రీ యూనివర్సిటీ యింటర్మీడియేట్ తరగతులతో మొదలుపెట్టారు. సైన్సు తరగతులు కూడా ఉంటాయి. అవసరమైన యేర్పాట్లు జరుగుతున్నాయి.

మోటుపల్లిలో అగ్నిప్రమాదం

కనిగిరి, మే 31. ఈనెల 24 వ తేదీన మోటుపల్లెలో అగ్నిప్రమాదం సంభవించి సుమారు నూరుబళ్లదాకా పరశురామప్రతీతి అయినవి ఆహార ధాన్యాలకు తీరని నష్టం కలగటంవల్ల ఆస్తి సుమారు లక్షరూపాయిల వరకూ వుండవచ్చు.

నెల్లూరుజూదరులఅరెస్టు

నెల్లూరు, జూన్ 2 : న్యూయార్కు దూది జూదం ఆడుతున్న 7 గురిని సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ వి. స్వామిరెడ్డి, వి. గోపాలరావు అరెస్టుచేశారు. డబ్బు కూడా స్వాధీనపర్చుకున్నారు.

శ్రీ కాళోజీ కృతజ్ఞత

హైదరాబాదు, జూన్ 1 : తెలంగాణా కవులను గతి నెల మద్రాసులో సన్మానించినందుకు వివిధ సాహిత్య, సాంస్కృతిక సంస్థలకు, పత్రికల సంపాదకులకు, అధ్యక్షతన వహించిన శ్రీ సంజీవరెడ్డికి శ్రీ కాళోజీ నారాయణరావు తమ కృతజ్ఞత నల్లడిస్తున్నారు.

వాషింగ్టన్, జూన్ 3: అధ్యక్షులు ఉపదేశిస్తే బాంబులు ప్రయోగాలసమయంలో పడే అణుశక్తిగల ధూళి పరిమితి ప్రాంతంలోనే పడేటట్లుగా నిగ్రహించవచ్చునని పసిఫిక్ మహాసముద్రంలో జరిపిన ప్రయోగాలు నిరూపిస్తున్నట్లు అమెరికా అధికారులు చెప్పుతున్నారు.

మద్దులూరు దొమ్మీ నేరం

ఇద్దరి అరెస్టు

ఒంగోలు, జూన్ 1: మద్దులూరు దొమ్మీ నేరం సందర్భంలో ఎన్ వెంకటేశ్వర్లు, వంకట సుబ్బయ్యలను ఒంగోలు పోలీసు ఇన్‌స్పెక్టరు శ్రీ సి సదానందం అరెస్టుచేసి పబ్లిక్ ప్రాసిక్యూటరు కోర్టులో హాజరుపరచారు. వారిని పోలీసుల అధీనంలో ఉంచమని పబ్లిక్ ప్రాసిక్యూటరు అభ్యర్థించారు. అరెస్టయిన వారు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు మరి అయిదుగురు ముద్దాయిలు పరారీ అయినారు వీరందరూ కిందటినెల 16వ తేదీన అక్రమంగా సమావేశమై పలువురు, గృహాలతో దొమ్మీ జరిపి మద్దులూరు మున్సబు కొడుకును బంధించారని పేరాగోపణ మున్సబు అయిన మరి ఇద్దరు కొడుకులూ చికిత్స పొందుతున్నారు

దుకాణాలకు స్థలం

ఇవ్వరాదని క్రొత్తగా రాడెం

పౌరుల అభ్యర్థన

క్రొత్తగూడెం, మే 30 మెయిన్ రోడ్డు సెంటరులోగల మహాత్ముని శిలా విగ్రహమునకు దాపున సుమారు 200/200 అడుగుల స్థలాన్ని రెవిన్యూ అధికారులు చిల్లర వర్తకులకు దుకాణముల నిమిత్తం యివ్వవలసిన్నారు ఈ స్థలం యిదివరకు సుంకాల శాఖకు చెందినది. పట్టణ కాంగ్రెస్ వర్తక సంఘం ఆర్యవైశ్యసంఘం, యితర ప్రజాసంఘాలు ఒక మహాజరు అధికారులకు, మంత్రులకు పంపుతూ, స్థానిక అధికారులు పంచదలచిన స్థలము గాంధీ విగ్రహమునకు దాపునే కలదు కాబట్టి విగ్రహ సంఘానికి యివ్వాలనీ అందువల్ల అక్కడ చక్కని పార్కు ఏర్పాటుకు వీలుగా వుంటుందనీ, సభలు, సమావేశాలు జరపుటకు అనుకూలంగా వుంటుంది కాబట్టి యీ ఏర్పాటు చేయవలసినదని అభ్యర్థించారు.

గ్రంథాలయ వార్షికోత్సవం

బాపట్ల, మే 31: శ్రీ ఆంధ్ర కేసరి గ్రంథాలయ వార్షికోత్సవము మొన్న శ్రీ అప్పారావుపేట శేషగిరిరావు అధ్యక్షతన జరిగింది. శ్రీ చింతలపూడి శేషగిరిరావు, శ్రీ ఓగేటి పాంచమూర్తి, శ్రీ తాడేపల్లి లక్ష్మీనారాయణ ఉపన్యసించారు.

నూతన కార్యవర్గమునకు ఈ క్రింది వారిని ఎకగ్రీవముగా ఎన్నుకున్నారు

అధ్యక్షుడు-శ్రీ తాడేపల్లి లక్ష్మీనరసింహమూర్తి, ఉపాధ్యక్షుడు-శ్రీ అన్నంరాజు బాబురావు-కార్యదర్శి-శ్రీ అన్నంరాజు గోపాలకృష్ణశేర్మ, సహాయ కార్యదర్శి-శ్రీ తాడేపల్లి శ్రీరామమూర్తి, కోశాధిపతి-శ్రీ నండూరి వెంకటసుబ్బారావు, గ్రంథాలయాధిపతి-శ్రీ లంక శివరామకృష్ణశాస్త్రి, సభ్యులు-శ్రీ భాగవతుల గోపాలకృష్ణమూర్తి, శ్రీ అన్నంరాజు శివరామకృష్ణశేర్మ, శ్రీ లక్ష్మీశెట్టి వెంకటసుబ్బయ్య, శ్రీ అంబటి పుల్లయ్య, శ్రీ కొకరపర్తి వెంకటచలం గారలు.

ఏదుబాడు పాఠశాల వార్షికోత్సవం

బాపట్ల, జూన్ 1 : బాపట్ల తాలూకా ఏదుబాడు గ్రామం శ్రీ శ్రీరామా హిందూ ప్రాథమిక పాఠశాల రజతోత్సవం శ్రీ కె. వి. ఎల్. నరసింహం అధ్యక్షతన జరిగింది. శ్రీ అంబటిపూడి వెంకటరత్నం పతాకోత్సవం చేశారు.

సభకు శ్రీ చింతలపాటి వెంకటరావు వర్మ అధ్యక్షతన వహించారు. శ్రీ ఎ ఎల్ నరసింహం వివేకగా చదివారు. శ్రీ కె కృష్ణమూర్తి అభివందన పత్రం చదివారు

సాయంకాలం జరిగిన సభకు శ్రీ అంబటిపూడి వెంకటరత్నం అధ్యక్షతన వహించారు. శ్రీయుతులు నరసింహశేర్మ, కంతేటి హనుమచ్ఛాస్త్రిగారలు ప్రసంగించారు.

రెండవరోజు కార్యక్రమంలో శ్రీ ఉప్పలూరి శేషాచలం పతాకోత్సవం చేశారు. శ్రీ కొమ్మూరు నాగభూషణ చారి హరికథాకాలక్షేపం జరిపారు. బుర్రకథా కాలక్షేపం, నాటికల ప్రదర్శన జరిగినవి.

సెకండరీ శిక్షణ పాఠశాల నిలుపుదల

చేటపాలెం, జూన్ 1: ఇప్పటికి 4 సంవత్సరములనుండి బంధ్లా బాపయ్య హిందూ హైస్కూలుకు అనుబంధముగా నిర్వహిస్తున్న సెకండరీ శిక్షణ విభాగాన్ని 1956-57 నుండి నిలుపుదల చేయాలని పాఠశాల పాలకవర్గం తీర్మానించారు.

ఈ పాఠశాలలో సుమారు 400 మంది ఉపాధ్యాయ శిక్షణ పొందివున్నారు. ఇప్పుడు యిక 1956-57 నుంచి చేర్చుకోరని తెలిసినందువల్ల దరఖాస్తుదారులు చాల నిరుత్సాహంగా వున్నారు.



అమలాపురం తాలూకా బాడ్మింటన్ టోర్నమెంటులో గెలుపొందినవారు శ్రీ జి వెంకటరత్నం స్మారక జట్టు, రెడ్డిక్ శ్రీ జి రామం, ఆయన సహచరులు.

గోదావరి పుష్కరాల ముగింపు

అనేక కట్టుదిట్టాల్తో తతంగం నిర్వహణ

రాజమండ్రి, జూన్ 1: కిందటితో గోదావరి పుష్కరాలు పూర్తి అవుతాయి. ఈ నెలరోజులలో ఇక్కడికి మూడు కోట్లమంది స్నానాలు చేశారు.

2500 మంది రక్షకభటులు, 200 మంది ఉద్యోగులు, 17 నిస్సంతిబ్బ ప్రసార యంత్రాల సహాయంతో వీధులలోను, కాలువలలోనూ రద్దీ ప్రమాదాలు లేకుండా ఏర్పాటు చేశారు.

ఈ నెలలో పోలీసులు 33 చోరీ కేసులు పట్టుకున్నారు. 19 మందికి శిక్షపడ్డది మద్యపానేపట్ల ఉల్లంఘన నేరానికి 197 మందిని పట్టుకున్నారు 26 మంది మీద భిన్నత నేరాలను ఆరోపించారు. 85 మంది నిస్సహాయులను అనాథగ మానికి పంపించారు. పుష్కర గోల్డ్‌వాలకని ఇక్కడికి పిలిపించిన పోలీసు లందరిని ఇక నెమ్మదిగా వారి వారి స్వస్థానాలకు పంపిస్తారు

పుష్కరాలలో పోలీసులు చేసిన సేవకు కృతజ్ఞతగా రాజమండ్రి పౌరుల తరఫున రజిత శిఖలకొన్ని బహూకరించాలనే ఆలోచనొకటి ఉన్నదట

ఆరోగ్య సౌకర్యాల ఏర్పాట్లుకూడా కట్టుదిటంగా జరిగినవి

రాష్ట్ర కాటభటసంఘం కార్యదర్శి శ్రీ దుగ్గిరాల రాజారావు వాయకత్వాన సుమారు 800 మంది బాలభటులు రేవులలో తెల్లవారుజామునుంచి యాత్రికులకు సహాయపడ్డారు.

మామూలుగా కోటిలింగాల రేవులోని శ్రీ పందిరి మహాదేవుడుసత్రంలో రోజూ 200 మందికి అన్నదానం జరిగేది. ఈ నెల రోజులూ రోజుకు 2 వేల మందికి అన్నదానం చేశారు. చందాసత్రం, వాళింవారిసత్రం, దుర్బాచారి సత్రంలోకూడా రోజుకు వందా రెండు వందలమందికి భోజనం పెట్టారు.

రాజమండ్రి కలపవర్తకులు సేవా సమాజం ఆధ్వర్యాన రోజుకు వెయ్యి మందికి భోజనం పొట్లాలు పంచిపెట్టారు.

రామచంద్రపురం తాలూకా బియ్యపుమిలుల యజమానుల సంఘం రోజుకు 500 మందికి అన్నదానం చేశారు.

స్థానిక ధన్వంతరీ సమాజం 8 చోట్ల ఉచిత ఆయుర్వేద వైద్యాలయాలను ఏర్పాటుచేసి యాత్రికులకు సేవ చేశారు.

దక్షిణ మండల రైల్వేఅధికారులు పుష్కరాల సందర్భంలో ప్రత్యేక రైళ్ళు నడిపించారు యాత్రికులకు పాతలు, తదితరసౌకర్యాలను కూడా ఏర్పాటుచేశారు.

సేవాసమాజం ఆధ్వర్యాన జరుగుతున్న అన్నదానం రేపటితో పూర్తి అవుతుంది. ఆ సందర్భంలో శ్రీ దామెర్ల వెంకటరావు అధ్యక్షతన సేవ సభ జరిగింది. భారతప్రభుత్వ ప్రజాసంబంధాలశాఖ ప్రత్యేకోద్యోగి శ్రీ కపిల కాశీపతి ప్రసంగించారు. శ్రీయుతులు కోడూరి లీలావతి, దిగుమర్తి సర్వతీదేవి లక్ష్మీసుబ్బారావు గారలుకూడా ప్రసంగించారు

గోదావరిలో రికార్డులు

మేజస్ట్రేట్ కార్యాలయంలో చోరీ!

భద్రాచలం, మే 31: సబ్ డివిజనల్ మేజస్ట్రేట్ కార్యాలయంలోని ఒక రికార్డుపెట్టె, ఆ కార్యాలయం నుంచి మాయమై దగ్గరలోనే ఉన్న రేవువద్ద పడివేసినది. రికార్డు చిందరవందరగా పడి వున్నది. మరికొంతి రికార్డు ప్రవాహంలో కొట్టుకుపోయి ఏదో అడ్డుతగిలి గట్టుకు చేరుకుంది. దీనివంతా పోలీసులు స్వాధీనపర్చుకున్నారు. దర్యాప్తు చాలా తీవ్రంగా సాగుతూవుంది.

ఆరబోలకు ప్రాస్పు

ఆయుధాలు ఇవ్వడట

పారిస్, జూన్ 2: ఆయుధాల సరఫరా విషయమై ఇకనుంచి ఆరబ్ రాజ్యాలతో ఫ్రాన్సు కాంట్రాక్టులు వ్రాసుకోదు. వారికి ఆయుధాలు సరఫరా చేయదు. ఈవిషయాన్ని ఫ్రెంచి ప్రధాని పేడు పార్లమెంటులో బట్టబయలు చేశారు.

క్రీడారంగం

ప్రెసిడెన్సీ క్లబ్ ఫుట్‌బాల్

మద్రాసు, జూన్ 4: ప్రెసిడెన్సీ క్లబ్ ఫుట్‌బాల్ టోర్నమెంటు పోటీలలో, దక్షిణ రైల్వే ఎథిలెటిక్ అసోసియేషన్ నిన్న హాయంతిం 3-0 గోలలతో సైదాపేట ఓరియంటల్స్ జట్టును ఓడించింది రైల్వేజట్టు కొత్త దిట్టమైనదే అయినా సైదాపేట ఆట గాళ్ళు బాగా నెట్టుకున్నారు. గెలిచే అవకాశం లేకపోయినప్పటికి, చిత్తుగా ఓడిపోకుండా ఉండడానికి వాళ్ళు గట్టి ప్రయత్నం చేశారు. ఇంటర్ వెల్కు కొద్ది నిముషాలుండగా రైల్వే ఫార్వర్డ్ వీరరాఘవన్ తొలి గోలు కొట్టాడు. రెండవభాగంలో రైల్వే ఇంకొంచెం ధాటిగా ఆడి పదినిముషాల తేడాలో రెండుగోలులు కొట్టారు

ఈ పోటీకి ముందుగా, 'సాన్-ఫన్ డివిజన్ లీగు' జట్టులకు విడిగా జరిగిన పోటీలో పెరంబూరు కోచ్ ఫ్యాక్టరీ జట్టు 4.0 గోలులతో బర్మాషెల్‌ను ఓడించి టెంప్లే కప్‌ను సంపాదించుకుంది.

* * *

అమలాపురం తాలూకా బాడ్మింటన్ పోటీలు

అమలాపురం, మే 31 : అమలాపురం తాలూకా బాడ్మింటన్ పోటీల స్టైలలో జి. వెంకటరత్నం మెమోరియల్ జట్టు 26 29, 29-25, 29-24, 29 14 తో ఉదయభానుక్లబ్‌ను ఓడించారు. ఈ రెండు జట్టులూ అమలాపురానికి చెందినవే పోటీలలో మొత్తం 20 జట్టులు పాల్గొన్నాయి

ఫైనల్స్ మే 27 న జరిగాయి అనంతరం గెలిచిన జట్టుకు బహుమతులు పంచిపెట్టారు. టోర్నమెంటు సంఘ కార్యదర్శి శ్రీ జి. శ్రీరాం వందన సమర్



లోక్ సభ కార్యాలయం సిబ్బందికి, మని ఎక్కువ పనిగిరి ఇంతలో చేయడానికి అవసరంగా రవాణాలు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. శాసనసభల కిబ్బందిని కూడా ఈ తరగతుల్లో చేర్చుకుంటున్నారు. దాని 2వ సభాపతి శ్రీ అనంతశయనం తిరగతూకు ప్రారంభోపన్యాసం ఇచ్చారు. వారి చుట్టూ కూర్చున్నవారు లోక్ సభ కార్యదర్శి శ్రీ యం. యన్ కౌల్

కెప్టెన్ సైనిక కళాశాలలో శిక్షణ పొందినవారిలో ప్రథమ స్థానం సంపాదించిన శ్రీ యస్. యస్. బాక్టర్‌కు, పశ్చిమప్రాంత సేనాని లెఫ్టినెంట్ జనరల్ కర్నల్ సింగ్ పండి పతకం బహూకరిస్తున్నారు.

పెదనందిపాడులో మే 30 న శ్రీ కందుల ఓబులరెడ్డి అధ్యక్షతన జరిగిన రెండవ రాష్ట్ర పొగాకు ఉత్పత్తిదారుల మహాసభను కేంద్ర ఆహార వ్యవసాయమంత్రి శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ ప్రారంభించారు. శ్రీ జి. నరహరి వారి పని ప్రసంగాన్ని తెలుగులోకి అనువదించారు.



రాష్ట్ర పొగాకు ఉత్పత్తిదారుల మహాసభ ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ జాగర్లమూడి చంద్రమౌళి స్వాగతం చెబుతున్నారు.

వ్యవసాయంలో అణుశక్తి

సిమ్లా సమావేశంలో చర్చలు

న్యూఢిల్లీ, జూన్ 4. వ్యవసాయ రంగంలో పరమాణుశక్తిని వినియోగించేందుకు గల అవకాశాలను గురించి భారతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థకు చెందిన వ్యవసాయ పశు సంరక్షణ సంఘపు 11 వ సమావేశంలో చర్చలు జరుగుతాయి. సమావేశం సిమ్లాలో యీనెల 14 వ తేదీనుంచి 23 తేదీ వరకూ జరుగుతుంది.

ఈ సమావేశానికి కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రి, శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ ప్రారంభోత్సవం జరుపుతారు. భారతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థ ఉపాధ్యక్షులు శ్రీ ఎమ్. ఎస్. రంధావా అధ్యక్షతవహిస్తారు ఈ సమావేశానికి దాదాపు 125 మంది ప్రతినిధులు హాజరవుతారు.

జాతీయ వికాసశిక్షణ కేంద్రాల ప్రధానోపాధ్యాయుల సమావేశం

జాతీయ వికాస శిక్షణ కేంద్రాల ప్రధానోపాధ్యాయుల సమావేశం సిమ్లాలో జూన్ 5 నుంచి 7 వరకు, శ్రీ ఎం. యస్. రంధావా అధ్యక్షతన జరుగుతుంది. హిమాచల్ ప్రదేశ్ లెఫ్టినెంట్ గవర్నరు రాజా బజ్రంగ్ బహదూర్ సింగ్ సమావేశానికి ప్రారంభోత్సవం జరుపుతారు. ఆహార వ్యవసాయ శాఖ ఉపమంత్రి శ్రీ యం. వి. కృష్ణప్ప ప్రారంభిక సమావేశంలో ఉపన్యాసం చేస్తారు. రైల్వే సమ్మెవల్ల సమావేశానికి భంగం కలగకుండా తగు ఏర్పాట్లు చేస్తున్నారు.

తొలి ప్రణాళిక సాధించినది

న్యూఢిల్లీ, జూన్ 4 1951 56 సుస్థిరకాలంలో జాతీయ దాయం నూటికి 10 వంతులు పెరిగింది.

ఆహారోత్పత్తి నూటికి 20 వంతులు హెచ్చింది

పశుత్పత్తి, ప్రధానమైన నూనె గింజలఉత్పత్తి వరుసగా నూటికి 45 వంతులు, నూటికి 8 వంతులు అభివృద్ధి అయింది.

పెద్దరకం నీటిపారుదలద్వారా 60 లక్షల ఎకరాలమేరకు భూమి సాగులోకి వచ్చింది.

చిన్నరకం నీటిపారుదల కార్యక్రమాలద్వారా మరో కోటి ఎకరాలు సాగులోకి వచ్చింది.

పారిశ్రామికోత్పత్తి అభివృద్ధి చెందుతూ వచ్చింది. పారిశ్రామికోత్పత్తి సూచిక 1950 లో 105, 1951 లో 117 ఉండగా, 1955 లో 161 కి పెరిగినట్లు అంచనా.

విద్యుచ్ఛక్తి ఉత్పత్తి 1950-51 లో 657 కోట్ల 50 లక్షల కిలోవాట్ గంటల నుంచి, 1955-56 లో 1100 కోట్ల కిలోవాట్ గంటలకు పెరిగింది.

సిమెంటు ఉత్పత్తి 1950 51 లో 27 లక్షల టన్నుల నుండి 1955-56 లో 43 లక్షల టన్నులకు పెరిగింది.

ప్రభుత్వ రంగంలో అనేక ముఖ్యమైన పారిశ్రామిక పథకాలను అమలు జరపడం పూర్తిఅయింది. దీనికి తోడు వ్యాపారస్థుల రంగంలో, యంత్రపరికరాలు, పరికరాల పరిశ్రమల కింద చాలా డబ్బు పెట్టుబడి పెట్టడం జరిగింది.

8 ఉక్కు యంత్రాగారాలు, భారీ విద్యుత్పరికరాల యంత్రాగారం వీటి నిర్మాణానికి సంబంధించిన పొరపాట్లు, పూర్తిఅయాయి. ద్వితీయ ప్రణాళిక కింద సాధించవలసిన పెద్ద ఎత్తు కార్యక్రమాలకు పనాపాలు పూర్తిఅయినట్లు

మల్లవోలులో హత్య

దగ్గరబంధువు అరెస్టు

బందరు, జూన్ 1: మల్లవోలు వాస్తవ్యుడు రాని వెంకటాచలం తన పొట్ట మూలంగా కల్గిన బాధలకు చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చగా గత నెల 29 న మరణించాడు. ఈ సందర్భంలో యితని దగ్గర బంధువు నొకరిని అరెస్టుచేశారు

పాటలు — ఆది

శ్రీ గురుపద సేవంబనే శ్రీ తమాసపులారా శ్రీ
వాగధిపతి మహాగజము జేరొంది
వాగ సటించుచును పెదవిన శ్రీ
పనసనారికేళాది బంబూ ఫలము లారగించి
ఘనతరంబైనను మహాప్రమదములు ఘంఘుమఘుమనుచు
అనయమా హారిచరణయుగమంబు హృదయాంబుజమునందు
మనుమము త్యాగరాజనుతుని వివిధగుణుల భజింతుమదివెగిన శ్రీ

తోడి — ఆది

కీ వంటి దైవమును పడాననసే నెందుం గాసరా వి
భావించి చూడ దరముగాని బ్రహ్మపురీదివయ గిరిజాధవయు వి
సరిదాలవరతిం గైలాస గిరిని శుభాకృతిలో నాడుగను
పెల్లుగ లేక ప్రభవార్థము తానను ఎధిని కోపగింపి
పరగున నవమీరులం దొక కింకరుని గడ ముమ్మారు సేలవిచ్చి
మరలు మురపురారులు బదిమెత్తగ చరుసగామ సృష్టిశక్తి నొసగిన వి
హరిహరాదులకు దిక్పాలులకం శశి సూర్యులకు
మఱిబిద్యాధరులకు బ్రహ్మాండములను పెంచేవర దీరాదులకుం
దరము గాక నిన్ను జతగూడుక శరణనంగా పనస్తరించక
పరమ ప్రేమాతైన సూరపద్మాసురుడ కీర్తిగాను గర్వమణచిన వి
మారకోటులందు గల్గిన శృంగారమెల్ల ఇందుముఖినికొన
గోరుచు బోలనె యటువంటి శుభాకారము సంతతము
పారక నాచరిని నిల్చిన కుమార దయాచార నీరజలోచన
తారకాధిప కలాధరుండగు త్యాగరాజనుతుతా శ్రీతపాత వి

మాయామాళవగౌళ — దేశాది

పదులకు మ్రొక్కెద సంగీతకో వి
ముదముగ శంకర కృతనాదు నిగమ
పదులకు నాదాత్మక సప్తస్వర వి

తిరువయ్యూరులో త్యాగరాజ ఆలయంలో ఆయన కృతులను తెలుగు, తమిళం, దేవనాగరి లిపులలో పాలరాతిపై చెక్కించి తాపడం చేస్తున్నారు—అలా చెక్కించిన ఒక ఫలకం.

త్యాగరాజాలయంలో పాలరాళ్లపై కృతులు

సంగీతాభిమానులకు వినతి

మద్రాసు, జూన్ 4: శ్రీ శ్రీరంగం అయ్యంగారు ఇల్లా వ్రాస్తున్నారు.

"తిరువయ్యూర్‌లో త్యాగరాజ స్వామి దేవళం గోడలను, ఆయన రచించిన కృతులను చెక్కిన చలువరాళ్లతో తాపడం చేయించాలని నేను తలపెట్టిన సంకల్పాన్ని మార్చినూ అనేకమంది ఉత్తరాలు వ్రాసూ అందుకు తగు విరాళాలు గూడా పంపిస్తున్నారు ఈ కృతులను 3 అడుగుల పొడవు, 2 అడుగుల వెడల్పుగల ఇటాలియన్ చలువరాళ్లమీద చెక్కడానికి ఏర్పాట్లు చేశాము పనిగూడా జరుగుతోంది వీటిని తమిళమూ, తెలుగు, దేవనాగరి లిపులలో చెక్కించాలని సంకల్పించుకొని పని చేస్తున్నాము. విరాళాలు ఇస్తే దాతల ఇష్టాన్ని బట్టి, వారికి ఇష్టమైన కృతి, వారు ఏరుకున్న భాషలో చెక్కుతారు. ఒక్కొక్క రాతిమీద 650 అక్షరాలు అంటే 27 బంగారులు చెక్కవచ్చు ఈ చెక్కించడానికి, తాపడం చెయ్యడానికి విరాళాలు ఇచ్చిన వారి పేర్లు గూడా పెద్ద రాళ్ళ మీద చెక్కి గుళ్ళో తాపడం చేస్తారు.

ఈ గుడిలో గోడలలో 480 చదరపు అడుగుల మాత్రం ఇప్పుడు ఈ కార్యం నిమిత్తం మిగిలివుంది. ఈ స్థలంలో 250 కృతులతో ఈ చలువ రాళ్ళను తాపడం చెయ్యవచ్చు 6 చదరపు అడుగుల స్థలం తాపడం చెయ్యడానికి వీలుపడే ఇలాటి చలువరాయి. కృతి చెక్కడం ఖర్చులతో సహా 125 రూపాయలు, అప్పుడే చాలా మంది గాయకులు, సంగీతో పాసకులు, త్యాగరాజ భక్తులు, బాగా విరాళాలు ఇచ్చారు పని జరిగి పోతోంది. ఈ నా కృషికి దోహదం ఇచ్చి. శిలాక్షరాలలో త్యాగరాజునికృతులు శాశ్వతంగానిల్చి వాడేటందుకు భక్తులంతా విరాళాలు ఇచ్చి, ఈ పని నానుకూలం అయ్యేలు చేయాలరని అనిసూ, అందరికివిరాళాల నిమిత్తం విజ్ఞప్తి చేస్తున్నాను.

నా చిరునామా: శ్రీరంగం అయ్యంగారు. 15 పెరుమాళ్ కోయిల వీధి, మెట్టు పాళయం, సైదాపేట, మద్రాసు.

ఖాన్ సాహెబ్‌పై బాద్షాఖాన్ విమర్శ

పంజాబీలకోసం పఠాన్లకు అన్యాయాలు

లాహోర్, జూన్ 4: సరిహద్దు రాష్ట్రంపఠాన్లను డా॥ఖాన్ సాహెబ్ నాశనం చేస్తున్నాడని గత మరు వారంనాడు తక్కర్ మద్దానలో ఒక సభలో మాటాడుతూ ఖాన్ అబుల్ గఫార్ ఖాన్ ఆరోపణ చేశారు. పశ్చిమ పాకిస్తాన్ అంటూ ఏర్పడిన తర్వాత బాద్షాఖాన్ తన అన్నగారిని విమర్శించడం ఇదే మొదలు.

బాద్షాఖాన్ ఇలా అన్నారు: పంజాబీలను తృప్తిపరచడానికి డా॥ఖాన్ సాహెబ్ పఠాన్లను నాశనం చేస్తున్నాడు. అధికారంలోనం మర్యాదస్తుల్ని అమర్యాదస్తుల్ని గూడా ఉపయోగించుకునే వారంటే నాకు గిట్టదు. వారు మనకు ప్రతి నిధ్యం వహించడానికి గూడా వీల్లేదని అంటాను."

ఈ సభకు ప్రజలు చాలా మంది వచ్చారు. "బాద్షాఖాన్ జిందాబాద్" "ఏకరాష్ట్రం వర్ధిల్లాలి" మొదలయిన నినాదాలు చేశారు

లెనిన్-పట్ల మాత్రమే గౌరవం

మాస్కో, జూన్ 4: ఇక్కడి 'లెనిన్-స్టాలిన్ గోరీ' లో ఒక్క లెనిన్‌కుమాత్రమే పూలమాల వేసి యుగోస్లావియా అధ్యక్షుడు మార్షల్ టిటో లెనిన్‌పట్ల గల గౌరవాన్ని వెల్లడించారు.

లెనిన్, స్టాలిన్ ల దేహాలను భూగర్భ మందిరంలో భద్రపరిచారు.

టిటోతో క్రుష్చేవ్

కుటుంబ సమేతంగా ఆదరణ

మాస్కో, జూన్ 4. యుగోస్లావియా అధ్యక్షుడు మార్షల్ టిటో, తన భార్యతోనూ, శ్రీ క్రుష్చేవ్‌తోనూ, తన్ను పొయాంత్రం ఎవ్వరికీ తెలియకుండా జనసమర్దంలేని ఒక రోడ్డు మీద పరదాగా నడవటం ప్రారంభించారు.

ఎక్కడనుంచి వచ్చారో జనం గుంపులుగా వచ్చి వారి చుట్టూ చేరి ఉత్సాహంతో కేకలు వేయటం మొదలు పెట్టారు. రష్యనభాషలో ఏమీ చెయ్యలేక పోయారు.

మార్షల్ టిటోను ఆయన సతీమణిని శ్రీ క్రుష్చేవ్ సమీపంలో ఒక బస్ క్రమ్ రు కారులోకి భద్రంగా చేర్చారు.

విశేష నాయకులను ప్రజలకు పరిచయం చెయ్యటానికి శ్రీ క్రుష్చేవ్ చేసిన రెండవ ప్రయత్నమిది. మొదటి సారి శ్రీలంక ప్రధాని శ్రీ మెలేసు మాస్కో ప్రజలకు పరిచయం చేశారు.

పాడిశేంద్ర ప్రసర్పుని చూచేటప్పుడు శ్రీమతి క్రుష్చేవ్, ఆమె కొడుకు కూతురుగూడా టిటో దంపతులవెంట ఉన్నారు. క్రుష్చేవ్ కుటుంబం విదేశ నాయకులవెంట వెళ్లటం ఇదే మొదటిసారి.

ప్రజలు ముఖ్యంగా ఉపప్రధాని శ్రీ మాలటావ్‌కి గొప్పగా స్వాగతాన్నిచ్చారు.

పాడిశేంద్ర ప్రసర్పనానికి సోవియట్ నాయకులంతా వచ్చారు.

శ్రీ టిటో అక్కడుండున్న విశాలమైన మైదానంలో తిరుగుతే బాగుంటుందన్నారు.

శ్రీ క్రుష్చేవ్ భయపడినట్టు నటించి "మా మాట కొంచెం నెప్పితో వీళ్ళు పోతాయి" అన్నారు.

వెంటనే సమాధానంగా శ్రీ టిటో "రండి చూద్దాం" మీకు మైతే ఈ మైదానంలో పందాలు వేసి పరిగెత్తటానికికూడా సిద్ధంగా ఉన్నాం" అన్నారు.

తరువాత వారంతా కాలినడకమీద ప్రదర్శనలో కొంత భాగాన్ని చూచి వచ్చారు. మిగిలిన భాగాన్ని శ్రీ క్రుష్చేవ్, శ్రీ టిటోతో కలిసి టిటో దంపతులు కారులో పర్యటించి చూచారు.

నందిలకొద్దీ జనం వారిని చూసి హర్షధ్వానాలు చేశారు

విద్యార్థిదళాల సాంఘిక సేవ

ప్రభుత్వంలో అట్టడుగు కార్యకర్తల నుంచి యువకుల రిజర్వు దళాలను నిర్మించడం శీఘ్రగతిన వ్యవహారాలలో అవసరాన్ని ప్రోత్సహించడం. జాతీయ సమైక్యతాన్ని అభివృద్ధి చేయడం మానవసేవా లక్ష్యం ఇవి జాతీయ సైనిక విద్యార్థి దళంయొక్క ముఖ్య లక్ష్యాలు. నోజలు గడిచిన కొద్దీ ఈలక్ష్యాలలో చివరిది తక్కిన అన్నిటికంటే ప్రాముఖ్యం వహిస్తోంది భారతదేశం ప్రకటించిన అంతర్జాతీయ లక్ష్యాలదృష్ట్యా చూస్తే, మన సాయుధ సైన్యాల పరిమ ప్రయోజనం దురాక్రమణనుండి మాతృభూమిని రక్షించడం మాత్రమే. సుస్థిరయుగాలలో పరపర జ్వాలపై దండెత్తి వెళ్లడం కాదు. కాని రక్షణ అనే పదానికి ఈవాడు పూర్వంకంటే ఎక్కువ విస్తృతమైన అర్థం ఉంది. రక్షణఅంటే ఎల్లలో ఉన్న భూమిలో యావత్తు కాపాడడమే కాదు. జాతియొక్క శ్రేయస్సును కాపాడటం అని కూడా అర్థం వస్తుంది సాంఘిక సంక్షేమ కార్యక్రమాలద్వారా భారతి జాతికి సేవచేయడానికి విద్యార్థి సైనికదళం తమను తాము అంకితం చేసుకున్నది.

వివిధ ప్రాంతాలలో నిర్వహించబడుతున్న సాంఘిక సేవా శిబిరాల ద్వారా విద్యార్థి సైనికులలో ఈ అమూల్యమైన లక్ష్యాలకు యెడ గౌరవభావం రేకెత్తించడానికి కృషి జరుగుతోంది. ప్రభుత్వ ప్రణాళిక కింద జరుగుతున్న దేశాభ్యుదయ పాదిన కృషిలో ఆసక్తి కలించి, కాయకష్ట గౌరవం స్వార్థరహితసేవ అలవడేటట్లు, క్రమశిక్షణతోనే పౌరులుగా యువజనాన్ని తీర్చిదిద్దుచేయడానికి 1953లో విద్యార్థి సైనికదళ శిక్షణ కార్యక్రమంలో సాంఘిక సేవను ఒక అంశంగా చేర్చడం జరిగింది. సాంఘికసేవా శిబిరాల ముఖ్య లక్ష్యాలు ఇవి:

(1) విద్యార్థి సైనికులకు కాయకష్ట గౌరవం, నిర్మాణాత్మకకృషిలో ఆసక్తి అలవడచేయడం, (2) నిస్వార్థసేవ, సమష్టికృషికి అలవడిదిద్దడం; (3) ప్రజల కోలాన్నీ, శక్తినీ, సమాజసంపదలను సద్వినియోగ పరచడానికి మార్గాలు చూపడం.

ఇండియా వంటివ్యవసాయక దేశంలో కాయకష్టమే వివిధరంగాలలో అభ్యుదయానికి పునాది. ఈ సందేశాన్ని దేశం నాలుగు చెరగులకు తీసికొనిపోవడానికి సమర్థమైన సాధనం—జాతీయ విద్యార్థి సైనికదళమే. బట్టలవంచి పని పాటల చేయడం ఆత్మగౌరవానికి హానికరమనే భావం ఒకటి పట్టణప్రాంతాలలో వ్యాపించిపోయింది. సైనిక విద్యార్థికి తన శక్తిసామర్థ్యాలలో విశ్వాసం కలించి, కాయకష్టం ప్రతిష్ఠకు భంగకరంకాదని బోధించడానికి ఈ సాంఘిక సేవా శిబిరంలో ఎంతైనా తోడ్పడుతున్నాయి.

విద్యార్థి సైనికుల సాంఘిక సేవా కార్యక్రమాన్ని కమ్యూనిటీ ప్రాజెక్టులలో అంతర్భాగంగా నిర్వహిస్తున్నారు విద్యార్థులు దేశాన్ని యెదుర్కొంటున్న సమస్యలను అవగాహన చేసుకొని స్వయంగా పునర్నిర్మాణ కృషిలో పాల్గొనడానికి కాయకష్ట గౌరవాన్ని గురించడానికి ఈశిబిరాలు తోడ్పడుతున్నాయి.

సైనిక విద్యార్థుల సంఖ్య స్వల్పమే అయినా, సమాజంలోని సభ్యులంతా వారిని చూసి వారు పెట్టిన వరవడిని త్వరలోనే అనుసరించగల తిరుణం వస్తుందని ఆశించవచ్చును.

వివిధ రాష్ట్రాలలోను సైనికవిద్యార్థి దళం రక్షణకు నిర్వహణకు బాధ్యులయిన సైనిక విద్యార్థి దళ ప్రధాన కార్యాలయం వారే సాంఘిక సేవా శిబిరాలను నిర్వహిస్తారు. ప్రతి విద్యార్థి సైనికదళంసాంఘికసేవా శిబిరాలకు ఒక నిర్ణీతనిమ్న త్తిలో విద్యార్థులను పంపుతుంది. వీటిని 14 నుంచి 24 రోజులవరకు నిర్వహిస్తుంటారు. జాతీయ విద్యార్థి సైనికులు 1·2 నిష్పత్తిలో సైనిక శిక్షణ, సాంఘిక సేవా నిర్వహించవలసి ఉంటుంది. కాని సహాయసైనిక విద్యార్థిదళం విషయం ఇలా కాదు, దీని ముఖ్యలక్ష్యం సాంఘిక సేయచేయడమే గాని ఇరవై మేదీ కాదు. కర్రా రోడ్లు వేయడం, చిన్నచిన్న వంతెనలను నిర్మించడం సాగునీటి కాలవలు, మురుగు పారుదల కాలవలు తవ్వడం, చెరువులలో బావులలో పూడికతీయడం, పాఠశాల భవనాలు, ఆసుపత్రి భవనం లో, పంచాయతీ, గృహాల నిర్మాణం, వయోజనవిద్య పారిశుద్ధ్య వైద్య బహాయ కార్యక్రమాలు నిర్వహించడం, విద్యార్థి సైనికులు పాల్గొనే ముఖ్యమైన పనులు.

సైనిక విద్యార్థులు చేసే పనులు కొంచెం భిన్నంగా ఉంటాయి. అవి విద్యావ్యాప్తి, శిక్షణ, సంఘేమ కృషి ఆటలు పాటలు చేర్పడం, కుటుంబ అల్లికపనులు నేర్పడం, వ్యక్తిగత పారిశుద్ధ్యం సమాజపారిశుద్ధ్యం బోధించడం మొదలైనవి.

1953 లో వివిధ రాష్ట్రాలలో కమ్యూనిటీ ప్రాజెక్టు ప్రాంతాలలో 11 శిబిరాలు ఏర్పాటు చెయ్యబడ్డాయి ఈ శిబిరాలలో జరిగిన కృషిపట్ల విద్యార్థులకు అపరిమితమయిన ఉత్సాహం కార్యదీక్ష కలిగించాయి ఆ మరుసటి సంవత్సరం, 8000 మంది సైనిక విద్యార్థులు 30 సాంఘికసేవా శిబిరాలలో పాల్గొన్నారు. 1955 లో 24 శిబిరాలు నిర్వహించారు శిబిరాలలో పాల్గొన్న కాడెట్ల సంఖ్య 10 వేలకు పెరిగింది. సహాయసైనిక విద్యార్థిదళం 138 శిబిరాలను నిర్వహించింది. వాటిలోనుమారు 62,000 మంది ఉపాధ్యాయులు కాడెట్లు పాల్గొన్నారు. ఈ ఏడు 11,500 మంది సైనిక విద్యార్థులతో సాంఘిక సేవా శిబిరాలు నిర్వహిస్తున్నారు.

వివిధ రాష్ట్రాలలో ఏప్రిల్‌లో ప్రారంభమైన ఈశిబిరాలు అక్టోబరువరకూ సాగుతాయి. మన ప్రధానమంత్రి ఈ శిబిరాల ప్రాముఖ్యాన్ని గురించి ఇలా అన్నారు:

మనం ప్రజలతో కలిసి మెలిసి, సుఖాసుఖాలు సంభాషణలు చర్చలు జరుపుతూ వారితో ఉమ్మడిగా కృషి చేయాలి. ఒక సమష్టి కార్యక్రమంలో భాగస్వాములుగా మనం వ్యవహరించాలి మనం వారికి ఏదయినా కొంత చేర్చినప్పటికీ వారినుంచి మనం నేర్చుకోవలసింది ఎంతో వుంది. కాబట్టి అన్నీ ఎరిగిన వారమనే అహంభావంతో కాకుండా, వినమ్రతతో వాటిని మనంకలుసుకోవాలి ఎంతట దడుపుతు, అలసత్వాన్ని అయినా నిర్మూలించి పెయడానికి కృతనిశ్చయులమై సమష్టిగా కృషిచేయాలి.

వయోజన పాఠశాలలను మూసివేయరాదు

పామర్రు, జూన్ 2: మే 30 వ తారీఖున వయోజన విద్యాలయములో శ్రీ నందిపాటి పిచ్చిరెడ్డి అధ్యక్షతన సభ జరిగింది. శ్రీయుతులు యన్. పిచ్చిరెడ్డి, వి. భీమరాచార్యులు, టి. వీరాంజనేయులు, డి. పూర్ణచంద్రరావు, టి. వి. విప్రసన్నారావు, టి. తిరుమలరావు, కోగంటి దుర్గా మల్లికార్జునరావు, ముదుమూరు రామచంద్రరావు వయోజన విద్యావశ్యకతను గురించి ప్రసంగించారు. ఆంధ్ర రాష్ట్రములోని వయోజన పాఠశాలలను జూలైనుండి మూసివేయక నాలుగయిదు సంవత్సరాలవరకు ఉంచవలసిందని ఆంధ్ర ప్రభుత్వమును అభ్యర్థిస్తూ తీర్మానించారు. శ్రీ దుర్గా మల్లికార్జునరావు వందన సమర్పణచేశారు.

వసంతోత్సవం

పామర్రు, జూన్ 3: ఆంధ్రజాతీయ గ్రంథాలయ సంఘ ఆదేశానుసారం జూన్ 1 వ తారీఖున వసంతోత్సవము జరిపారు. పారిశుద్ధ్యశాఖ ఇన్‌స్పెక్టరు శ్రీ పి. సుదర్శనం సభ కధ్యక్షతన వహించారు. గ్రంథాలయముల ప్రయోజనములను గురించి శ్రీయుతులు కోగంటి దుర్గా మల్లికార్జునరావు, టి. వి. వి. ప్రసన్నారావు, టి. తిరుమలరావు ప్రసంగించారు శ్రీ దుర్గా మల్లికార్జునరావుగారు వందనములర్పించారు.

ఖాదీ హుండీలపై ముద్రణకు నమూనాలు

ఖాదీ గ్రామోద్యోగ సంఘ ప్రాంతీయ డిప్యూటీ డైరెక్టరు యిలా ప్రకటిస్తున్నారు: "అఖిలభారత ఖాదీ గ్రామోద్యోగ సంఘ (బొంబాయి) ఖాదీ హుండీలపైని ముద్రించటానికి క్రొత్త డిజైనులు కోరివున్నారు. ఇంతవరకు అమలులోవున్న నమూనాలు కాకినాడలో వుంచాను క్రొత్త డిజైనుల విషయమై పోటీ ఏర్పరిచివారు. పోటీ ఆఖరుతేది యీనెల 30"

SPEEDCRAFT

కోడ్ నెం 19

స్టీల్ స్టెప్ లేడర్స్

ఆఫీసులకు, పుస్తక భాండాగారములకు, పరకుల కొట్లకు, వైద్యశాలకు, పారిశ్రామిక సంస్థలకు, భవనములు కట్టువారికి, అలంకరించువారికి వడ్రంగులకు పనికి వచ్చును.

డిస్ట్రిబ్యూటరులు:

మద్రాసు, ఆంధ్ర, కేరళ రాష్ట్రాల వరకు: స్పీడ్-ఎ-వే (ప్రైవేట్) లిమిటెడ్, 35/5, మౌంట్‌రోడ్, మద్రాసు-2.

మైసూరు రాష్ట్రానికి మాత్రమే: అడినన్ అండ్‌కో (ప్రైవేట్) లిమిటెడ్, బెంగుళూరు.

మహిళలకు ఉపాధ్యాయ శిక్షణ సౌకర్యాలు

ఇతర కళాశాలలలో స్థానం

కర్నూలు, జూన్ 4: రాజమండ్రిలోని మహిళల ట్రెయినింగ్ కళాశాలను ఈ సంవత్సరంనుంచి మూసివేస్తున్నారు. కనుక రాజమండ్రిలోని ఉపాధ్యాయుల శిక్షణ కళాశాలలో నూటికి 20 స్థానాలను, నెల్లూరు, కర్నూలులలోని ఉపాధ్యాయుల శిక్షణ కళాశాలల్లో నూటికి చెరి 10 స్థానాలను మహిళలకు ప్రత్యేకించవని ప్రభుత్వం ఉత్తరువులు జారీచేశారు.

ఆర్థికపరమైన కారణాలవల్ల రాజమండ్రిలోని మహిళా ట్రెయినింగ్ కళాశాలను మూసివేయవలసి వచ్చినందుకు విచారపడ్డామని సుఖ్యమంత్రి శ్రీ గోపాలరెడ్డి వివరించారు.

పేద వివరించిన ఏర్పాటుతోపాటు మహిళలకు కొన్ని స్థానాలను ప్రత్యేకించే విషయమై గుంటూరులోని మహిళా ట్రెయినింగ్ కళాశాలను మూసివేయవలసి వచ్చినందుకు విచారపడ్డామని సుఖ్యమంత్రి శ్రీ గోపాలరెడ్డి వివరించారు.

పేద వివరించిన ఏర్పాటుతోపాటు మహిళలకు కొన్ని స్థానాలను ప్రత్యేకించే విషయమై గుంటూరులోని "ప్రైవేట్ ట్రెయినింగ్ కళాశాల అధికారులతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరపమని విద్యాశాఖ డైరెక్టరును కోరామని కూడా ముఖ్యమంత్రి చెప్పారు

ఏవోకొన్ని పాఠశాలల్లో మహిళలకు, ముస్లిమ్‌లకు, కొండజాతులకు విడా మిగతా చోట్ల మాయర్ గ్రేడ్ ట్రెయినింగ్ ఈ యేడు దాదాపు రద్దయిందని శ్రీ గోపాలరెడ్డి అన్నారు. చాలా హయర్ గ్రేడ్ ట్రెయినింగ్ పాఠశాలలను సెకండరీ గ్రేడ్ ట్రెయినింగ్ పాఠశాలలుగా మార్చారు. మొదటి సంవత్సరం తరగతిలో ఈయేడు విద్యార్థులను చేర్చుకోరని కూడా ముఖ్యమంత్రి చెప్పారు.

శ్రీ వీర్ వామన్‌రావ్ జోషి మృతి

బాగల్‌కోట్, జూన్ 3: వీరాక్ కాంగ్రెస్ జాయకుడు శ్రీ వామన్ రావ్ జోషి మరణించారు. వీరి వయస్సు 75 సంవత్సరాలు.

వీరు 1908 నుంచీ రాజకీయాలలో పాల్గొంటూ అనేక సార్లు జైలుకు వెళ్లారు.

పెద్దల సంతాపం

ఇతర వార్తలు

ఆంధ్ర రాష్ట్రం

- ఆంధ్ర రాష్ట్రంలో ఆరోగ్య పథకాలు
- ఆంధ్ర రాష్ట్రంలో పశుసంవర్ధక పథకాలు
- ఆంధ్ర రాష్ట్రంలో పరిశ్రమలు
- ఆంధ్ర రాష్ట్రంలో పారిశ్రామిక సంస్థలు
- ఆంధ్ర రాష్ట్రంలో పారిశ్రామిక సహకార సంఘాలు
- ఆంధ్ర రాష్ట్రంలో పారిశ్రామిక సహకార సంఘాలు
- ఆంధ్ర రాష్ట్రంలో పారిశ్రామిక సహకార సంఘాలు
- ఆంధ్ర రాష్ట్రంలో పారిశ్రామిక సహకార సంఘాలు
- ఆంధ్ర రాష్ట్రంలో పారిశ్రామిక సహకార సంఘాలు
- ఆంధ్ర రాష్ట్రంలో పారిశ్రామిక సహకార సంఘాలు
- ఆంధ్ర రాష్ట్రంలో పారిశ్రామిక సహకార సంఘాలు
- ఆంధ్ర రాష్ట్రంలో పారిశ్రామిక సహకార సంఘాలు
- ఆంధ్ర రాష్ట్రంలో పారిశ్రామిక సహకార సంఘాలు
- ఆంధ్ర రాష్ట్రంలో పారిశ్రామిక సహకార సంఘాలు
- ఆంధ్ర రాష్ట్రంలో పారిశ్రామిక సహకార సంఘాలు
- ఆంధ్ర రాష్ట్రంలో పారిశ్రామిక సహకార సంఘాలు
- ఆంధ్ర రాష్ట్రంలో పారిశ్రామిక సహకార సంఘాలు
- ఆంధ్ర రాష్ట్రంలో పారిశ్రామిక సహకార సంఘాలు
- ఆంధ్ర రాష్ట్రంలో పారిశ్రామిక సహకార సంఘాలు
- ఆంధ్ర రాష్ట్రంలో పారిశ్రామిక సహకార సంఘాలు
- ఆంధ్ర రాష్ట్రంలో పారిశ్రామిక సహకార సంఘాలు
- ఆంధ్ర రాష్ట్రంలో పారిశ్రామిక సహకార సంఘాలు
- ఆంధ్ర రాష్ట్రంలో పారిశ్రామిక సహకార సంఘాలు
- ఆంధ్ర రాష్ట్రంలో పారిశ్రామిక సహకార సంఘాలు
- ఆంధ్ర రాష్ట్రంలో పారిశ్రామిక సహకార సంఘాలు
- ఆంధ్ర రాష్ట్రంలో పారిశ్రామిక సహకార సంఘాలు
- ఆంధ్ర రాష్ట్రంలో పారిశ్రామిక సహకార సంఘాలు

గంటల పంచాంగం

శ్రీ దుర్ముఖి సం॥ వైశాఖ బు॥ ఏకాదశి 1956 - సం॥ జూన్ 5 మంగళవారం
సూ॥ ఏకాదశి 12-52 రా॥ 6-56
నక్షత్రం రా॥ 3-22 ల 5-05 సు.
బు॥ ద్వాదశి జూన్ 6 బుధవారం
సూ॥ ద్వాదశి 11-14 అ॥ వ॥ 6-15
శుభ రా॥ 4-52 వర్జ్యం 15-18ల16-48 సు.

ఆంధ్రపత్రిక

ఒకరు రీతుని యొనరించిన
పరవర మృపియము తన మనంబున కగు బా
పాడంబు నవిసేయుటకునికి
పరాయణము నరమదర్మపతముంతెల్పన్
(మహాభారతము)

శ్రీ దుర్ముఖి సం॥ వైశాఖ బు॥ ఏకాదశి
మంగళ వారం

కాంగ్రెస్ సమావేశాలు

కేంద్రప్రభుత్వ విధానాలను అఖిలభారత కాంగ్రెసు సంఘం యథాతథంగా ఆమోదించినది. ఈ ఆమోదం లాంఛన ప్రాయమైనదే అయినా ప్రధాన విషయాలపై ప్రభుత్వ విధానాలకు అప్పుడప్పుడు అఖిల భారత కాంగ్రెసు సంఘం ఆమోదాన్ని పొందుతూ వుండడం మామూలు అయినది. ఇందువల్ల కాంగ్రెసులోని! రెండు శాఖల మధ్య సన్నిహిత సంబంధాలు పెంపొందడం, కాంగ్రెసు వాదుల మధ్య, వారు ఏ శాఖకు చెందినవారు అయినా, ఐకమత్యం పెంపొందడం సాధ్యమవుతున్నది. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఈ పద్ధతిని అనుసరించి అప్పుడప్పుడు ప్రదేశ కాంగ్రెసు సంఘాల సమావేశాలు జరిపి ప్రభుత్వ విధానాలకు ఆమోదం పొందుతూ వుంటే, రాష్ట్ర మంత్రులకూ ప్రదేశ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులకూ మధ్య వివాదాలు పెరగడానికి అవకాశం వుండదు.

బొంబాయిలో రెండు రోజులు జరిగిన అఖిల భారత కాంగ్రెసు సంఘ సమావేశం ఆమోదించిన తీర్మానాల్లో ముఖ్యమైనవి దౌర్జన్యచర్యల నిరసన, ద్వితీయ ప్రణాళిక ఆమోదం, భాషాధార అల్పసంఖ్యాకుల రక్షణకు సంబంధించినవని అధ్యక్షుడు శ్రీ ఢేబర్ ముగింపు ఉపన్యాసంలో పేర్కొన్నారు. అఖిల భారత కాంగ్రెసు సంఘం ఈ తీర్మానాలను చర్చించి ఆమోదిస్తూ వున్నప్పుడే బొంబాయిలో అరాచకశక్తులు విజృంభించినవి. దౌర్జన్య చర్యలు సాగినవి. బొంబయి సమావేశం ఆమోదించిన తీర్మానాలు గాక, ఈ అరాచకచర్యలు, కాంగ్రెసు వాదులకు కర్తవ్యాన్ని బోధింపవలసివుంటుంది.

ఇప్పటికి మూడు దశాబ్దాలుగా కాంగ్రెస్ అహింసా సిద్ధాంతాన్ని ప్రచారం చేస్తున్నది. అహింసా విధానాన్ని అవలంబించే కాంగ్రెస్ దేశ స్వాతంత్ర్యాన్ని సంపాదించింది. అయినా ప్రజలు హింసను వర్జించలేదు. ప్రభుత్వ నిర్ణయాలపట్ల తమ అసమ్మతిని తెలియచేయడానికి దౌర్జన్య ప్రదర్శనలే మార్గమని ప్రజలు విశ్వసిస్తున్నట్లు కన్పిస్తుంది. బొంబాయి భవిష్యత్తునుగురించి కేంద్ర ప్రభుత్వ నిర్ణయం మహారాష్ట్రులకు తృప్తికరంగా లేదు. కేంద్రప్రభుత్వ నిర్ణయం మారవలసిన అవసరం వుంది. ముప్పయి సంవత్సరాల తరువాత బొంబాయి ప్రజలు ఈ నిర్ణయాన్ని మార్చుకోవచ్చునని ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ వెల్లడించారు. బొంబాయిలో అల్లరులు, విధ్వంసక కార్యలు సాగకపోయిన పక్షంలో కేంద్ర ప్రభుత్వం ఈ సమస్యా పరిష్కారాన్ని అయిదు సంవత్సరాలవరకూ వాయిదా వేసి వుండకపోవచ్చును. బొంబాయి భవిష్యత్తుపై ప్రజాభిప్రాయాన్ని తెలుసుకొనడానికి ప్రస్తుత పరిస్థితులు అంత అనుకూలంగా లేవు. బొంబయిలోని మహారాష్ట్ర నాయకులు నగరంలో ప్రశాంత పరిస్థితులు ఏర్పడ్డానికి కృషిచేసి, పంటన ప్రజాభిప్రాయసేకరణకు అనుకూలమైన పరిస్థితులను కల్పించాలి.

స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కాంగ్రెసు వాదులకు ఖచ్చితమైన కార్యక్రమం ఏమీ వున్నట్లు కన్పించదు. నిర్మాణ కార్యక్రమంలో పాల్గొంటున్న కాంగ్రెసు వాదులు బహు కొద్ది మంది మాత్రమే కాంగ్రెసు వాదు లందరి దృష్టి శాసన సభల, స్థానికసంస్థల ఎన్నికల మీదనే లగ్నమైవుంటున్నది. నిర్మాణకార్యక్రమం కాంగ్రెస్ వాదులను ఎన్నడూ హెచ్చుగా ఆకర్షింపలేదు. అందువల్ల నే సమాజవికాసకార్యక్రమం, జాతీయ విస్తరణ కార్యక్రమం అధికారస్థాయిలో సాగవలసి వచ్చింది. కాంగ్రెసు సంస్థను పటిష్ఠం చేయడానికి నిబంధనావళిలో కొన్ని మార్పులను అఖిలభారత కాంగ్రెసు సంఘం ఆమోదించింది. ఈ సవరణలు కాంగ్రెసు సంఘం పటిష్ఠం కావడానికి ఎంతవరకు దోహదం చేయగలవో చూడవలసి వుంది. దేశకాల అవసరాలకు తగినట్లు కాంగ్రెసు సంస్థలో మార్పులు రాలేదు. ఇప్పటికీ కాంగ్రెసు ఒక వుద్యమం లాగానే సాగుచున్నది. కాంగ్రెసు అగ్రనాయకులు ఈ పరిస్థితులను సర్దుబాటు చేయడానికి ప్రయోజనకరమైన చర్యలు ఇంతవరకూ తీసుకోలేదు. పంచవర్ష ప్రణాళికను అమలు జరపడంగురించి చర్చించడానికి త్వరలో అఖిల భారత కాంగ్రెసు సంఘం తిరిగి సమావేశమౌతుందని కాంగ్రెస్ అధ్యక్షుడు వెల్లడించారు. ఈ విధమైన చర్యలు ఎంత అవసరం అయినా కేవలం చర్చలవల్లనే ప్రయోజనం వుండదు. దేశాభివృద్ధి కార్యక్రమాల్లో ఎక్కువగా పాల్గొనడానికి కాంగ్రెస్ వాదులకు అఖిలభారత కాంగ్రెసు సంఘం ఒక కార్యక్రమాన్ని తయారుచేయవలసి వుంటుంది. ఆ కార్యక్రమంలో కాంగ్రెస్ వాదులు పాల్గొంటున్నారా లేదా అని ఎప్పటికప్పుడు విచారిస్తూ వుండడంకూడా అవసరం. పంచవర్ష ప్రణాళిక అమలు గురించి చర్చించడానికి అఖిల భారత కాంగ్రెస్ సంఘం సమావేశమైనప్పుడు అయినా నిర్మాణ కార్యక్రమంలో కాంగ్రెస్ వాదు లందరూ ఎక్కువ ఆసక్తితో పాల్గొనడానికి చర్యలు తీసుకోవాలి" స్వాతంత్ర్యం వచ్చినతరువాత ఈ పదిసంవత్సరాల్లో కాంగ్రెస్‌సభలు జరుగుతున్న పద్ధతుల్లో మార్పులు రాలేదు. బొంబాయి సమావేశాలు కూడా ఈ విషయాన్ని స్పష్టంచేసినవి. కాంగ్రెస్ అగ్రనాయకులీ విషయాన్ని గుర్తించాలి.

జెంగుడూరు, జూన్ 5: పురపాలక సంఘాల నుంచి పార్లమెంటువరకూ జిల్లాబోర్డు, శాసనసభలో సహా ప్రతి ఎన్నికకూ పోటీచేయటానికి పోవలిసిన పార్టీ జాతీయసమితి నిర్ణయించింది.

బొంబాయి నగరం విడిగానే ఉంటుంది

మహారాష్ట్రులు వేరే రాజధాని కూడా చూసుకోవాలి

సిద్ధార్థనగర్, జూన్ 3: రాష్ట్ర పునర్నిర్మాణ బిల్లులో సూచించినట్లు బొంబాయి నగరం కేంద్ర పాలిత ప్రాంతంగా ఉంటుందనీ, అయిదు సంవత్సరాల అనంతరం ప్రజాస్వామ్యపద్ధతుల్లో నగర భవిష్యత్తును నిర్ణయించుకోవచ్చునని కాంగ్రెసు సమావేశంలో ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ప్రకటించారు.

అల్పసంఖ్యాకులకు కలుగజేయవలసిన తీర్మానంపై మాటాడుతూ బొంబాయి నగర విషయమై మహారాష్ట్ర నాయకులతో జరిపిన సంప్రదింపులవల్ల అందరికీ అంగీకారమయ్యే ఒడంబడిక కుదరలేదనీ, అందువల్ల బొంబాయి, గుజరాత్ రాష్ట్రాలను వేరు వేరుగా ఏర్పాటుచేస్తూ నగరాన్ని కేంద్రపాలిత ప్రాంతంగా నిర్ణయించామని అన్నారు.

అయితే ఈ విధంగా మాట్లాడారు. "కాంగ్రెసు సమావేశంలో ఎన్నో తీర్మానాలు చేసి బొంబాయి విషయాన్ని ప్రస్తావించలేదని మీరు ఆశ్చర్యపడవచ్చు. ఈ విషయం ఎప్పుడో తేలిపోయింది. రాష్ట్రపునర్నిర్మాణ విషయం ఇదివరకే నిర్ణయాలు తీసికొన్నాం. ఇక కాంగ్రెసు చేయవలసింది చాలా తక్కువ. బీహార్, బెంగాల్ వరికొన్ని విషయాలకు సంబంధించి మరొక బిల్లును కూడా ప్రవేశపెట్టబోతున్నామన్నది నిజమే."

ద్విభాషా రాష్ట్రాలు

ఎవరి ఇష్టం వచ్చినట్లు వారు ప్రకటనలు చేశారు; ప్రతిపాదనలు చేశారు. ఒకరి భావాలకూ మరొకరి భావాలకూ పొత్తులేదు. దానితో దేశం లో అనవసరమైన అలజడి బయలుదేరింది. నేనూ, నా సహచరులూ మొదట ద్విభాషా రాష్ట్రాల నిర్మాణానికి అంగీకరించాం. రాష్ట్ర పునర్నిర్మాణ సంఘ ప్రతిపాదనలను స్థూలంగా ఒప్పుకున్నాం. తరువాత కొన్నిమార్పులు చేయడం జరిగింది. ద్విభాషా రాష్ట్రంతో విదర్భను కలపాలన్న ప్రతిపాదనను ఇందుకు ఉదాహరణగా తీసికోవచ్చు. దేశైక్యతకు భంగం కలగకుండా ఈనిర్ణయాన్ని తీసికొన్నాం"

కానీ దురదృష్టవశాత్తు ఈద్విభాషా రాష్ట్రాలకు ఇతరులు అంగీకరించలేదు. తరువాత కలిగిన పరిస్థితులు కూడా వారు అంగీకరించడానికి అనుకూలంగా లేవు. అందువల్ల ఇతర మార్గాలు వెదకవలసి వచ్చింది. బొంబాయి నగరాన్ని గురించి మహారాష్ట్రుల అభిప్రాయం మాకు తెలియకపోలేదు. బాగోలికంగా బొంబాయిపై మహారాష్ట్రులకుగల హక్కు మాకు తెలుసు. వారికి చాలా బుజువులతో కూడిన బలం వుంది. ఇది కేవలం వాద ప్రతివాదాల విషయమే కాదు. ఇతర విధాలయిన అనేక వాదనలను ఈ విషయములో పరిశీలించాలి."

"ఇప్పుడు చాలా ఉద్రేకం, ఆవేశం ఉంది. ఇది చాలా త్వరలోనే నశిస్తాయని విశ్వసిస్తున్నాను. లేకపోయినట్లయితే, వీటివల్ల చాలా ప్రమాదాలు ఉన్నాయి. రెండేళ్ళ తరువాత బొంబాయి నగర భవిష్యత్తును నిర్ణయిద్దామని ఇప్పుడు మేము అన్నామనుకోండి. ఈ రెండేళ్ల పర్యంతం వీరిలో ఆవేశం, ఉద్రిక్తత ఉంటుంది. అందువల్ల నిర్ణయకాలం ఎక్కువగా ఉండాలి. ఇది సమరూ విధ్వంసకరమైనా ఉండాలి. ఈ కాలంలో విభిన్న భావాలవారు ఐకమత్యంగా కలిసి మెలసి జీవించడానికి వీలు అవుతుంది. నగర జీవితంలోను, జాతి జీవితంలోను ఐక్యత కలిగేటట్లు చేయడానికి ఇదే సరిచిపోతుంది. అప్పుడు బొంబాయి భవిష్యత్తును శాంతంగా నిర్ణయించుకోవచ్చు. వ్యక్తిగతంగా ఒకరికి ఇష్టంలేకపోయినా, ఆ నిర్ణయాన్ని ఆమోదించవలసిందే. అది ప్రజాస్వామ్య పద్ధతి. దీనిని మించిన మరో మంచిపద్ధతి లేదు. సమస్యలను పరిష్కరించుకోడానికి పరిణతిగల కాలాన్నీ, పద్ధతినీ ఎంచుకోవాలి. అంతేగాని కొందరపడి ఎటువంటి పనీ చేయకూడదు. ప్రజలు చేసే నిర్ణయములో నేను అడ్డు రాను. తమ భవిష్యత్తును ఏ విధంగా నిర్ణయించుకోవాలో బొంబాయి ప్రజలకు తెలుసు"

మహారాష్ట్ర రాజధాని

"మహారాష్ట్ర రాజధానిని బొంబాయి నగరంలో ఏర్పాటుచేయడానికి వీలులేదు ఈ ప్రతిపాదనవల్ల చాలా చిక్కులు వస్తాయి ఇప్పుడు బొంబాయిలో జరుగుతున్న ఆందోళన ఇక ముందు కూడా సాగుతూనే ఉంటుంది. రెండు రాజధానులు ఒకే చోట ఉన్నట్లయితే ఉభయవర్గాలూ ఎప్పటికీ పైచేయి సాధించడానికే ఉంటుంది. పరిపాలనా సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకొని చిక్కులను తేలికగానే పరిష్కరించుకోవచ్చు. కాని ఆవేశపూరితంగావచ్చే చిక్కులు ఎప్పుడూ అధికం కాబోతూనే ఉంటాయి"

ఒకే హైకోర్టు

"ప్రస్తుత బొంబాయి హైకోర్టే యథారాష్ట్రి, గుజరాతీ, బొంబాయి నగరాలకు కలిసి హైకోర్టుగా వ్యవహరిస్తుంది ఎంతో సత్సంప్రదాయాలను పెలకోల్పిన బొంబాయి హైకోర్టును రెండు, మూడు భాగాలు చేయడం చాలా విచారించవలసిన విషయం వివిధ ప్రాంతాలలోకూడా ఒక్కొక్క శాఖ ప్రత్యేకంగా ఉంటుంది. అదేవిధంగా ఒకే ఎగ్జిక్యూటివ్ కమిటీను మూడు ప్రాంతాలకు వర్తిస్తుంది ఈ విషయాలను అయా రాష్ట్రాలు అంగీకరిస్తాయనే అనుకొంటున్నాను"

కేంద్ర పాలిత ప్రాంతం

"బొంబాయి నగరాన్ని కేంద్ర పాలిత ప్రాంతం చేస్తున్నామంటే బొంబాయి ప్రజలకూ, ఇతరులకూ సంబంధంలేకుండా విడదీస్తామని కాదు నగరం కేంద్రపాలనలో ఉంటే ఎటువంటి భేదాలను పాటించడానికీ వీలు ఉండదు ఎవరి వృత్తులు వారు చేసికోడానికీ, ఎవరి ధర్మాలు వారు నిర్వర్తించుకోడానికి ఎవ్వరూ అడ్డురారు తమకు సమస్యలను చక్కబెట్టుకోడానికి పదుపాయాలన్నీ ఏర్పాటు చేస్తామని కచ్చితంగా చెప్పగలను. వివిధ కార్యాలయాల్లో నే పనిచేసే ఉద్యోగులు మొదలైన ఉద్యోగస్థులున్నారు. వారు కొంచెం బాధపడవచ్చు కాని వారు ఆవిధంగా భావించడం అనవసరం. ప్రజల జీవితాలనూ, ఉద్యోగాలనూ తిలక్రిందులుచేసి ఎలాంటి దర్యనూ తీసికోము. అటువంటి సంఘటన కలగదు."

ప్రభుత్వోద్యోగులు

రాష్ట్ర పునర్నిర్మాణం తరువాత ప్రభుత్వోద్యోగుల స్థితినిగురించి శ్రీ నెహ్రూ ఇలా అన్నారు. "గుజరాత్ లో పనిచేసేది చాలమంది మహారాష్ట్రులని తెలిసింది. వారు సమర్థులు. అందుచేతనే అక్కడ పనిచేస్తున్నారు. మహారాష్ట్రులు మహారాష్ట్రంలోనే ఉండాలనీ, గుజరాతీలు గుజరాతీ రాష్ట్రంలోనే ఉండాలనీ వాదించేవాడిని కాదు. ఒక్కొక్క ప్రాంతంలోనివారు మరో ప్రాంతంలో పని చేయాలి"

"బొంబాయి, గుజరాత్ రాష్ట్రాల వారు, నగరవాసులూ తమ విభేదాలకు స్వస్తి చెప్పుతారని అనుకొంటున్నాను దేశభవిష్యత్తు నిర్మాణంలో వీరు కృషిచేస్తారని విశ్వసిస్తున్నాను గతంలో ఎంతో ముఖ్యమైన పాత్ర వహించిన బొంబాయినగరం భవిష్యత్తులోకూడా అటువంటి పాత్రనే ఆక్రమిస్తుందనడానికి సందేహంలేదు"

అంతకు ముందు సాధారణ విషయాలను గురించి మాట్లాడుతూ భారతదేశం వంటి విశాల దేశంలో ద్విభాషారాష్ట్రాలుండడం తప్పదన్నారు. దేశంలోని దేశభాషలు పరస్పర పోటాపోటలతో అభివృద్ధి చెందవు ప్రతివారికీ మాతృభాషలలో ప్రాథమికవిద్య నభ్యసించడానికి పదుపాయం ఉండాలి ద్విభాషా రాష్ట్రాలలోనివారు రెండో భాషనుకూడా నేర్చుకోవాలన్నారు

పరిపాలనా వ్యవహారాన్ని గురించి మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో వివిధ భాషలను అనుసరించడం సాధ్యంకాదు. కాని ఏరాష్ట్రమైనా రాజ్యాంగంలో పేర్కొన్న ఏభాషలో నైనా రాజ్యాంగం నడపడానికి సన్నద్ధం కావాలి

మహారాష్ట్ర కాంగ్రెస్ నాయకుల అసంతృప్తి

బొంబాయి నగరాన్ని ఏడెండవరకూ కేంద్ర ప్రాంతంగా చేయాలని ప్రభుత్వ నిశ్చయమని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ చేసిన ప్రకటనకు మహారాష్ట్ర కాంగ్రెసు నాయకులు అసంతృప్తి వెల్లడించారు ప్రధానమంత్రి ప్రకటనను వీరు శ్రద్ధగా పరిశీలిస్తున్నారు. ఈవిషయంలో ఏమి చేయవలసింది వీరు కొద్ది రోజుల్లో నిర్ణయిస్తారు ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం ఈ ప్రకటనను ప్రత్యేక సమావేశంలో చర్చిస్తుందని అనుకుంటున్నారు.

శ్రీ నెహ్రూ ప్రకటనపై వ్యాఖ్యానించడానికి మహారాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ టి. ఆర్. దేవగిరికర్ నిరాకరించారు. సమీప మహారాష్ట్ర కాంగ్రెసు నాయకుడు, పార్లమెంటు సభ్యుడు శ్రీ యస్. వి. గాడ్గిల్ శ్రీ నెహ్రూ ప్రతిపాదన సమస్యను పరిష్కరించడానికి చదులు కష్టం చేస్తాం దన్నారు.

శ్రీ గాడ్గిల్

శ్రీ గాడ్గిల్ ఇలా అన్నారు. "పార్లమెంటుదే తుది నిర్ణయమంటూ చేసిన ప్రకటనలో అర్థంలేదు. నిర్ణయాన్ని తీసికొనే బాధ్యత పార్లమెంటుదేనని దేశీయాంగమంత్రి శ్రీపంత్ పార్లమెంటులో అన్నారు. బొంబాయినీ, మహారాష్ట్రనూ గడ్డుదినాలు ఎదుర్కొంటున్నాయి. నాయకులు నిజ పరిస్థితులను గమనించకపోయినట్లయితే ప్రస్తుత ఉద్రేక పరిస్థితులు ఇంకా ముదురుకూడా కొనసాగుతూనే ఉంటాయి బొంబాయి విషయమై ఆందోళన చేయాలి వలసింది. మనకు జరిగిన ఈ అన్యాయం పక్కన్లపాటు కొనసాగడానికి వీలులేదు. ఈ నిబంధనను శీఘ్రంగా మార్చివలసిందని కోరుతున్నాను. లేకపోయినట్లయితే చట్టబద్ధమైన అందోళనను ఈవిషయానికి సంబంధించిన ప్రతివారూ జరపవలసి ఉంటుంది."

సంపాదకునకు లేఖలు

రైళ్లల్లో టిక్కెట్లులేని ప్రయాణీకులకు సద్దత్తు

ఆర్యా, నేను తే 3-4-56 ది పాయంకాలం వాల్తేరునుండి మద్రాసుకు వెళ్ళుతున్న పాసెంజర్ లో ప్రయాణం చేస్తున్నాను. డ్యూటీలోనున్న రైల్వేపోలీసు కాన్స్టేబిల్ టికెట్లేకుండా తిరుగుతూ ఉన్న పాతిక స్టేషనులో ముగురు పాసింజర్లను అతి క్రిందిగా ఒకటిరెండు తిరగతుల నార్కరకు ప్రత్యేకించబడిన పెట్టెల్లో ఎక్కించాడు. ఒంగోలునుండి యీ రైల్వే పోలీసు కాన్స్టేబిల్ టికెట్ లేకుండా తిరగడం, ఉలవపాడులో ఎంతో శ్రద్ధగా రెండు మూడు పెట్టెలు తిప్పి నార్కర్లకు ప్రత్యేకించబడిన పెట్టెలో వారిని ఎక్కించడం-యివి నాకు అనుమానం కల్గించినవి చాకిరేవు స్టేషనులో గేట్ గార్డు స్టేషన్ మాస్టరు పరికించగా యీ రైల్వే పోలీసు కాన్స్టేబిల్ ఎక్కించిన ముగురిలో యిద్దరికి టిక్కెట్లులేవని తేలింది కావలి స్టేషనులో యీ కాన్స్టేబిల్ ను నెంబరు అడిగితే చెప్పనన్నాడు ముసురూరు స్టేషన్‌లో యీ కాన్స్టేబిలే వచ్చి, వన్ను ఫిర్యాదు చేయబడిన బ్రతిమాలడం మొదలు పెట్టాడు. నేను తూర్పున్న పెట్టెలోనే కూర్చున్న "ఒక తోటి ప్రయాణికుడు" నామీద చాలాకోపం చెటుకున్నాడు, "ఎందయ్యా, ఆకాన్స్టేబిల్ పాపం మూడుపార్లు బ్రతిమిలాడినా ఏంలో యింకా బెదిరిస్తున్నావు. నీవు చేసేదేదో చేసుకో పోవయ్యా నెపతిడ్డి డిపెండు చేస్తాను మహా మహా వాయకులంతా ఏనుగులనే మింగుతున్నారు. వారందరిని పోయి పట్టుకోరాదూ? "ఆయనకేదో సరూపాసం చెప్పకున్నాను" ఆ ఏనుగులను మింగేవారిని మీరు వెళ్ళి పట్టకోండి. యీ ఎలుకలనుమింగే కాన్స్టేబిల్ నా కంట బడ్డాడు. ఈయన పంగతి నేను చూసుకుంటాను" అని.

ఓబులంటట స్టేషన్‌రాగానే రైల్వే పోలీసు స్టేషన్‌కు వెళ్ళి కంప్లయింటు చేయాలని కానిస్టిబిల్‌నివ్వమని స్టేషన్ రైటర్ ను అడిగాను. విషయం తెలిసిన ఆయన నన్ను ప్రశ్నించాడు. రైల్లో జరిగిన విషయం, ఆ బిలేటు కాన్సేబిల్ అవినీతి ప్రవర్తనను గురించి చెప్పాను. ఆయన ప్రక్కనే నుంచోలేనున్న పరోక్ష రైల్వే పోలీసు కాన్స్టేబిల్, "ఏమిటండీ మీరు కంప్లైంటు చేసేది? హమాలులకు ప్రత్యేకించబడిన పెట్టెలో మీరెక్కబోతే టీటు కాన్స్టేబిల్ మిమ్మల్ని అడ్డగించాడు. అందుకతని మీద మీరు తిప్పకు కంప్లైంటు యిస్తా మంటున్నారు. మీరతని మీద కంప్లైంటు యిస్తే నేను మీ మీద ఫిర్యాదు చేస్తాను. నాకు 30 మంది సాక్షులున్నారు" అని కట్టుకథ తయారు చేస్తానని బెదిరించాడు. యింతలోనే నా పెట్టెలోనే ప్రయాణం చేస్తూవున్న బెదిరించిన "ఆ తోటి ప్రయాణికుడు" గూడ అక్కడికి వచ్చాడు. వచ్చీ రావడంలోనే "నీవు చేయవయ్యా కంప్లైంటు నీవు మామూలుకు ప్రత్యేకించబడిన పెట్టెలో ఎక్కబోతే అడ్డగించాడని కదూ నీవు ఆ కాన్స్టేబిల్ మీద ఫాల్స్ కంప్లైంటు చేస్తానంటున్నావు నేను నీ మీద కంప్లయింటుచేస్తాను నాకు 30మందిసాక్షులున్నారు" అని అతడూ మన్లీలో ఉన్న కాన్స్టేబిల్ కథనే వల్లించాడు, రైల్వే పోలీసు స్టేషన్‌కు వెళ్ళి రైటర్ దగ్గిరి తెల్ల కాగితం పుచ్చుకున్నాను. కాని ఆ "ఒక తోటి రైలు ప్రయాణికుడు" కాకాడితనాన్ని ప్రారంభించాడు, "ఎందయ్యా, ఆ బీట పోలీసు వాడి మీదనా నీవు రిపోర్టు చేసేది? నీవు చేసేదేదో నన్ను చెయ్యనివయ్యా, రానివయ్యా" అని ఒకటికి పదివార్లు బజారు కాడీ తనం ప్రదర్శించాడు. నన్నతను కంప్లైంటు వ్రాయ నియ్యలేదు తిరస్కారి విచారిస్తే "యీ ఒక తోటి ప్రయాణికుడు" ఒక ఆంధ్ర శాసన సభ్యుడని తేలింది.

ఈ ఆంధ్ర శాసన సభ్యుని కాకాడీయిజాన్ని ఏమనాలి? ఈయన పోలీసుల దుర్నడతను సమర్థించడంలో ఆదుర్నడతను విమర్శించేవారిపై కాకీయిజం ప్రదర్శించడంలో అంతరార్థం ఏమిటి? ఈరకంగా వీరుపరిపాలకులై తే ప్రజలకు రక్షణ ఏమిటి? టికెట్లులేకుండా రైళ్ళలో ప్రయాణం చేసేవారిని పట్టించి ఇవ్వమని రైల్వే పైఅధికారుల ప్రచారాన్ని రైల్వే పోలీసుల ప్రవర్తనను, ప్రజాప్రతినిధి వైఖరిని సమన్వయపరచడం ఎలాగా?

2-6-56. కొత్తపల్లి సుబ్బరామయ్య.

* * *

హిందీలో 15 మార్కుల సమస్య

ఆర్యా, ఈ సంవత్సరము హిందీలో నూటికి 15 మార్కులు రాని కారణము వల్ల రెండు, మూడు, నాలవ ఫారముల విద్యార్థులలో చాలమంది ఇతర భాషలలో మంచి మార్కులు వచ్చినప్పటికి తిప్పివేయబడినారు. హైస్కూళ్ళలో హిందీ భాష ప్రవేశపెట్టబడి చాలా కాలమయినది. ఆ భాషను బోధించుటకు తగినంతమంది ఉపాధ్యాయులు గూడా నియమించబడినారు కాని హిందీలో తప్పినప్పటికి మిగతా భాగములలో ప్యాసయితే చాలునను ప్రచారము మొన్నటివరకు వ్యాప్తిలో ఉండేది. విద్యార్థులను పై క్లాసులకు ప్రమోటు చేయుటలో హిందీభాష అడ్డువచ్చేదికాదు. అందుచేత బాలుర ఫారము విద్యార్థులలో కూడా దాదాపు సగము మందికి హిందీ అక్షరజ్ఞానమే లేదనుటలో సందేహములేదు మిగతా సగములో సుమారుకి 10 మార్కులు తెచ్చుకొనలేని వారి సంఖ్యయే అత్యధికము ఇది హెడ్‌మాస్టర్లకుగాని హిందీ ఉపాధ్యాయులకుగాని తెలియని విషయము గాదు. వీరు ఈ విషయములో ప్రారంభము నుంచి తగిన జాగ్రత్త తీసుకొని, విద్యార్థులకు గట్టిగా హెచ్చరిక చేసివున్న యీ యిబ్బంది వచ్చి వుండేదికాదు. అలా చేయక యీ సంవత్సరం పరీక్షలు అయిన తరువాతి కూ నూతన నిబంధనను అమలు పరచుట చాలా అన్యాయము. కనీసము, క్రిందటి సంవత్సరము ప్రారంభములో ఈ నిబంధనను గూర్చి విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు తెలియ జేసిన యెడల అట్టి రజాను చేసినవారు కూడా ప్రయత్నము ట్యూషను ఏర్పాటుచేసుకొని ప్రత్యేక శ్రద్ధను తీసుకొనివుండేవారు. హిందీ భాషను బిస్మరించుటలో విద్యార్థులేకాక హిందీ ఉపాధ్యాయులు, హెడ్‌మాస్టర్లు గూడా బాధ్యతవహించి వలసివున్నదనిపిస్తుంది యీలా ఉన్నప్పటికి ఎప్పటికి విద్యార్థులు వారి తల్లిదండ్రులు మాత్రమే! ఈ పరిస్థితులలో తప్పిదము కూడా హిందీని మినహాయించి మిగిలిన సంవత్సరములో అనుసరించే విధానము ప్రకారము విద్యార్థులకు తిరగతులకు ప్రమోటు చేయుటకు కనీస దర్శపైయున్నది. ఇక నుంచి ఈ నూతన నిబంధనను అమలు పరచుటలో ఆక్షేపణ వుండదు.

కావలి ఆంధ్రప్రభుత్వపువిద్యాశాఖాధికారి, విద్యాశాఖాధికారి ఈ విషయమై పునరాలోచించి ఈ సంవత్సరము హిందీ భాషవలన తప్పిన విద్యార్థులకు న్యాయము కుకల్గింతురు గాక!

విజయవాడ, "కాజా"

* * *

ఖమ్మంలో బస్సు ప్రయాణీకుల వసతులు

ఆర్యా, ఖమ్మం పట్టణంలోగల రోడ్డు రవాణాశాఖ డిపో ఆవరణనుండి బయలుదేరే బస్సులలో వివిధ స్థలాలకూ ప్రయాణించే ప్రయాణికుల సంఖ్య, సగటున రోజు ఒక్కంటికి, రెండు వేలకిపైనే వుంటుంది. రైల్వే స్టేషన్ ప్రక్కన పాతడిపోకి సంబంధించివున్న యీ ఆవరణలో బస్సుల కోసం ఎగురుచూస్తూవుండే ప్రయాణికులు సుఖంగా నిలబడడానికైనా సౌకర్యంలేదు. ప్రయాణికులకోసం ఒక షెడ్డుకూడా యింతవరకు నిర్మించకపోవడం చాలాఅన్యాయమనిపిస్తున్నది. షెడ్లు లేకపోవడంమూలంగా మొన్నటి వరకూ ప్రజ్వలించి పోయిన ప్రచండమైన యెండకాలం ఘాటికి ప్రయాణికులు పడిన అవస్థ వర్ణించడానికి శక్యం కాదు. యిక రాబోయే వరాకాలంలోనూ యీ వేలాది ప్రయాణికుల స్థితి గిరుల్లో మార్చేమో వుండబోదు.

లోగడ యిక్కడే వుంటూ వున్న డిపోకార్యాలయం, కర్మాగారానికి సంబంధించిన షెడ్లని కూడా, పీకించి, ప్రస్తుతం మార్చిన కొత్త డిపోవద్దకు తరలించడానికి అధికారులు యోచించుతూన్నారని తెలుస్తున్నది. ఆలోచించడమే గాక, యీ షెడ్లనాణ్యత భాగం రకులు తీయించడం కూడా జరిగింది. అచ్చాదన వున్నంత కాలం ప్రస్తుతం నామనులతో సహా సదూరపు యిరవైనుండి ప్రయాణికులు నిలబడడానికి కూర్చోవడానికి అవకాశం వుంది. కాని, యీ నీడలోనూ, మిగతా చెట్ల నీడలోనూ, కళ్ళ క్రిమ్మరుగులైన, పరరాష్ట్రాలకి సంబంధించిన కుటుంబాల వారు కొందరు వసతి కల్పించుకున్నారు.

అభివృద్ధి ప్రణాళికల దృష్ట్యా రోడ్డు ప్రక్కన గల పల్లెటూరి ప్రాంతాల స్టేజీలవద్ద కూడా అక్కడక్కడా ప్రయాణికుల సౌకర్యార్థం చిన్నచిన్న విశ్రాంతి షెడ్లు నిర్మించుతూ వున్న యీ కాలంలో, జిల్లా కేంద్రంలో నే ప్రయాణికుల సౌకర్యాలు విస్మరించడం శోచనీయం. ప్రస్తుతం వున్న పాత డిపోకి సంబంధించిన షెడ్లని పీకివేయకుండా, ప్రయాణికుల వసతి నిమిత్తం పునర్నిర్మించడం చాలా శ్రేయస్కరమనీ, వర్షకాలంలో యీ పాటి సౌకర్యమన్నా ప్రయాణికులకు కలగజేయని పక్షంలో, వారు చాలా యిబ్బందులకి గురికాక తప్పదనీ మనవి చేస్తున్నాను.

ఖమ్మం. ఊట కూరు రంగారావు.

* * *

పరీక్షల నిబంధనలు

ఆర్యా! ఉన్నత పాఠశాలల్లో రెండవ ఫారమువరకు విద్యార్థులకు కావలసిన కనీసపు మార్కులను ఆంధ్ర విద్యాశాఖ డైరెక్టరు నిర్ణయించివారు. అది కొంత కాలం ముందుగా జరిగివుంటే పిల్లలతల్లిదండ్రులు తగినశ్రద్ధతీసుకుని పరీక్షలకు పిల్లలను తయారుచేసుకుని ఉండేవారు. కాని అట్లా జరగలేదు చివర పరీక్షల కాలంలో యీ ఉత్తర్వు వచ్చినందున మామూలు పద్ధతిలో ప్రమోషన్లు జరుగునని కొంత అజాగ్రత్త తలెత్తిన మాటలలోన. ఉపాధ్యాయులలోను జరిగినది కనీసం ఈ సంవత్సరానికైనా ప్రధానోపాధ్యాయులకు కొంత అధికారంఇవ్వకపోతే చాలా ఇబ్బందులుకల్గుతవి. ఈ విషయాన్ని ఆంధ్ర విద్యాశాఖ డైరెక్టరు పునరాలోచించి తగిన ఉత్తరువులివ్వాలని కోరుతున్నాను పరీక్షలే పనికిరానవే యీ యుగంలో యింత కఠినమైన కటుబాట్లు చేయడమనేది యౌచిత్యంగా నున్నది.

కొ॥ సూ॥ శాస్త్రి.

బొంబాయి నగరం విడిగానే ఉంటుంది

మహారాష్ట్రులు వేరే రాజధాని కూడా చూసుకోవాలి

సిద్ధార్థనగర్, జూన్ 3: రాష్ట్ర పునర్నిర్మాణ బిల్లులో సూచించినట్లు బొంబాయి నగరం కేంద్ర పాలిత ప్రాంతంగా ఉంటుందనీ, అయిదు

పబ్బులేసివారిని కోర్టుల్లో బాధపెట్టకండి

'తక్కువ ఖర్చుతో మంచి ఫలితాలు ఇచ్చే మార్గాలు చూపించాలి'

రాజమండ్రి, జూన్ 2. "రు 5 కోట్ల లోటుతో పని చేస్తున్న ఆంధ్ర ప్రభుత్వాన్ని విరివిగా కోరికలతో బాధించకండి. తక్కువ ఖర్చుతో సత్ఫల ఫలితాలను ఇచ్చే మార్గాలను చూపించి ప్రభుత్వానికి సహాయపడండి." అని రాష్ట్ర ఆరోగ్యశాఖ ఉద్యోగుల ప్రథమ మహాసభలో నాస్థానిక పరిపాలనాశాఖ మంత్రి డాక్టరు ఎ. బి. నాగేశ్వర రావు అన్నారు

నిన్న జరిగిన ఈ సభకు సబ్‌కలెక్టరు శ్రీ శ్రీనివాసాచారి అధ్యక్షత వహించారు. సభకు ఆరోగ్య శాఖ, స్కూలుకు డైరెక్టరు శ్రీ జి. వి. ఎస్. వాయుడు ప్రారంభించారు.

సభికులకు రాజమండ్రి ఆరోగ్య శాఖాధికారి డాక్టరు సీతారాజు లక్ష్మణసాగర్ స్వాగతం చెప్పారు

సభను ప్రారంభించుతూ జి. వి. వి. వాయుడు ఇట్లా అన్నారు: పాశ్చాత్య దేశాలలో ఆరోగ్యశాఖ అనే పేరున ప్రత్యేక శాఖ ఉండదు. ఒక శతాబ్దం కిందట మనదేశంలో సెన్సస్‌లో మరణాలు ఎక్కువగా ఉన్నందున బ్రిటిష్ ప్రభుత్వం ఒక సంఘాన్ని నియమించారు. ఆ సంఘం విచారణ పర్యవసానంగా బొంబాయి, కలకత్తా, మద్రాసులలో ఆరోగ్య ప్రాంతీయ కమీషనరను నియమించారు. మొట్టమొదట రూపొందినది మద్రాసు ప్రజారోగ్య చట్టం టీకాలు అనేవి 1802 లో ప్రారంభమైనవి 1910 లో ప్రాంతీయ ఆరోగ్య కమీషనరు ఉద్యోగం ఆరోగ్యశాఖ డైరెక్టరుగా రూపొందింది."

"పోయిన్ల మీద ఉమ్మివేయడం విదేశాలలో నేరం మనదేశంలో వ్యాధి నిరోధక ఔషధాల ప్రచారం ఇంకా బాగా జరగాలి".

ప్రజారోగ్యశాఖ ఉద్యోగుల సంఘాన్ని ఏర్పాటు చేయడం అవసరమని కర్నూలు పురపాలక ఆరోగ్య శాఖాధికారి డాక్టరు లక్ష్మీనారాయణ అన్నారు.

స్థానిక పరిపాలనాశాఖ మంత్రి ఇటా అన్నారు: "ఆరోగ్యశాఖ ఉద్యోగుల రాష్ట్ర సంఘం ఉన్నదనే ఇన్నాళ్లూ అనుకుంటున్నాను అటువంటి సంఘాన్ని ఏర్పాటు చేయడానికి ఈ ప్రథమ మహాసభను జరుపుతున్నారని తెలుసుకుని ఆశ్చర్యపడ్డాను",

"స్వార్థాన్ని అధిగమించి పనిచేయమని ఈ సభ ప్రతినిధులకు నా మొదటి సలహా అనువయంగా ప్రజలతో వ్యవహరించండి. ఉద్యోగులం అనే అహంకారాన్ని వదలండి. ఇంకా అధికారిగా మీరు పనిచేయండి".

స్థానిక సంఘాలవంటి స్థానిక సంస్థల్లో పంపిణీ సంపాదించాలంటే ప్రజారోగ్య, పారిపత్య పౌకర్యాలు కావాలి. అంటే ఆరోగ్యశాఖ అధికారులపై సంస్థ గౌరవ ప్రతిష్ఠల ఆధారపడి ఉంటయ్యన్నారట".

డాక్టరు సోమసుందరం, డాక్టరు పోసయ్య, డాక్టరు వెంకటాచలం, శ్రీ శంకరయ్య పంపిన సందేశాలను పశ్చిమ గోదావరిజిల్లా ఆరోగ్యశాఖాధికారి డాక్టరు శాస్త్రి చదివారు

ప్రతినిధులను డాక్టరు లక్ష్మణసాగర్ పరిచయం చేశారు.

పాకిస్తాన్ ప్రధాని అస్వస్థత

కరాచీ, జూన్ 3 పాకిస్తాన్ ప్రధానమంత్రి శ్రీ చౌదరీ మహమ్మద్ అలీకి కొద్దిరోజులుగా వణికి గా ఉన్నది. కేడు క్వెట్టాకు విశ్రాంతి నిమిత్తం వెళ్లారు

పాకిస్తాన్ అధ్యక్షుడు మేజర్ జనరల్ శ్రీ ఇస్కందర్ మీర్జా ప్రధానిని టెలిఫోన్‌లో పలకరించారు.

ప్రధాని కొర్యకలాపాలను వ్యాయశాఖమంత్రి శ్రీ ఐ ఐ చుండ్రిగర్ నిర్వహిస్తారు

పాక్ అధ్యక్షుని టర్కీ యాత్ర

కరాచీ, జూన్ 2 పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ ఇస్కందర్ మీర్జా జులై 15 నుండి 20 వరకు టర్కీలో పర్యటిస్తారని ప్రభుత్వం ప్రకటించింది టర్కీ అధ్యక్షుడు శ్రీ సెలాల్ బాయర్ ఆహ్వానంపై ఆయన వస్తున్నారు.

రష్యాలో టిటో

లండన్, జూన్ 4 యుగోస్లావియా అధ్యక్షుడు మార్షల్ టిటో ఈరోజు పోలియట్ సమాఖ్య వ్యవసాయశాఖ యెర్పరచిన ఒక ప్రదర్శనను సందర్శించినట్లు మాస్కో రేడియో ప్రకటించింది.

ఆయనవెంట శ్రీపతి టిటో, సోవియట్ అధ్యక్షుడు శ్రీ కమెంటి వొరొషిలావ్, ప్రధాని బుల్గానిన్, శ్రీ క్రుష్చేవ్, శ్రీ మాలెంకోవ్ లు కూడా ఉన్నారు.

దౌర్జన్యాలను తుదముట్టించాలి

నాగా అగ్రనాయకుల విజ్ఞప్తి

షిలాంగ్, జూన్ 3. నాగాతిరుగుబాటు నాయకుడు ఫైజోకు యిప్పటివరకు నమ్మినబంట్లుగా మెసిలిన 15 మంది అగ్రనాయకులు, దౌర్జన్య చర్యలను తుదముట్టించి ప్రశాంతి నాశాంతిని కల్పించవలసిందిగా ప్రజలకు ఒక విజ్ఞప్తిచేశారు

ఈ విజ్ఞప్తిపై సంతకాలు చేసిన వారిలో శ్రీయుతులు జపాకీ, వయోల్, మెరిలో, బిల్ హ్యూమే, అంగామీ ఉన్నారు.

సింగపూరు రాజకీయాలు

సింగపూర్, జూన్ 3. ముఖ్యమంత్రి శ్రీ డేవిడ్ మార్షల్ రాజీనామా సంకల్పంపట్ల కార్మిక సంఘం హర్షం ప్రకటించింది. ప్రస్తుతి మధ్యమ ప్రభుత్వంలో ప్రధానపాత్ర ధరిస్తున్న ఈ సంఘం ఆయన స్థానంలో శ్రీ లీమ్ యూ. హాక్ ని నియమిస్తారని తెలుస్తోంది. ఈయన ఇప్పుడు కార్మికశాఖ మంత్రిగా ఉంటున్నారు.

కార్మిక సంఘం శ్రీ మార్షల్‌ను అధ్యక్షుడుగా ఎన్నుకొన్నది.

రాజీనామా ఇచ్చిన తరువాతి మంత్రివర్గాన్ని నియమించే నిమిత్తం శ్రీ హాక్‌ను ఆహ్వానించమని గవర్నర్‌కు సలహా ఇవ్వవలసిందని సంఘం శ్రీ మార్షల్‌ను కోరింది

శుక్రగ్రహంలో తుపానులు?

ఓహియో, జూన్ 3: ఓహియో విశ్వవిద్యాలయం ఖగోళ పరిశోధనాలయంలోని రేడియోలో శుక్రగ్రహం నుంచి పెద్దపెద్ద శబ్దాలు వినవచ్చాయి మామూలుగా భూమిపైవచ్చే తుపాను శబ్దాలు రేడియోలల్లో ఎలాఉంటాయో ఇవి అట్లాగే ఉన్నాయి

శుక్రగ్రహం నుంచి ఈ శబ్దాలు అనేకసార్లు గంటలతరబడి వినవచ్చాయి

శుక్రునినుంచి శబ్దాలు వినబడడం ఇదే మొదలు. ఇది భూమికి 270 లక్షల మైళ్ల దూరంలో ఉంది దీన్ని భూమికి కవలసోదరి అంటారు- భూమి అంతే ఉంటుంది. అన్నిగ్రహాలకంటే, భూమికి సమీపంలోకి వస్తూఉంటుంది

మూడెళ్లడిగ్రి తరగతులు

హైదరాబాదులోప్రారంభం

హైదరాబాదు, జూన్ 1: మూడేళ్లడిగ్రీకోర్సును ఉస్మానియా విశ్వవిద్యాలయం, రాష్ట్రప్రభుత్వం ఆమోదించినందున ఈ ఏడాదినుంచి అమలు జరుపటానికి నిశ్చయించారు. ఉన్నతి పాఠశాలలను హయ్యర్ సెకండరీ పాఠశాలలుగా మార్చటానికి దర్శిలు తీసుకుంటున్నారు స్కూల్ ఫైనల్ ఉత్తీర్ణులైనవారికి కళాశాలల్లో ఈ సెలనుంచి ప్రీ యూనివర్సిటీ కోర్సు ఏర్పాటు చేస్తున్నారు ఇంటర్, డిగ్రీ కోర్సులను వరుసగా ఈ జూన్ 1958 జూన్ నుంచి రద్దవుతాయి

దరఖాస్తు ఫారాలు, పరీక్ష నియమావళిని, దక్కన్ ప్రయారణలు, విశ్వవిద్యాలయ ప్రెస్ డైరెక్టరు నుంచి పొందవచ్చును

ఈ విషయాలు సమాచార పౌరసంబంధాలశాఖ కరపత్రంలో తెలిపారు

బొంబాయి మార్కెట్

బొంబాయి, జూన్ 4.

వెండి	170-14-0
బంగారం	103-10-0
పరిరసు	66-6-0
వేగశేవగ విత్తులు	32-14-0
అవిశె విత్తులు	31 0-0
అవిశె నూనె	18-10-0
ఆముదం విత్తులు	27-12-0
వేగశేవగ నూనె	17-10-0
సెనగ విత్తులు	20-8-0

బొంబాయిలో కాల్పులు

15 వ పేజీకి వ కాలం తరువాయి

ఈ సభలో ప్రధానమంత్రి సుమారు ఒక గంటసేపు మాట్లాడారు అంతకు ముందు కాంగ్రెసు సమావేశంలో మాట్లాడిన సమయాన్ని తిరిగి పేర్కొన్నారు

సభా ప్రాంగణానికి బయట వున్న ప్రజలు శ్రీ నెహ్రూ ఉపన్యాసం చేస్తున్నా వారు ఉద్రేకం పెంచారు అప్పుడు పోలీసులు బిష్పాయువును ప్రయోగించారు సభకు హాజరు కావడానికి అనుమతి ప్రతి లేదు ఇచ్చారు అలర్లు జరుగుతున్నా శ్రీ నెహ్రూ ఉపన్యాసం మానలేదు. సభలోని ప్రజలు మాత్రం శాంతంగా కూర్చున్నారు

పౌపాతినండి ప్రారంభించిన అల్లరి నగరంలోని ఇతర ప్రదేశాలకు వ్యాపించింది అందోళన కారుల బందిపోట్లు, రోడ్లపైనున్న దీపస్తంభాలను ధ్వంసం చేయడం మొదలయిన పనులు చేశారు రోడ్లపై వెళ్ళే కార్లపై రాళ్లువర్షం ఈ అల్లర్ల మూలంగా నగరంలో పరిస్థితి అంతా మారిపోయింది క్వీన్స్ రోడ్, రాజూర్ ద్వార్ ప్రాంతాలలోని అన్ని దీపస్తంభాలను ధ్వంసంచేశారు కొన్ని ప్రాంతాలలో పలుతెరలేగు అల్లర్లు వణదడానికి సాయుధ పోలీసులు బయలు దేరారు ప్రజలకు సర్వవిధాలా ఆటంకము కలుగ జేస్తున్న అల్లరిమూకలపై పోలీసులు కాల్పులు జరిపారు; లాఠీ ప్రయోగం చేశారు.

ప్రధానమంత్రి ఉపన్యాసమిచ్చే ప్రదేశాన్ని చుట్టుముటి ఉన్న సుమారు పదు వేలమంది అలరిమూకను ఎదుర్కొన్నారు. సమావేశం ప్రారంభం కాగానే పోలీసులపై కొన్నిరాళ్లు పడ్డాయి ప్రదర్శకులు కూడా పోలీసుల్లో కలిసిపోవడంవల్ల గుర్తించడం కష్టమైంది. సభాప్రాంగణం బటయ కాల్పులు ప్రారంభంకావడంతో, సభ ఆవరణలో మాత్రం కొన్ని బల్లలు బండాలు లేచాయి

ఈ ప్రదర్శనాల నన్నిటినీ ఇరవై ఆడుగుల ఎత్తు ఉన్న సభాస్థలినుండి ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ, బొంబాయి ముఖ్యమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ చూశారు

కాంగ్రెసు సమావేశం నుంచి ఈ సభకు విచ్చేసిన 15 మంది కాంగ్రెసు స్వచ్ఛందసేవకులపై రాళ్లువర్షం వీరిలో పదముగ్గురికి గాయాలు తలిలాయి. ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వారినందరినీ ఆసుపత్రిలో చేర్చారు. ఉత్తరప్రదేశ్ మంత్రి శ్రీ సి. బి. గుప్తా, ఆంధ్రరాష్ట్రానికి సభాపతి శ్రీ ఎన్. జి. ఖేర్ కూడా గాయపడ్డారు. వీరికొరుపై ప్రదర్శకులు రాళ్లువర్షం కురిపించారు. ఈ కొద్ద కొంతవరకూ పాడైంది. మెరైన్ డ్రైవ్ రోడ్ పై వెళ్లే పరిటిక్కరిమీదా ఈ మూక రాళ్లు రువ్వారు. వీరిని తప్పించుకొని ఈ త్రోవలో ఎవ్వరూ వెళ్లలేకపోయారు.

త్రోవకడ్డంగా అల్లర్లు జేసేవారిని పోలీసులు పెట్టివేశారు. ప్రధానమంత్రి ఉపన్యాసం మాత్రం చాలా శాంతంగా ముగిసింది ఉపన్యాసం పూర్తికాగానే సభికులందరినీ "జై హింద్" అని మూడుసార్లు నినాదం చేయవలసిందిగా ఆయన కోరారు. ప్రజలంతా ఎంతో ఉత్సాహంతో మూడుసార్లూ 'జైహింద్' నినాదం చేశారు.

ప్రభుత్వ ప్రకటన

ఈ అల్లరిపై బొంబాయి రాష్ట్ర ప్రభుత్వం ఈవిధంగా ప్రకటిస్తోంది.

చౌపాతి ప్రాంతంలో మూకలు నినాదాలు చేస్తూ, త్రోవలో వచ్చేవారి గాంధీ టోపీలను తిప్పి పారేసి ఆటంకాలు కలిగించారు పోలీసు కాపలాను కూడా ఛేదించాలని విరు ప్రయత్నించి, రాళ్ళు విసిరారు. కాని లాఠీం లేకపోయింది. దౌర్జన్య చర్యలతో కొంత మూక మెరైన్ డ్రైవ్‌కు చేరింది. సభకు వచ్చే కాంగ్రెసు స్వచ్ఛందసేవకులపై రాళ్ళు రువ్వగా 13 మంది గాయపడ్డారు ఒక సమీక్షితి ఆందోళనకరంగా ఉందని తెలిసింది.

రోడ్లపై బస్సులను, కార్లను, బళ్లను ఈ ప్రదర్శకులు పోనీయలేదు కాంగ్రెసు సమావేశంనుంచి వచ్చేవారిపై రాళ్ళు రువ్వారు శ్రీమతి వజిలేక్ పటేల్, సౌరాష్ట్ర ముఖ్యమంత్రి భార్య గాయపడ్డారు అస్సాం ముఖ్యమంత్రి కారుపై రువ్వగా, ఆయనకు దెబ్బలు తగిలాయి ఉత్తరప్రదేశ్ మంత్రులు, కాపు సభాపతి వెళుతున్న కారును అడ్డగించారు. డ్రైవర్లకు గాయాలు తగిలాయి

చార్నీ, మ్యాక్వీన్స్ రోడ్ ప్రాంతాల్లో అమితంగా జరం మూగారు రాత్రి సుమారు ఏడుగంటలప్పుడు వారు బస్సులపైనా, సానిక రైళ్లపైనా రాళ్లు విసిరారు. దీపస్తంభాలు ధ్వంసం చేశారు. ఫించి బ్రిడ్జి దగ్గరకూడా ఇలాగే జరిగింది పోలీసులు వణదడానికి పోలీసులు బాష్పవాయువును ప్రయోగించారు కాని ఫలితం లేకపోయింది కాల్పులు జరపవలసి వచ్చింది ఇరవింగా చార్నీ రోడ్ ప్రాంతంలో కూడా తిటస్థించింది అలర్లవల్ల ఇరవైమందికి గాయాలు తగిలాయి లారీ దెబ్బలవల్ల నలుగురికి, కాల్పులవల్ల ముగురికి గాయాలు తగిలాయి నలుగురు పోలీసు అధికారులు, ఎనిమిదిమంది పోలీసులు ఈ గాయాలకు గురియైన వారిలో ఉన్నారు

శ్రీ నెహ్రూ విజ్ఞప్తి

గతాన్ని విస్మరించి ఏక కుటుంబంగా జీవించవలసిందిగా నగరంలోని ప్రజలందరికీ ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ విజ్ఞప్తిచేశారు

కాంగ్రెసు సమావేశం ముగిసిన అవసరం రోజున మైదానంలో జరిగిన సమావేశంలో బొంబాయి యిచ్చిన రంధ్ర ప్రభుత్వ విధానాన్ని సమర్థించారు అంగీకరిస్తుంగు ఇక విషయాన్ని కాంగ్రెసు సమావేశంలో మాట్లాడారు

"నే విస్మరించి బొంబాయి పరిస్థితి పరిశీలించాను గతాన్ని విస్మరించి, ఏకీభావంగా జీవించవలసిందని మిమ్మల్నందరిని కోరుతున్నాను శాంతి బాగు నెలకొనడానికి ఉపకరిస్తుంది, మహారాష్ట్రులు లేవి తెలుంగాణ సంతత భారతదేశపు నిర్మాణంలో వారి రుగుగా కలిసి ఉండేటట్లు బొంబాయికి కొంతకాలం కేంద్రపాలిత ప్రదేశంగా ఉండడం మంచిదని మా అభిప్రాయం, ఎంతో శాంతంగా ప్రవర్తించినందుకు వీరిని నేను ప్రత్యేకంగా కోరుతున్నాను బొంబాయి నగరవాసులు యాన్ని ప్రజలఅభిమతానుసారం విధేయతగల పౌరులు ప్రజాస్వామ్య పద్ధతులలో నిర్ణయించుకోవచ్చు ఇంగ్లండ్ కంటే సమానం అవసరం బొంబాయి నగరం ఎక్కడికీ పారిపోవడంలేదు నగర జీవితంలో ఐదేళ్లు ఒక లెక్కకాదు"

హైకోర్టు

"ఏవో రాష్ట్రాలకూ గుజరాతీలకూ కలిపి ఒక హైకోర్టును, ఒక సర్వీస్ కమీషనునూ ఏర్పాటు చేయడం ఎంతో సంతోషించవలసిన విషయం పీటర్పతితుణంకలిగే కష్టాలు పోవడమే కాకుండా, పేరి నిద్దరినీ ఏకం చేయడానికి మార్గదర్శకం కావచ్చు ఇది కాంగ్రెసు అభిప్రాయం మాత్రమే. ఈవిషయంలో పార్లమెంటు నిర్ణయం జరగవలసి ఉంది కాని గుజరాతీలు, మహారాష్ట్రులు దీనికి అంగీకరిస్తారనే ఆశిస్తున్నాను బొంబాయి ప్రజలు భారతదేశంలో భాగమనీ, దేశాభివృద్ధిపైనే వారి అభివృద్ధికూడా ఆధారపడి ఉందనీ నురచిపోకూడదు దేశంలో అల్లర్లు జరుగుతుంటే అభ్యుదయం సాధించలేము. విగులతల గ్రామాలలో ఉన్న ప్రజలను అభివృద్ధిచేయడం దేశప్రధాన కర్తవ్యం. ఇంతవరకూ గ్రామాలే బొంబాయి నగరంలో విశ్వ్యాన్ని చేశాయి ఇకముందు తారు మారు కావాలి"

విదేశయాత్ర

పశ్చిమ రాజ్యాలలో చెయబోయే పర్యటనను ప్రస్తావించి ఇలాఅన్నారు వివిధదేశాల వాయకుల అభిప్రాయాలు తెలిసికొనే నిమిత్తం వారిని కలిసికొంటున్నాను. ఆయాదేశాలను చూడాలన్న కుతూహలంతోచేసే పర్యటన కాదు. ఇతరుల అభిప్రాయాలను అర్థం చేసికొనడమే దీనిముఖ్యోద్దేశం.

భారతదేశానికి బలబలను సంపాదించాలన్న అభిప్రాయం కాని, అసియాఖండానికి నాయకత్వం వహించాలన్న కోర్కెగాని లేవని కూడా ఆయన అన్నారు. తన భూభాగంలో విదేశ స్థావరాలు ఉండడాన్ని సహించమని, తినకు చెందని భాగాలను కోరమని ఆయన స్పష్టంచేశారు.

అంతకు ముందు కాంగ్రెసు సమావేశం దేశీయ, అంతర్జాతీయ విషయాలకు సంబంధించి ఆమోదించిన వివిధ తీర్మానాలను కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఢేబర్ వివరించారు

రాయలసీమలో వర్షాలు

నెల్లూరు గన్నవరంలలో ఎండలు

మద్రాసు, జూన్ 4. రెండు సాయంత్రంలో గాలాస్తాజిల్లాలలోను, రాయలసీమలోను కొన్నిచోట్ల వర్షాలు కురుస్తాయి ఎల్లుండి ఉదయంలోగా కొన్నిచోట్ల ఒకరూపిరి జల్లులు పడతాయి.

గన్నవరం	— 102	85
కాకినాడ	— 90	—
బందరు	— 100	84
నెల్లూరు	— 102	84
నిడదవోలు	— 101	83
ఒంగోలు	— 101	86
రేంటచింతల	— 101	84
విశాఖపట్నం	— 95	81
అనంతపురం	— 93	76
మచిలీపట్నం	— 90	71
కడప	— 100	80
కర్నూలు	— 97	77
మదరాసు	— 101	84
బళారి	— 91	77
హైదరాబాదు	— 94	—
ఢిల్లీ	— 107	—

పోలిస్టు పార్టి శిక్షణ శిబిరం

ప్రొద్దుటూరు, మే 31. పెదుకూరులో మే నెల 15 వ తేదీన ప్రారంభించిన పోలిస్టుపార్టీ శిక్షణాశిబిరం నిన్న సాయంకాలానికి అభ్యర్థింది దాదాపు 40 మంది విద్యార్థులు ఆంధ్రదేశం అన్ని జిల్లాలనుండివచ్చి శిక్షణ పొందారు శ్రీ ఆంధోనిపిల్లై, శ్రీయుతులు జి. ఎం. శ్రీరామమూర్తి, జొన్నలగడ్డ మలింగయ్య, యం వెంకట సుబ్బారెడ్డి, శ్రీ ఎం ఏబెల్, శ్రీ రత్నిన్ సభాపతి, సోషలిస్టుపార్టీ సిద్ధాంతవిధాన కార్యక్రమాలపైన, అనుదినం ప్రజల పెరుగుతున్న ఆర్థిక తిరిగిన సమస్యలపై ఉపన్యాసాలిచ్చారు శ్రీ వి. ఎస్ శాస్త్రి శిక్షణ శిబిర ప్రధాన అధ్యాపకులుగా వున్నారు. సంటూరు జిల్లా చీరకలూరు పేట శ్రీ వెంకటేశ్వరదేశం కరంలో బ్రుర్కిక్షులు చేర్చినందుకు ఆహ్వాన సంఘం ఏర్పాటుచేసింది.

చీరాల పేటపాలెం జంట రైలు మార్గం

182 మైళ్లలో 5 మైళ్లనిర్మాణంపూర్తి

విజయవాడ, జూన్ 4. చీరాల, పేటపాలెం స్టేషనల మధ్య పూర్తిచేసిన రంధ్ర రైల్వే మార్గాన్ని నేటి ఉదయం ఈ మండల సూపరింటెండెంట్ శ్రీ యం యస్ మూర్తి ప్రారంభించారు. ఈమార్గం పొడవు విజయవాడ, గూడూరు స్టేషనల మధ్య గల 182 మైళ్ల పర్యంతం రెండవ రైలు మార్గం వేయాలన్న ద్వితీయ పంచవర్ష ప్రణాళికలోని భాగంగా ఈ రెండవ మార్గం వేశారు.

ఈ ప్రాంతంలో ప్రయాణికుల రద్దీ వాణిజ్య ఎగుమతులు అధికంగా ఉండడంవల్ల రెండవ మార్గం వేయాలని అధికారులు నిశ్చయించారు

ప్రారంభోత్సవం చేస్తూ ఇదివరలో తీసుకొన్న చర్యలు ప్రయాణాలను, ఎగుమతులను ఎంతో సులభం చేస్తున్నాయని శ్రీ మూర్తి అన్నారు "ఈ కార్యక్రమంలో మరో రెండు పనులు చేయాలి మోటర్ కార్లలో ఉన్న గూడూరు, కణిగుంట మండలాన్ని బ్రాడ్ గేజ్‌గా మార్చడం, బెజవాడ కేంద్రాన్ని అభివృద్ధి చేయడం ఈ అభివృద్ధులు ప్రధానమంత్రి ఈ మార్గం, కణిగుంట మార్గాన్ని ప్రారంభించారు ఈ మార్గాలు ఎలాగ ఉపయోగపడతాయో అట్లాగే ఈ మార్గం ఉపయోగపడుతుంది ఉత్తరాన్నుండి మద్రాసు దక్షిణ స్టేషనలకు వచ్చే రైళ్ళను ఈమార్గానికి మళ్లిస్తారు

బెజవాడ, గూడూరు మధ్యన 182 మైళ్లు పర్యంతం రెండవ మార్గాన్ని రెండు దశలలో పూర్తిచేసారు మొదటి దశ పని ప్రారంభమైంది ఈ మొదటి దశలోనే ఇప్పటి ఈ రెండో మార్గం ప్రారంభించారు.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో ఆంధ్రలోని రైల్వే మార్గాలు తగినంత అభివృద్ధి కావడానికి అవకాశాలున్నాయి పామర్రు పోట, రాజమండ్రి మధ్య రెండో రైలు మార్గాన్ని వేస్తారు. బెజవాడ, గుడివాడల మధ్య మార్గాన్ని మిశ్రమమార్గంగా చేస్తారు భీమవరం, గుడివాడమార్గాన్ని మీటర్ గేజ్ గా మారస్తారు. విశాఖపట్టణం, బెజవాడల మధ్య మరో నాలుగు స్టేషనులను తెరుస్తారు. ఈ పనులన్నీ ఆంధ్రరాష్ట్ర అభివృద్ధి కంతో సహాయపడగలవు.

ఈ సమావేశానికి దక్షిణ రైల్వే ఇంజనీరు శ్రీ బి. కె. కుప్పుస్వామి అధ్యక్షత వహించారు. శ్రీ సి. వి. బి మోహన్ వందన సమర్పణ చేశారు.

ఈ రెండో రైలుమార్గాన్ని వేయడం క్రిందటి నెల ఒకటో తేదీని ప్రారంభించి, నెలాఖరుకు పూర్తిచేశారు. ఈ ఐదుమైళ్ళ రెండుమార్గాలన్ని 30 రోజులలో పూర్తిచేశారు. ఈ మార్గంపై గంటకు 30 మైళ్లవంతున రైళు నడిపవచ్చునని ప్రభుత్వాధికారులు పరీక్షించి, తెలియజేశారు. నటనడిపేనని కాలంలో ఎంతో శ్రమకూర్చి ఈ పని చేశారు. చీరాలలో 116, 118 డిగ్రీల ఎండ తీక్షణతలోకూడ రైల్వే అధికారులు ఎంతో పట్టుదలతో కృషి చేశారు

ఈ సమావేశానికి పలువురు పురప్రముఖులు హాజరయ్యారు. శ్రీ అత్మకూరి ఉపేంద్రరుప్త, కాపుసభ్యుడు శ్రీ ప్రకాశంపంతులు చీరాల పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ ఆర్. హరిప్రసాద రావు మొదలైనవారు ఇందు పాలొన్నారు.

గూడూరు - బెజవాడ జంట రైలు మార్గం మొదటిదశ పూర్తి అయిందని ప్రకటన

మద్రాసు, జూన్ 2. దక్షిణరైల్వే మండలంలో బెజవాడ - బిట్రగుంట మార్గం చాలా రద్దీ అయినది. బెంగాలు, బీహార్, సింగరేణి గనులనుంచి దక్షిణ ప్రాంతానికి బొగ్గు ఈ మార్గంమీదనే రవాణా అవుతుంది.

ఈ రవాణా రద్దీ పోగొట్టడానికి గూడూరు-బెజవాడ మధ్య 182 మైళ్ళ జంటరైలుమార్గం వేయాలని నిర్ణయించారు. ఇందుకు మొత్తం రు 14 కోట్ల 20 లక్షలు అవుతుందని అంచనా.

ఈసథకంలో మొదటి దశగా ఉలవపాడు-నూరారెడ్డిపాలెం, కడపకుదురు బాపట్లల మధ్య జంట రైలు మార్గం నిర్మించారు. ఇందులో చీరాల పేటపాలెం మధ్య జంట రైలు మార్గం పూర్తి అయింది.

లగ్జెంబర్గులో డాక్టరు రాధాకృష్ణన్

లగ్జెంబర్గు, జూన్ 4: లగ్జెంబర్గు ప్రధాని విదేశాంగ మంత్రి జోసెఫ్ చెక్, ఉపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గౌరవార్థం గత రాత్రి విందు చేశారు.

బ్రసెల్స్‌లో

బ్రసెల్స్, జూన్ 5. ఉపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ యూరోపియన్ పర్యటనలో తొలి మజిలీ చేరుకున్నారు

ఈఉదయం వీరు లగ్జెంబర్గ్ వెళ్లారు రేపు సాయంత్రం బ్రసెల్స్ విశ్వవిద్యాలయం ఉపరాష్ట్రపతికి గౌరవ డాక్టరేట్ బిరుదాన్ని బహూకరిస్తుంది వీరు యీ 6 వ తేదీ వెళ్లారు

సిరియా ప్రధాని రాజీనామా

డమాస్కస్, జూన్ 3 —

సిరియా ప్రధాని శ్రీ సయ్యద్ ఘూజి, మంత్రి వర్గంలో యేర్పడ్డ కలతల మూలంగా రాజీనామా ఇచ్చారు.

అధ్యక్షుడు శ్రీ షుక్రీకువాట్లే రాజీనామాను ఇంతవరకు అంగీకరించలేదని అధికార వర్గాలద్వారా తెలుస్తోంది.

కాళహస్తిలో సమ్మె విరమణ

కాళహస్తి, జూన్ 4: కంచు పాత్రల కర్మాగారాల కార్మికులు తమ సమ్మెను విరమించారు. మొన్నటినుంచి పనిలో చేరారు కార్మికశాఖాధికారులు యాజమానులతో సంప్రతించారు. వేతనాల హెచ్చింపు విషయమై యజమానులు తమ నిర్ణయాన్ని యీ నెల 15 లోగా తెలియచేస్తామన్నారు.

పెద్దపట్టణాలకు పోవద్దు

ఇంటర్మీడియట్‌కోసం: ముఖ్యమంత్రి సలహా

కర్నూలు, జూన్ 4 జిల్లా ప్రధాన కేంద్రాలైన పట్టణాలలోని కళాశాలలకే ఎగబారకే చిన్న చిన్న పట్టణాలలోని కళాశాలలలోకూడా చేరమని విద్యార్థులకు ముఖ్యమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి నేడు విజ్ఞప్తిచేశారు.

జూనియర్ ఇంటర్మీడియట్ తరగతిలో 600 మంది విద్యార్థులబలగం చేర్చుకోవచ్చునని విశ్వవిద్యాలయాల అధికారులు నిర్ణయించారు. ఆ నిబంధనలు వారు సడలించక పోవచ్చునని ముఖ్యమంత్రి చెప్పారు. ఇంకా ఇట్లా అన్నారు "1956-57 లో కొత్తగా కళాశాలలనేమీ ఏర్పాటు చేయడం లేదు. అందువల జూనియర్ ఇంటర్మీడియేట్ తరగతిలో చేరగోరే విద్యార్థులు ఈయేడు చాలా ఎక్కువమంది ఉంటారని అనుకుంటున్నాను"

"స్కూల్ ఫైనల్ తరగతి మార్కుల సర్దుబాటు (మాడిఫికేషన్ బోర్డు) ను రద్దు చెయ్యడానికి రాష్ట్రంలోని రెండు విశ్వవిద్యాలయాలూ అంగీకరించినవి అయితే మామూలు నిబంధనలతోనే మార్కుల సర్దుబాటు నిబంధనలనుకూడా చేర్చుతారు. మొత్తమీద నిర్ణయించిన మార్కులకంటే ఎక్కువ మార్కులు వచ్చి ఒకటి రెండు పాఠ్యాంశాలలో ఒకటి రెండుమార్కులు తక్కువవచ్చిన ప్రత్యేక సందర్భాలలో మాత్రమే యీ సర్దుబాటు నిబంధనలను వర్తింపచేస్తారు."

"భాషలలో రాయలసిన కనిస మార్కులను మాటికి 30 నుంచి 40 కి ఇంచే పద్ధతిని క్రమంగా అమలులోకి తీసుకురావాలనే ఆలోచన కూడా ఉన్నది. ప్రస్తుతం ఆంధ్ర విశ్వవిద్యాలయ ప్రాంతంలో పై తరగతిలోకి ఉత్తీర్ణుడు కావలసిన విద్యార్థికి భాషలలో నూటికి కనీసం 35 మార్కులు రావాలి."

"కిందటి సంవత్సరం 17 వేల మంది విద్యార్థులు కళాశాల విద్యాభ్యాసానికి అర్హత సంపాదించగా ఈయేడు సుమారు 20 వేలమంది విశ్వవిద్యాలయ విద్యాభ్యాసానికి అర్హత సంపాదించారు."

క్రింది తరగతి ఉద్యోగులకు ఇళ్లు

భీమవరం పురపాలక సంఘం ఆమోదం

భీమవరం, జూన్ 1; తక్కువ ఆదాయాలుగల ఉద్యోగులకు ఇళ్లు నిర్మించి యిచ్చే పథకాన్ని నుపరించి పురపాలక సంఘ ఇంజనీరు తయారు చేసిన రు. 7500 ఖర్చును పురపాలక సంఘం ఖర్చుజారు చేసింది. మహిళల గ్రంథాలయానికి పుస్తకాలు, సామగ్రికోసం రు. 1500 మంజూరు చేశారు

స్కూల్ ఫైనల్ విద్యార్థుల వయస్సు

మినహాయింపు ఉండదు

కర్నూలు, జూన్ 4 స్కూల్ ఫైనల్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కనీస వయస్సు నిబంధనను వచ్చే సంవత్సరంనుంచి ఎవరికీ మినహాయింపు సౌకర్యం ఇవ్వరు. పరీక్షకు వెళ్ళేటానికి చాలినంతి వయస్సురాని విద్యార్థిని ఒక సంవత్సరం నిలిపివేస్తారు. ఆ సంవత్సరం తరువాత కూడా చాలినంతి వయస్సు రాకపోతే ఇక అప్పుడు పరీక్షకు వెళ్ళనిస్తారు.

ఈ సంవత్సరం సుమారు 4900 మంది విద్యార్థులకు ఈ నిబంధనవల్ల విద్యాశాఖ డైరెక్టరు మినహాయింపు సౌకర్యం ఇచ్చారని ముఖ్యమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి చెప్పారు. ప్రధానోపాధ్యాయులు సిఫార్సు చేయని అయిదుగురు విద్యార్థులకు మాత్రమే ఈ మిన

పంచాయతీఎన్నికలు

కర్నూలు తాలూకా

పంచాయితీ ఎన్నికలు

కర్నూలు, జూన్ 1: కర్నూలు తాలూకాలో మరికొన్ని పంచాయతీ ఎన్నికల ఫలితాలు ప్రకటించారు.

మామిడాళ్ళపాడు

శ్రీయుతులు: శ. ముద్దటేటి రెడ్డి, మారన్న, ఎల్లన్న, నాగన్న, ఆగసిన ఉల్చల

ఏ. గోవిందరెడ్డి, బావాజీరెడ్డి, లక్ష్మన్న, బండారు లక్ష్మన్న, రాజశేఖరరెడ్డి, హనుమంతరెడ్డి, అంబయ్య గారలు.

అనుగొండ

రఘునాథరెడ్డి, గోకరన్న, జయరామిరెడ్డి, దాసరి బొజరన్న, కె. పెద నాగన్న, అంపయ్య, పలుట్ల ఆచారి

ఆమదగుంట్ల

పి. శివారెడ్డి, కేవన్న, గిద్దయ్య, రత్నమయ్య, వెంకటరామిరెడ్డి, శివారెడ్డి, బ్రహ్మయ్య గారలు.

పర్లి

యం. వెంకటరెడ్డి, వెంకటరామిరెడ్డి, కొండన్న, మాదన్న, నాగన్న, ముల్లయ్య, కొటయిరెడ్డి, శేషన్న గారలు.

చాగంటిపాడు

విజయవాడ తాలూకా చాగంటిపాడు పంచాయతీకి శ్రీయుతులు బొన్నల నాగిరెడ్డి, కొల్లిపర రామారావు, కొల్లి రామకోటిరెడ్డి, కళ్ళం భుజంగారెడ్డి, నిమ్మకూరి బాలకోటయ్య, బొన్నల వెంకటేశ్వరరెడ్డి

కారుమూరు (రేపల్లె తా॥)

పల్లిగాని అయ్యప్ప, గుడి రామయ్య, పల్లూరి వెంకట నరసింహాచారి, గుడి బసవయ్య, పంటగాని యానాది, అయినపూడి వీరయ్య, ఎండ్రపాటి రాజారావుగారలు.

కోనాడ పంచాయతీ

భీమునిపట్నం, జూను 2: కోనాడ పంచాయతీకి 9 మంది సభ్యులు ఎన్నికయ్యారు. ఒక్క శివ వార్డులో మాత్రమే పోటీ జరిగింది శ్రీయుతులు డి. వెంకటరమణ, పి. అప్పారావు, వై. రామమూర్తి, ఎ. సూర్యనారాయణ, డి. రామునాయుడు, బి. అప్పలస్వామి బి. ఎల్లయ్యరెడ్డి.

పాలకొండ తాలూకా

పుర్లి

నాదెపెంటన్నాయుడు, మెట్ట జానారాయణస్వామి, పాలవలస సూరపు నాయుడు, గుంటపోలయ్య, వై. రాజారావుగారలు.

ఖండ్యాం

గొలివి నరసింహులు, తీగెల చిన్నయ్య, గొలివి రామమూర్తి నాయుడు, కొండాన ఆదినారాయణ, తైరి అశిరన్న, కింజరాపు సూర్యప్రకాశరావు, శేకుల అప్పలనాయుడు, గింపు సూర్యనారాయణగారలు.

తింపటాపల్లి

అల్లు రామినాయుడు, శివాల అప్పలస్వామినాయుడు అల్లు పాతినాయుడు, దూని పరసయ్య, కొంచాడబాలయ్య, తింజరాపు శ్రీరాములునాయుడు, అల్లు వెంకటనాయుడు గారలు.

అన్నవరం

కుంటేటి పెద్దిరామన్న, కుంటేటి రామయ్య, పాలేటి పారన్ననాయుడు, బాణాల సూరన్ననాయుడు, గొబ్బూరు వీలన్ననాయుడు, బాణాల రామన్న.

కోమెర

పాత సత్యన్ననాయుడు, కొత్తివలస సత్యనారాయణ, తాడెల జగ్గన్ననాయుడు, తురుబాటిస్వామి, శాపపు నీలన్ననాయుడు, కర్రిదాలినాయుడు, కర్రిదాలినాయుడు, వాలేటి అప్పయ్య

ఇచ్ఛాపురం తాలూకా

పూరివంక

కొందాశం వెంకటేశ్వరశర్మ, డి. పీతాంబరం, ఈడి చంద్రయ్య, బల్లెడి ఎర్రుగారి వెంకటేశం శర్మ, గొనప అప్పలస్వామి, బాలక జగ్గారావు, లొల్ల సత్యనారాయణ గారలు.

ఈదుపురం

శాయ బాలాజీ, కెత్తారవాసి గయ్యప్ప, అచ్యుతి బెహరా, దూపాడి శంకరరెడ్డి, దువ్వ వల్లయరెడ్డి, దత్తి నూకయ్య, రత్నాల దుర్యోధన, అంబటి రాజయ్యగారలు.

రాజపురం

గోరు లింగరాజు, ఆనంగి రాజయ్య పవపల బాలకృష్ణన్న, సిన్నింటి రామన్నశర్మ, మొతాన పుల్లయ్య పుట్టెట వాసుదేవ, బుర్ర గుడ్రయ్య గారలు.

రత్తకన్న

కొంతారుబిసాయి, బూరగాపు పూర్ణయ్య, నాగిన్న ఆదినారాయణ, కంగుల పోతన్న, గిన్ని అప్పయ్య, వెంకా అప్పలస్వామి, వెంకా వెంకటస్వామి గారలు

తేలుకుంచి

దండాశి బగ్గడు, పిన్నింటి లక్ష్మయ్య, మద్ది వెంకటస్వామి, పాట్ల నూకయ్య, మెసురు పోలయ్య, మద్ది రామయ్య, ఖాండవ గోవిందసామి గారలు.

సాలూరు తాలూకా

కన్నమ్మపేట

ఉరిపి పాపారావు, దత్తి నారాయణ, బలగ అప్పలస్వామి, మాపుడి సత్యిగారు, నుర్రిపు అప్పలస్వామి, పల్లి పతారాం గారలు.

ఆదోని పురపాలక సంఘ వజ్రోత్సవాలు ఏప్రిల్ 25 నుంచి మే 25 వరకూ జరిగాయి. ప్రాథమిక పాఠశాలల బాలికలు బాలికలు, నాట్యాలు ప్రదర్శించారు. బాలికలు ఉపాధ్యాయినులు.

రామభద్రపురం

ముల్లి సత్యనారాయణ, పి. హెచ్. అప్పలనాయుడు, యం సూర్యనారాయణ, పసంతల రామమూర్తి, గళ్ళపల్లి అప్పలస్వామి, యం సూర్యనారాయణ, పి పాతినాయుడు, చింతల రాములు, రేకేటి ముసలయ్య గారలు.

పిట్టూరు

ఏలూరు, మే 30: శ్రీ చలసాని రాఘవయ్య, శ్రీ తాడికొండ వెంకట సుబ్బయ్య, శ్రీ పంగుల అంజాలు, శ్రీ గుడిపూడి అమృతయ్య, శ్రీ తుమ్మల భద్రయ్య, శ్రీ కొమ్ముక సూర్యప్రకాశరావు, శ్రీ చీలి అంకాలు, శ్రీ పేరంట పుల్లయ్య.

తణుకు తాలూకా

కానూరు

శ్రీయుతులు చోడపనేటి చంద్రయ్య, కొమ్మిశెట్టి ఆదినారాయణ, అనపర్తి సత్యనారాయణమూర్తి అక్కిన చంద్రయ్య, కంకిపూడి ధర్మరాజు, వీరమలు గంగరాజు, భావరి పర్మయ్య, జీడిగుంట వారన్నగారలు.

ముక్కొమల

శ్రీయుతులు వలవల పట్టం, గుడాల సుబ్బారావు, కంకన వెంకటరత్నం, పుమ్మిడి సుబ్బారావు, అక్కిన వెంకటరత్నం, అబ్బూరి గణేశ్వరరావు, అరిగెల రామయ్య, కొలదాపి వెంకన్న గారలు.

నందిగామ తాలూకా

నందిగామతాలూకా ముగగాల పరగణాలోని నడిగూడెం, శింగవరం గ్రామపంచాయితీ ఎన్నికలకు దిగువ సభ్యులను ఏకగ్రీవముగా ఎన్నుకున్నారు.

నడిగూడెం

బి. పాపిరెడ్డి, వి. లక్ష్మీనారాయణ, జి. వీరయ్య, యమ్. రవీంద్రం, యస్. నిజాం మొహిద్దీన్, దేవరకుల యల్లయ్య, తున్నా బాలయ్య గారలు.

శింగవరం

వంగేటి రాములు, మెళ్ళచెరువు ముత్తయ్య, వలమాద రామయ్య, కోదాటి సీతారామచంద్రరావు, కంటు నాగయ్య, పోపూరు సత్యనారాయణ, గద్దె అచ్చయ్య గారలు.

కనిగిరి

శ్రీయుతులు భూతిలపల్లి రామసుబ్బారెడ్డి, గండూరి నాసమ్మ షేక్ అక్బర్ సాహెబ్, షేక్ హుస్సేన్ సాహెబ్, తిమ్మిశెట్టి వెంకటరెడ్డి, వొన్న వెంకటసుబ్బయ్య, విశ్వనాథుని వెంకట కొండయ్య, నగరకంటి బసవయ్య, పసుపులేటి వెంకటరత్నం, షేక్ ఖాదర్ మొహిద్దీన్, షేక్ అల్లీ సాహెబ్.

బాపట్ల తాలూకా

అప్పాపురం

దొంతిపేని రంగారావు, దొప్పలపూడి మోశె, నూతి వీరస్వామి, కొల్లా శివరాము కృష్ణయ్య, పేడికొండూరు నాగభూషణం, పొందుకుల జార్జి, గుమ్మడి జయరావు గారలు.

కొల్లిమర్ల

తోట బ్రహ్మయ్య, వంకాయపాటి అప్పయ్య, కంచర్ల పేమయ్య, గూడవల్లి పాపయ్య, గోరిజవోలు వెంకటేశ్వర్లు, పెద్ది శివయ్య, గూడవల్లి రామయ్య గారలు.

మునిపల్లె

కిలకిల వీరయ్య, వాజంపి బసవ నాగేంద్ర ప్రసాద్, దొప్పలపూడి రాధాకృష్ణమూర్తి, జలడి పానియల్ జాన్, మునిపల్లి శ్రీరాములు, మామిడి మోశె, గూడూరు పాంబోవ రావు, కారపల్లి మూర్తయ్య, వరఫ్ ఏకోబు గారలు.

అలూరు

జల్లిపాక్, ధూళిపూడి కోటయ్య, పెనుమల్లి సుబ్బరాజు, కొజ నాగభూషణం, మంతెన కృష్ణంరాజు, బేతాళం రంగరాజు, పత్తిల ప్రేమయ్య, కూచిపూడి ప్రసాదరావు గారలు.

గరికపాడు

ఆలపాటి రాఘవయ్య, కొండ్రు పంకట్రావు, జోగి పామేలు, గటిపాటి బాపయ్య, శిలారి వరఫ్ దాదా సాహెబ్, ఈదర కోటేశ్వరరావు, దడ్డు మార్కు.

కొన్నూరు

సిద్ధాబత్తిని వెంకటదాసు, మండవ రామకోటయ్య, మాలాలి వాకిరి, పాన్నూరు షేషషిలారు సాహెబ్, పేముల ప్రేమయ్య, మూకిరి ఇబ్రాహీం, పెద్ది పెంచు పున్నయ్య, గుడిపూడి కుటుంబరావు గారలు.

రేటూరు

దొప్పలపూడి రంగారావు, బొక్కపం వీరయ్య, బోడపాటి రామకోటేశ్వరరావు, రెడ్డి వెంకటేశ్వర్లు, షేక్ పీరమీరా సాహెబ్, రేటూరు లాజరు సూర్యప్రకాశ బెంజమిన్ గారలు.

చినలింగాయపాలెం

మువ్వా రామచంద్రయ్య, మెట్ల రామస్వామి, మదమంచి వీరయ్య, పాంచూరు బ్రహ్మానందం, యాజలి నీలాంబరం, వల్లూరు నాగభూషణం, పెద్ది అంకమ్మ గారలు.

దండమూడి

కేసరి సూర్యనారాయణ రెడ్డి, జొన్నాడుల తిరుపతిరాయుడు, దండమూడి రత్తయ్య, కొండెమూడి సుబ్బయ్య, పంగినామముల చెంచురంగారావు, గోపిశెట్టి కోటయ్య, ఎక్కటి వీరయ్య గారలు.

పెదనందిపాడు

గారా రామస్వామి, గారా అంకమ్మ చౌదరి, దాసరి మోషీలావు అమ్మయ్య, పొన్నూరు మల్లిఖార్జునరావు, నూతి శేషయ్య, అంగలకుదురు కోటయ్య, దూళిపాళ్ళ వెంకటేశ్వర్లుగారలు.

మాచవరం

వెలగా నారాయణ, నిమ్మకూరిబసవపున్నయ్య, జొందిలపాటి నాగేంద్రయ్య, అలపర్తి వెంకయ్యచౌదరి, అవుల వీరబ్రహ్మయ్య, మిక్కిలి సంగీతరావు, గుండాబత్తెని గోవిందు, గుమ్మడితిమోత్తుగారలు.

ఆరిమండ

నూరిసేని శ్రీరామమూర్తి, మాడా సత్యనారాయణ, మనుబోలు జయరామయ్య, అంబటి చిన వెంకటప్పయ్య, షేక్ పెదఖాదర్ సాహెబ్, ఆరిమండ వంశపు, ఆరిమండ నాగయ్య గారలు.

బుద్ధాం

పుప్పాల వెంకటస్వామి, మంతెన వెంకట సూర్యనారాయణరాజు, పెనుమత్సి వెంకట్రామరాజు, మంతెన శివరామరాజు, పన్నిబోయిన నాగయ్య, బొమ్మిశెట్టి సీతారామయ్య గారలు.

గర్లపాడు

దొప్పలపూడి అంకమ్మ, పఠాన్ మహ్మద్ ఖాన్, ఏలూరి తిరుపతిరాయుడు, కల్లూరి వంకయ్య, గోనుగుంటి సుబ్బయ్య, సిద్ధాబత్తిని సుబ్బారావు, గద్దె వెంకటప్పయ్య గారలు.

భల్లుఖాన్ డువారిపాలెం

పేపెండ్లి గరటయ్య, కొండ్రు నాగభూషణం, మామిళ్లపల్లి వెంకటేశ్వర్లు, బండి వెంకటేశ్వర్లు, పెద్ది బుచ్చయ్య, మెరిగల పురుషోత్తం, చేరుకూరు అమ్మయ్య గారలు.

కాజీపాలెం

మంగినపోసుందరం, అన్నంకోటి రెడ్డి, బేతాళం సుబ్బరాజు, మెంచు నాగయ్య, కొండపేటి పుల్లయ్య, పెదపల్లి యాకోబు, యెనుముల కోటేశ్వరరావు, యెనుముల చినమీరయ్య గారలు.

కరటంపాడు

(ఆత్మకూరు తాలూకా)

గుంటూరు కన్నయ్య నాయుడు, వల్లభ సేని శంకరయ్యనాయుడు, గార్లపాటి వెంకట్రామనాయుడు, పఠాన్ బాదుల్లాఖాన్ పఠాన్ హుస్సేన్ ఖాన్, దావా నరసయ్య ఏనిపోను, పెంచలయ్య గారలు.

భారతీయ లాకెన్నిస్ జేస్ కిక్ జట్టు గౌరవార్థం టోకియోలో జపాను విదేశాంగ మంత్రి విందు చేశారు. కూర్చున్నవారు ఎడమనుంచి కుడికి-శ్రీ షిగెమిట్సు (జపాను విదేశాంగ మంత్రి) శ్రీ సుమంత్ మిశ్రా, నుంచున్నవారు—శ్రీ జె. సుషీమా, కృష్ణన్, కేమో, బి ఆర్. సేన్, కుమార్, మియాగీ గారలు.

బ్రెజిల్ అధ్యక్షుడు శ్రీ జస్సెలినోకు బిషెక్‌పు భారతి రాయబారి శ్రీలాల్ రాంపరావసింగ్ లాంఛనాలు పరుర్పించాక సంభాషిస్తున్నారు.

నెల్లూరు తాలూకా

కోరుటూరు

పట్నం పెరారెడ్డి, బచ్చా, శ్రీరాములు శెట్టి కొకుటూరు రామలింగారెడ్డి, పప్పు ఆనంద కృష్ణమూర్తి మున్నిపెదయ, నాయని, శాయపల్లి కృష్ణప్రసాద్, షేక్ ముస్తాన్ సాహెబ్ గారలు.

కృష్ణాపట్నం

కర్నిం రాఘవయ్య పిళ్లై, పెరపాశెం, మునుస్వామి మొదలి, తిన్నెల పూడి, వెంకట సుబ్బయ్యశెట్టి, రాగల నరసింహం, గైది చెన్నయ్య అలపాక వెంకటసుబ్బయ్యం తిరుపతి కుప్పస్వామి రాయపు వంకయ్య గారలు.

అరబోపురం

కర్నాల్ల, చెంచయ్య, గొగిపేని చంద్రయ్య, నుల్లి సిద్ధయ్య.

పుదిపర్తి

చిలయా నారయ్య, బాలకృష్ణారెడ్డి సుందరరామ రెడ్డి, దశరథరామ రెడ్డి, జయరామయ్య, శేషిరెడ్డి, సుబ్బయ్య గారలు.

పైనాపురం

నెదిలవాడ రామయ్య, శీలం సుబ్బరామ నాయుడు, వెంకట సుబ్బయ్య, సుబ్బయ్య, ముస్తాపయ్య, సుందరరామ రెడ్డి, సీతారామరెడ్డి, గారలు.

అమలాపురం

పురపాలక సంఘం

43 గ్గురు అభ్యర్థులు

అమలాపురం, జూన్ 1: అమలాపురం పురపాలక సంఘం 16 స్థానాలకు 43 గ్గురు అభ్యర్థి పత్రాలను దాఖలు చేశారు. వీరిలో 13 గ్గురు ప్రస్తుత పురపాలక సంఘ సభ్యులు. ఇద్దరు శాసనసభ ఎన్నికలలో పోటీచేసి ఓడిపోయిన అభ్యర్థులు.

ఒంగోలులో ఉపఎన్నిక

ఒంగోలు, జూన్ 1: ఒంగోలు పురపాలకసంఘం 8 వ వార్డు సభ్యుడుగా శ్రీ కె. పట్టాభి రామయ్యకు బదులు శ్రీ ఎన్. జనార్దనరావు పోటీలేకుండా ఎన్నికైనారు. శ్రీ పట్టాభి రామయ్య ఒంగోలు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమితులైనందున ఈ ఉపఎన్నిక జరిగింది.

నరసరావుపేట

నరసరావుపేట, జూన్ 2: శ్రీయుతులు రెడ్డి కోటేశ్వరరావు పోలూరి రాధాకృష్ణమూర్తి, పోటీలేకనే పురపాలక సంఘమునకు ఎన్నికయినారు. మిగిలిన 16 స్థానములకు 56 మంది పోటీచేస్తున్నారు.

పాలకొల్లు

శ్రీ ఆండ్ర వెంకటనారాయణ శ్రీ మానెం నరసింహమూర్తి శ్రీ బోడి శెట్టిచంద్రరావు, శ్రీ యిజ్జాడరామారావు, శ్రీ ముచ్చర్ల వెంకట రామదాసు పోటీలేకుండా ఎన్నికయ్యారు.

సైప్రస్ గవర్నర్

లండన్ ప్రయాణం

నికోసియా, జూన్ 2: సైప్రస్ గవర్నరు సర్ జాన్ హార్డింగ్ ఇవాళ రాత్రి లండను వెళ్లారు. సైప్రస్ వ్యవహారంలో తరువాయి కార్యక్రమం పై బ్రిటన్ ప్రభుత్వంతో వారం రోజులపాటు ఆయన సంతోషాలు జరుపుతారుట.

"అసలు కారణం బయటపడింది"

ఈడెన్ ప్రకటనపై గ్రీక్ ప్రధాని వ్యాఖ్య

ఏథన్స్, జూన్ 2: "సైప్రస్‌కు స్వయం నిర్ణయాధికారం ఇవ్వడం బ్రిటన్‌కు ఇష్టం కాకపోవడానికి అసలు కారణం ఏమిటో ఆకాశం ప్రధాని సర్ ఈడెన్ బయటపెట్టారు. ఇన్నాళ్ళూ రక్షణ కట్టుదిట్టాల పేరిట చెబుతూ వచ్చిన మాటలన్నీ కేవలం వంకలేనని, బ్రిటన్ పట్టుదలకు అసలు కారణం, మధ్యప్రాచ్యంలోని మా నెగెనుల గురించిన జెంగేసనీ ఇంతతితో తేలిపోయింది" అని గ్రీకు ప్రధాని శ్రీ కాన్‌స్టాంటైన్ కరమాన్‌లిస్ అన్నారు.

విన్న సర్ ఈడెన్ చేసిన ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ ఆయన ఈవిధంగా అన్నారు:

ఐక్యరాజ్యసమితి, సభ్యప్రపంచం, ఈ సమస్య న్యాయాన్యాయాలు సహృదయంతో పరిశీలించగలరనీ, ప్రపంచంలో నీతి, న్యాయం, స్వేచ్ఛలకన్న మా నెగెనులే ప్రధానం కాదన్న సత్యాన్ని గుర్తించగలరనీ గ్రీకు ప్రజలు ప్రధానంగా విశ్వసిస్తున్నారు. ఆ విశ్వాసంతోనే సైప్రస్ నిముక్తికై కృషి చేస్తారు అని ఆయన అన్నారు

ఆసియా ఆఫ్రికా విద్యార్థి మహాసభ

భారత ప్రతినిధివర్గంలో చీలికలు

బాండుంగ్ జూన్ 2: ఆసియా ఆఫ్రికా విద్యార్థి మహాసభకు భారతదేశం నుండి వచ్చిన ప్రతినిధివర్గంలో రెండు ఉపవర్గాలవంటివి ఏర్పడడంతో, వారిని గుర్తించాలో ఎవరినికూడదో తేల్చడం సమస్యగా మై ప్రతిష్ఠంభన ఏర్పడింది ఈ సభకువచ్చిన అన్ని దేశాల ప్రతినిధి వర్గాలను నిర్వాహకులు గుర్తించారు. ఒక్కమనకేశం విషయంలో నే మనతి పేచీ వచ్చింది.

వచ్చిన 12 మంది ప్రతినిధులలోనూ నలుగురు అఖిలభారత విద్యార్థి సమాఖ్యకు చెందినవారు. మిగతా ఎనుమందుగురూ 'జాతీయ విద్యార్థి సంఘం' పేరిట వచ్చారు. ఇప్పుడు, ఈ రెండవసంఘంలో చీలిక వచ్చింది. ఉన్న ఎనుమందుగురులో నలుగురు వేరే వరింగా ఏర్పడ్డారు. ఈ నలుగురికీ ఒక నాయకుడు. మిగతా నలుగురికీ మరొకడు. ఎవరికివారే నాయకత్వం కావాలంటున్నారు. అంతేకాకలనీ ఒకచోట నే ఒక ప్రతినిధివర్గంగానే కూర్చోవడానికి అంగీకరించారు కాని, వచ్చిన పేచీ నాయకత్వం విషయంలో నే.

యోగ్యతాపత్రి పరిశీలక సంఘం యీ వివాదం పరిష్కరించలేక, దాని, వివిధ దేశాల ప్రతినిధివర్గ నాయకులకే ఒప్పగించారు. వాళ్లు ఏదోఒక నిర్ణయం చేసినమీదట, గతి బుధవారం నాడే అధికారిత్యా ప్రారంభం అయిన ఈ సభి కొనసాగడానికి వీలు కలుగుతుంది.

ఖనిజాల ఎగుమతులు

ప్రభుత్వ వాణిజ్యసంస్థ నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 2: ఎగుమతి దిగుమతి శాఖలను వాణిజ్యానికి అనుకూలము, అవసరము అయిన పద్ధతి. కూటాండంలు కోవాలనీ, కలకత్తా, బొంబాయి, మద్రాసు నగరాలలో శాఖలను నెలకొల్పాలనీ ప్రభుత్వ వాణిజ్య సంస్థ డైరెక్టర్ల సంఘం ఇవాళ నిశ్చయించారు వాణిజ్య పరిశ్రమల శాఖ సంయుక్త కార్యదర్శి కె బిలాల్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఇకనుండి, ఖనిజాల ఎగుమతిలో ముఖ్యంగా, ఇనుము, మాంగనీసు ఖనిజాల ఎగుమతి వ్యవహారాలలో ఇతోధిక శ్రద్ధ వహించి, ఆ వ్యాపారాన్ని వృద్ధి చేయుటంలో ప్రముఖ భూమిక నిర్వహించాలని వీరు తీర్మానించారు

అలాగే సిమెంటు దిగుమతికి, ఇనుము, కాఫీల ఎగుమతికీ ఆయా దేశాలతో భారతి ప్రభుత్వం ఇటీవల వ్రాసుకొన్న ఒప్పందాలకు సంబంధించిన బాధ్యతలూ, అధికారాలూ కూడా తాము తీసుకొని నిర్వహించనిశ్చయించారు.

శ్రీ జగదీష్ ట్యుటోరియల్ కాలేజి
విజయవాడ-2. మెట్రిక్, S.S.L.C.,
Results 100%, గ్యారంటీ pass.
వివరాలకు 2 అణాబిళ్లలు పంపగలరు

వాడి చేయండి పరిశుద్ధమైన గొట్టములో లభించును
నోపెయిన్
వాపిని త్వరలో తగ్గించును
సంకర్త కెమికల్ వర్క్స్ మద్రాసు
ఎక్షణ ఇండియా అఫీ
5/149, బ్రాడ్వే, మద్రాసు

ఆ 'బుష్' రేడియోయిందు 'వి' వున్నది.

బుష్ యందుగల పెద్ద 'వి', విశ్వాసమనుగుణముగా యదబాయక చేయున్నది. బుష్ రేడియో బాగుగ పని చేయునని, మంచి స్థితిలోనే వుండునని పేరు పొందినది. బుష్ రేడియో కొనండి మాత్రమేయనక దానియందు పెట్టుబడి చేయుము అని చెప్పుటలో ఏ అతిశయోక్తి లేదు.

బుష్ రేడియో

THE SYMBOL OF BUSH RELIABILITY

ఒక వర్షపు గ్యారంటీగల రేడియో సెట్ (వాల్వులు సహితము) యిది ఒకటే.

బుష్ EBS/EU
51- సూపర్ హెట్ 3 బేండ్ రేంజులపై బ్యాండ్‌స్ప్రెడ్. 6. వాల్వ్-పూర్తిగా బ్రాడ్‌కాస్టింగ్. రూ. 465/- మాత్రమే

ది బుష్ V.7 సైక్లోన్ యునివర్సల్ రేడియో అన్ని బుష్ ఎసి/డిసి (యునివర్సల్) రేడియోలతో ఉపయోగించవచ్చును మరియు ధానియందుగల 6-వోల్ట్ కారు బేటరీతో విద్యుచ్ఛక్తిని పొందును.





సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
మోడర్న్ ట్రేడింగ్ కంపని
బొంబాయి - న్యూఢిల్లీ - కలకత్తా - మద్రాసు - బెంగుళూరు.

కాంక్రీట్ రహదారులు

ఎ సి సి
ది ఎసోసియేటెడ్ సిమెంట్ కంపెనీస్ లిమిటెడ్
సెల్స్ మేనేజర్లు:
ది సిమెంట్ మార్కెటింగ్ కం., ఆఫ్ ఇండియా ప్రైవేట్ లి

Printed and Published for Nageswara Rao Estates (private) Ltd. by S. Radha Krishna, The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty St., Madras-1. Editor S. Sambhu Prasad